ఈనాడు
విజయనగరం

శుక్రవారం 11 ఆగస్టు 2017 16 పేజీలు

యువతరంగం



యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో విజయనగరం ఎంఆర్(అటానమస్) కళాశాలలో గురువారం నిర్వహించిన విజయనగరం డివిజన్ యువజనోత్సవాలు ఉత్సాహంగా సాగాయి. పలు కళాశాలల నుంచి హాజరైన యువత తమ కళాప్రతిభను చాటుకొని ఉర్రూతలూగించారు. పలువురు విద్యార్థుల నృత్య విన్యాసాలివి.

యుజనోత్సాహం 16లో

ఆ ఆరు ...ఇచ్చే వారు లేరు!



- చట్టం ఉంది.. అమలే లేదు
- ఉపప్రణాళిక నిధులపై కొరవడిన చిత్తశుద్ధి
- పథకాల వారీగా కనిపించని కేటాయింపులు

పార్వతీపురం, న్యూస్‌టుడే

గిరిజనుల అభివృద్ధికి ప్రభుత్వం కేటాయించిన నిధుల్లో కచ్చితంగా 6 శాతం నిధులు ప్రతీశాఖ వెచ్చించాలని ఉపప్రణాళిక చట్టం నిర్దేశిస్తుంది. ఈ చట్టం అమలులోకి వచ్చి ఏళ్లు గడుస్తున్నప్పటికీ కేటాయింపుల్లోనూ, చట్టం అవగాహనపైన స్పష్టతలేని పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నిధులకేటాయింపుపై సమీక్షలు, సమావేశాలు కొరవడుతున్నాయి. గిరిజనసంక్షేమశాఖాధికారులు ఎప్పటికప్పుడు ఉపప్రణాళిక నిధుల గురించి సమావేశం అంటూ జిల్లా కేంద్రానికి వెళ్తున్నా, ఫలితం ఇవ్వడంలేదు. దీంతో అసలు ఉపప్రణాళిక చట్టంపై అధికారులకు కనీస అవగాహన కూడా ఉండడంలేదు.

కనీస కేటాయింపుల్లేవు: ప్రభుత్వశాఖలు 30 వరకు తమకు కేటాయించిన నిధులలో 6శాతం నిధులు ఉపప్రణాళికకు కేటాయించాలి. అయితే.. ప్రధానశాఖలుగా చెప్పుకొనే వ్యవసాయం, సంక్షేమశాఖ, జలవనరులు, తాగునీటికల్పన, పంచాయతీరాజ్, జిల్లా పరిషత్తు విభాగాలు కూడా ప్రణాళిక బద్ధంగా నిధులు కేటాయించడంలేదు. పథకాలు వారీగా కేటాయింపుల గురించి వివరించమంటే.. ఎవరూ అందుకు అనుగుణంగా సిద్ధం కాని పరిస్థితులు నెలకొన్నాయి.

ఇదీ పరిస్థితి: ● జిల్లాలో 30శాఖలకు ఏడాదికి ప్రభుత్వం నుంచి రూ. 248కోట్లు ఉపప్రణాళిక నిధులుగా (మిగతా 6వ పేజీలో)

కొత్త దుకాణాలొస్తాయ్



- కార్డులు ఎక్కువైపోయిన, దూరాభారమున్న చోట్ల విభజన
- ఆహార సలహా సంఘం ఆమోదం పొందాక ప్రకటన

ఈనాడు-విజయనగరం

చౌకధరల దుకాణం పేరుకి ఒకే పంచాయతీలో ఉన్నా దూరాభారం కావడం, లేదా నది దాటి వెళ్లాల్సి ఉండడం వంటి పరిస్థితులతో రేషన్ సరకులు తెచ్చుకోవడానికి ఇబ్బందులు పడుతున్న ప్రాంతాలనేకం జిల్లాలో ఉన్నాయి. 2007లో ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెం.35 ప్రకారం 3 కి.మీ. దాటి (మిగతా 6వ పేజీలో)

మురిపించడమే.. కురుపించడమేమీ లేదు! ● పేలని జలఫిరంగులు 7లో



'ఈ-రక్ష' యాప్

జిల్లాలో పోలీస్‌శాఖ పరిధిలో 43 రక్షక్ వాహనాలు, 14 సీఐల వాహనాలు, 43 స్టేషన్ హౌస్ ఆఫీసర్‌ల వాహనాలు, 43 బ్లూకోల్ట్ ద్విచక్రవాహనాలున్నాయి. వాటితో పాటు మరో 13 హైవే అంబులెన్స్‌లు అందుబాటులో ఉన్నాయి. వాటన్నిటికీ జీపీఎస్ పరికరాలు బిగిస్తున్నారు. ఇప్పటికే సగానికి సగం వాహనాలకు అనుసంధానం పూర్తయిపోయింది. మరో వారం రోజుల్లో మిగతావీ జీపీఎస్ పరిధిలోకి రానున్నాయి. వారం రోజుల్లోగా ఈ-రక్ష యాప్‌ని సైతం జిల్లా పోలీసులకు అందుబాటులోకి తేనున్నారు. అప్పటి నుంచి ఏ వాహనం ఏ సమయంలో ఎక్కడుందో, ఎలా పయనిస్తుందో సైతం కంప్యూటరు తెర మీద నుంచే తెలుసుకోవొచ్చు. ఎక్కడైనా ప్రమాదం లేదా నేరం జరిగినపుడు అక్కడకి దగ్గరలో ఏయే వాహనాలున్నాయో ఈ-రక్ష యాప్‌లో చూసి వెంటనే వారిని అప్రమత్తం చేస్తారు. పట్టణాల పరిధిలోనైతే 15 నిమిషాల్లో, గ్రామీణ ప్రాంతాల్లోనైతే 20 నిమిషాల్లో ఆయా అధికారులు అక్కడకి చేరుకోవాల్సి ఉంటుంది. దీనివల్ల ప్రతీ అధికారిలో జవాబుదారీతనం పెరగడంతో పాటు కీలక సమయాల్లో వారెంత చురుకుగా వ్యవహరిస్తున్నారో సమయంతో సహా నమోదైపోతుంది. కొత్తగా తీసుకురానున్న ఈ విధానం వల్ల నేరాల అదుపునకు, ప్రమాదాల్లో క్షతగాత్రులకు మెరుగైన సేవలకు ఉపయోగపడుతుందన్నది పోలీస్‌బాస్ ఆలోచన..



ఇట్టే పట్టేసేలా..!

- స్మార్ట్ పోలీసింగ్ దిశగా ఎస్పీ అడుగులు
- వారం రోజుల్లో అందుబాటులోకి ఈ-రక్ష యాప్
- నెలాఖరునాటికి జిల్లాలో కొత్తగా 700 సీసీ కెమెరాలు
- 'ఎంటర్‌ప్రైజ్ సెర్చ్', 'ఈ-వెరిఫై', 'ఈ-చలానా'లతో నేరస్తుల ఆటకట్టు
- సాంకేతికతపై పట్టు పెంచుకోవాలని పోలీస్ సిబ్బందికి ఆదేశాలు

ఈనాడు-విజయనగరం

జులై 31న విజయనగరం పట్టణంలో ఓ ద్విచక్రవాహనం చోరీకి గురైంది. ఇటీవలే ఆ కేసు ఫైలు ఎస్పీ పాలరాజు చేతికి వచ్చింది. ఆ వాహన నెంబరుని ఈ-చలానా వెబ్‌సైట్‌లో కొట్టి చూశారు. అంతే ఆగస్టు 1న ఏలూరులో సదరు వాహనం నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతూ ట్రాఫిక్ పోలీసులకు పట్టుబడడమే కాకుండా రూ.100 జరిమానా కట్టినట్లుగా ఫొటోతో సహా వచ్చింది. అంతే వాహనాన్ని పట్టుకునేందుకు అక్కడి పోలీసులకు సమాచారమందించి వెంటనే ఇక్కడి నుంచి పోలీసుల బృందాన్ని ఏలూరు పంపించారు.

పది రోజుల క్రితం గంట్యాడలో లారీని పక్కన ఆపి దాని డ్రైవరు టీ తాగడానికని వెళ్లారు. ఇంతలో మరో వ్యక్తి ఆ లారీని తీసుకెళ్లిపోయారు. పోలీసులకు సమాచారమందగానే అదెక్కడి లారీ అని అడిగారు. సాలూరుకు చెందినదని చెప్పగానే(సాలురులో లారీలన్నింటికీ జీపీఎస్ పరికరాలున్నాయి) ఆ నెంబరు ఆధారంగా ఆన్‌లైన్‌లో జీపీఎస్ పరిశీలిస్తే ఎస్.కోటలో ఉన్నట్లుగా చూపించింది. వెంటనే అక్కడి పోలీసుల్ని అప్రమత్తం చేసి జీపీఎస్ సిగ్నల్ చూపిస్తున్న ప్రాంతానికి వెళ్లి పట్టుకున్నారు. అప్పటికే మందుతాగడానికి డబ్బులు లేక ముందు కొద్దిగా డీజిల్ తీసి అమ్ముకుని తాగిన తరువాత అప్పుడు లారీని తీసుకుపోయి అమ్మాలనుకున్న సదరు ఘనుడు పోలీసుల సమయస్ఫూర్తితో కేవలం దాదాపు గంటలోనే పట్టుబడిపోయాడు.

ఈ రెండు కేసుల్లోనే కాదు ఎక్కడ నేరం జరిగినా సాంకేతికత ఉపయోగించుకుంటే వీలైనంత వేగంగా దాన్ని చేధించడానికి అవకాశముంటుందని జిల్లా ఎస్పీ పాలరాజు భావిస్తున్నారు. అందుకే జిల్లాలో నయా సాంకేతికతను తీసుకొచ్చేందుకు గత నెలరోజులుగా కసరత్తులు సాగిస్తున్నారు. ఇప్పటికే 'ఎంటర్‌ప్రైజ్ సెర్చ్', 'ఈ-వెరిఫై' వెబ్‌సైట్‌లు అందుబాటులోకి తీసుకురాగా మరో నెలరోజుల్లో జిల్లావ్యాప్తంగా సీసీకెమెరాలమయం చేసేందుకు సన్నాహాలు సాగిస్తున్నారు. అంతేకాదు కేసులు పట్టుకోవడానికి మూసధోరణిని విడిచిపెట్టి సాంకేతికతపై పట్టుపెంచుకుని స్మార్ట్‌పోలీసింగ్ దిశగా అడుగులేయాలంటూ పోలీసు సిబ్బంది అందరికీ దిశానిర్దేశం చేశారు. మూలన పడేసిన ట్యాబ్‌లన్నింటినీ తిరిగి ఉపయోగంలోకి తీసుకొచ్చి నేరాల అదుపుకు కృషి చేయాలని ఆదేశించారు. ఎస్పీ పాలరాజు జిల్లా పోలీసు శాఖలో కొత్తగా ప్రవేశపెడుతున్న, ప్రవేశపెట్టిన మార్పులేంటో చూద్దాం.



చరిత్ర వెంటాడి తీరుతుంది

ఒక వ్యక్తి పదే పదే నేరాలకు పాల్పడుతున్నాడని నిరూపించగలిగితే చట్టంలో అతడికి పడే శిక్షలు కఠినంగా ఉంటాయి. అయితే ఇప్పటివరకూ నేరస్తుల సమస్త సమాచారాన్ని ఆన్‌లైన్ చేయని కారణంగా గతంలో పట్టుబడిన నేరస్తులు మరోసారి పోలీసులకు దొరికినా ఆ విషయం తెలియక పోలీసులు సాధారణ కేసులుగానే నమోదుచేసేవారు. చాలా కేసుల్లో పోలీసుల లాలూచీతోను కొత్త కేసుగా నమోదుచేసేసేవారు. దీనివల్ల చాలామంది పాతనేరస్తులు జరిమానాలు లాంటి సాధారణ శిక్షలతోనే బయటపడేవారు. అయితే జిల్లాలో ఇప్పుడా పరిస్థితి లేదు. ఒక వ్యక్తి నేరం చేసి పట్టుబడితే అతడి వివరాలు కంప్యూటర్‌లో నమోదుచేయగానే గత చరిత్ర అంతా వచ్చేస్తుంది. ఆ రికార్డు అంతా కేస్‌షీటుకి జతచేయాల్సిందే.. 'ఈ-వెరిఫై' ద్వారా దేశంలో ఎక్కడ నేరం చేసిన వ్యక్తైనా సరే ఇక్కడ పట్టుబడితే పాత చరిత్ర వచ్చేస్తుంది. అదే 'ఎంటర్‌ప్రైజ్ సెర్చ్'లోనైతే రాష్ట్రంలో చేసిన నేరాలన్నీ తెలుస్తాయి. కొత్త ఎస్పీ పాలరాజు వచ్చాక వీటిని కచ్చితంగా అమలయ్యేలా చేస్తున్నారు. దీనివల్ల వారిని కోర్టులో హాజరుపరిచినపుడు పాత ట్రాక్ రికార్డు ఆధారంగా అతడిని రిమాండ్‌కి పంపడం, బెయిల్ రాకుండా అడ్డుపడడానికి ఆస్కారం కలుగుతుంది. అంతేకాదు అలాంటి నేరస్తులకు శిక్షలు సైతం పెద్దగానే పడతాయి.

నిఘా నీడలోనే క్షణక్షణం




ఆగస్టు నెలాఖరు నుంచి జిల్లాలోని ప్రధాన కూడళ్లన్నీ దాదాపుగా నిఘా నీడలోకి వెళ్లిపోబోతున్నాయి. . ప్రధానంగా పట్టణాల్లో ఎవరెక్కడ ఏ అడుగు వేసినా పోలీసుశాఖకు తెలిసేలా తగిన ఏర్పాట్లు జరుగుతున్నాయి. అదెలాగంటే జిల్లావ్యాప్తంగా ప్రస్తుతమున్న 350 సీసీ కెమెరాలు ఏమాత్రం సరిపోవని ఏపీ ఫైబర్ గ్రిడ్ సహకారంతో మరో 700 సీసీ కెమెరాలు ఏర్పాటుకు పోలీస్‌శాఖ రంగం సిద్ధం చేస్తుంది. అంతేకాదు ఇవి కాకుండా ప్రతీ వాణిజ్య కేంద్రం, వ్యాపార సంస్థల కార్యాలయాల లోపల, బయట రోడ్డుపై సైతం సీసీ కెమెరాలు ఏర్పాటుచేసి తీరాలని ఎస్పీ పాలరాజు ఆదేశాలిచ్చారు. ఏర్పాటు చేయనివారిపై కఠినంగానే వ్యవహరించాలని పోలీస్‌శాఖ భావిస్తోంది. దాంతో పాటు అపార్ట్‌మెంటుల్లోనూ కెమెరాల ఏర్పాటుని తప్పనిసరి చేయాలన్న ఆలోచనలో అధికారులున్నారు. పార్వతీపురంలో ఇటీవల జరిగిన హత్య కేసులో ఒక్క ఆధారం కూడా దొరకలేదు. కాని దగ్గర్లో ఉన్న సీసీకెమెరాల ఆధారంగా ఇప్పటికే నిందితుడి చిత్రాన్ని పోలీసులు సంపాదించారు. ఆ కేసు ఛేదనలో అది ఎంతో ఉపయోగపడుతుందని కొందరు అధికారులంటున్నారు. ఇలా హత్యలు, దొంగతనాలు జరిగినప్పుడు నేరస్తుల్ని పట్టుకోవడానికి సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడుతుండడం, అవి ఉన్న ప్రాంతాల్లో నేరాలు తగ్గుతున్న నేపథ్యంలో ప్రధాన ప్రాంతాలన్నీ పూర్తిస్థాయిలో సీసీ కెమెరాల నీడలోకి తీసుకురావాలనుకుంటున్నారు. కేవలం ఈ 700 కెమెరాలతో ఆపకుండా సమీప భవిష్యత్తులోనే అంతకు కొన్ని రెట్లు పెంచాలని నిర్ణయించుకున్నారు.

జైలు వదిలినా పోలీసులు వదలరు

ప్రతీ రోజు ఎక్కడెక్కడి జైళ్ల నుంచో విడుదలవుతున్న నేరస్తులపై ఇప్పటివరకూ దృష్టి సారిస్తున్న దాఖలాలు లేవు. అయితే దాదాపు 70 శాతం నేరాల్లో పాతనేరస్తులే చేసినట్లుగా బయటపడుతుందని పోలీసువర్గాల అంచనా.. అందుకే 'జైల్ రిలీజ్ మోనిటరింగ్ సిస్టం' ద్వారా వచ్చిన వివరాలతో జిల్లా నుంచి విడుదలవుతున్న నేరస్తుల కదలికలపై నిఘా ఉంచుతున్నారు. ఈ విధానంలో ఏరోజుకారోజు ఎవరెవరు ఎక్కడెక్కడి జైళ్ల నుంచి విడుదలవుతున్నారో ఆయా పరిధిలోని స్టేషన్లకు సమాచారం వెళ్లిపోతుంది. అప్పటినుంచి వారిపై స్థానిక పోలీసులు ఓ కంట కనిపెడుతూ ఉంటారు. ఇప్పటికే దీనిపై జిల్లావ్యాప్తంగా పోలీసులకు ఆదేశాలు వెళ్లిపోవడమే కాదు అది అమల్లోకి సైతం తీసుకొచ్చారు. అంతేకాదు పాతనేరస్తులంతా కచ్చితంగా వారం వారం స్టేషనుకి వచ్చి సంతకాలు పెట్టి తీరాలన్న నిబంధన విధించారు. దీనివల్ల నేరస్తులు మరోసారి వారేమైనా నేరాలకు పాల్పడే అవకాశాలున్నట్లుగా తెలిస్తే వారిని అదుపులోకి తీసుకుని నేరం జరగకుండా చూడటానికి ఆస్కారముంటుందని పోలీసు ఉన్నతాధికారుల యోచన..



గ్రామీణ వైద్యుల సంఘం పార్టీలకు అతీతం


మాట్లాడుతున్న జంగం జోషి

విజయనగరం రింగురోడ్డు, **న్యూస్‌టుడే:** ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వైద్యుల సంఘం పార్టీలకు అతీతంగా వెళ్తుందని సంఘం జిల్లా వ్యవస్థాపక నాయకులు జంగం జోషి అన్నారు. గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి పారామెడిక్స్ ఏపీ అని మాత్రమే ఉంది తప్ప.. తెలుగునాడు పీఎంపీ సంఘం అని లేదన్నారు. తెదేపా ఎన్నికల అజెండాలో 85వ హామీని అమలు చేయాలని గ్రామీణ వైద్యుల సంఘం కోరిందిగానీ..ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై ఎటువంటి విమర్శలు చేయలేదన్నారు. గ్రామీణ వైద్యుల సంఘంలో ఉన్న నాయకులు, సభ్యుల్లో చాలా మంది తెలుగుదేశం పార్టీకి చెందిన వాళ్లే ఉన్నారన్న విషయాన్ని తెలుగునాడు పీఎంపీల సంఘం తెలుసుకోవాలని గుర్తు చేశారు. అమరావతి అభివృద్ధి కోసం పనిచేస్తున్న చంద్రబాబునాయుడు కృషి అభినందనీయమని కొనియాడారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు జి.చిరంజీవి, జోనల్ కన్వీనర్ గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు క్షేత్రస్థాయిలో సేవలందించాలి


మాట్లాడుతున్న జేడీ లీలావతి

విజయనగరం వ్యవసాయ విభాగం, **న్యూస్‌టుడే:** ప్రతి రోజూ ఎంపీఈఓలు క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలిస్తూ రైతులకు సమయానుకులంగా సలహాలు, సూచనలు అందజేయాలని వ్యవసాయశాఖ సంయుక్త సంచాలకులు జి.ఎస్.ఎన్.ఎస్. లీలావతి సూచించారు. స్థానిక రైతు శిక్షణ కేంద్రంలో గురువారం విజయనగరం సబ్‌డివిజన్ పరిధిలోని విజయనగరం, గంట్యాడ, డెంకాడ, పూసపాటిరేగ, భోగాపురం మండలాలకు చెందిన బహుళ ప్రయోజన విస్తరణాధికారులు (ఎంపీఈఓ)లకు మూడు రోజుల పాటు శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జేడీ మాట్లాడుతూ నూతన వరి రకాలు, ఆధునిక వ్యవసాయ పద్ధతులపై పూర్తి అవగాహన పెంచుకుని రైతులకు తెలియజేయాలన్నారు. వ్యవసాయశాఖ ద్వారా అమలు చేస్తున్న వివిధ పథకాలు, రాయితీలను వివరించి సకాలంలో రైతులకు అందే విధంగా కృషి చేయాలని ఆదేశించారు. డివిజనల్ సహాయ సంచాలకుల ఆర్.శ్రీనివాసరావు మాట్లాడుతూ వ్యవసాయశాఖ ద్వారా మంగళ, బుధవారాల్లో నిర్వహిస్తున్న 'పొలం పిలుస్తోంది,' ఖరీఫ్ పంట కాలంలో అమలు చేస్తున్న 15 చందన్న రైతు క్షేత్రాలు, 3 గ్రామీణ విత్తనోత్పత్తి క్షేత్రాలు, 5 పొలంబడులు, జాతీయ ఆహార భద్రతా పథకంలో ప్రదర్శనా క్షేత్రాల్లో రైతులు పాల్గొని పూర్తిస్థాయిలో సాగు మెలకువలు తెలుసుకునే విధంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అయిదు మండలాల వ్యవసాయాధికారులు శ్రీనివాస్, వి.హరికృష్ణ, పి.నిర్మల, ఎ.శ్రీనివాస్, జి.హర్షలతలు, ఎంపీఈవోలు పాల్గొన్నారు.

బాలల సంరక్షణా కేంద్రాల నమోదుకు గడువు పెంపు

విజయనగరం బాబామెట్ట, **న్యూస్‌టుడే:** బాలల సంరక్షణ కోసం ఏర్పాటైన బాలల సంరక్షణా కేంద్రాలను తప్పనిసరిగా నమోదు చేయాల్సిందేనని జిల్లా పర్యవేక్షణాధికారి బీవీ సత్యన్నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. వాస్తవానికి నమోదుకు ఈనెల 10వ తేదీతోనే గడువు ముగిసిందని, అయితే పలు స్వచ్ఛంద సంస్థల వినతి మేరకు సంబందిత న్యాయ సంచాలకులు ఈనెల 25వ తేదీ వరకు పొడిగించారని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ఔత్సాహికులు సద్వినియోగపరుచుకోవాలన్నారు.

రియాక్టర్ పేలి గాయపడిన కార్మికుడి మృతి


మరొకరి పరిస్థితి విషమం

జీడిమెట్ల, న్యూస్‌టుడే: జీడిమెట్ల పారిశ్రామికవాడలోని సైమ్రలెక్స్ ల్యాబొరేటరీస్‌లో రియాక్టర్ పేలి గాయపడిన ఇద్దరు కార్మికుల్లో ఒకరు చికిత్స పొందుతూ మృతి చెందాడు. బుధవారం రాత్రి 7 గంటల ప్రాంతంలో ఈ పరిశ్రమలో రియాక్టర్ పేలిన విషయం విదితమే. ఈ సంఘటనలో సూరారం కాలనీలో ఉంటూ ఇదే పరిశ్రమలో పనిచేస్తున్న విజయనగరం జిల్లా, సాలూరు మండలం, చిన బోరుబండ గ్రామానికి చెందిన అప్పలనాయుడు(45)తోపాటు, మరో కార్మికుడు జె.వి.శ్రీనివాసరావు(48)కు తీవ్రగాయాలయ్యాయి. నగరంలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అప్పలనాయుడు బుధవారం రాత్రి మృతిచెందాడు. శ్రీనివాసరావు పరిస్థితి విషమంగా ఉంది. ప్రమాద స్థలాన్ని గురువారం కర్మాగారాల తనిఖీ శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, జీడిమెట్ల సీఐ శంకర్‌రెడ్డి సందర్శించారు. రియాక్టర్ వద్ద మిథనాల్‌తో శుభ్రం చేస్తుండగా స్టాటిక్ ఎలక్ట్రిసిటీ (స్థిరవిద్యుత్తు) ఏర్పడి ప్రమాదం జరిగిందని శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. పరిశ్రమ యాజమాన్యంపై కేసు నమోదు చేస్తామన్నారు. ఈమేరకు పోలీసులు సైతం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అప్పలనాయుడు కుటుంబానికి రూ.10 లక్షల నష్ట పరిహారం అందజేస్తామని పరిశ్రమ యాజమాన్యం హామీ ఇచ్చింది.

పట్టాలపై ఇద్దరి మృతదేహాలు

● ఒకరు ఆత్మహత్య.. మరొకరు ప్రమాదవశాత్తూ మృతి ● రైల్వేస్టేషనులో ఘటనలతో ఉలిక్కిపడ్డ చీపురుపల్లి

చీపురుపల్లి, న్యూస్‌టుడే: చీపురుపల్లి రైల్వేస్టేషనులో గురువారం ఉదయం పట్టాలపై రెండు మృతదేహాలు కనిపించడంతో స్థానికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. మొదట్లో గుర్తుతెలియని వారిగా అనుకున్నా కొంత సమయానికి వీరి ఆచూకీ లభ్యమైంది. మృతికి గల కారణాలు మాత్రం కచ్చితంగా తెలియరాలేదు. బుధవారం రాత్రి పది గంటలు దాటాకు రైలు కిందపడి మృతి చెందినట్లు స్థానికులు చెబుతున్నారు. మృతదేహాలను గుర్తించడంతో స్టేషనుకు పెద్దఎత్తున కుటుంబ సభ్యులు, బంధువులు విచ్చేశారు.



రామకృష్ణ మృతదేహం, (అంతర చిత్రంలో రామకృష్ణ)

వంగపల్లిపేటకు చెందిన వ్యక్తి

చీపురుపల్లి పట్టణ పరిధిలోని వంగపల్లిపేటకు చెందిన బోడసింగి రామకృష్ణ అనే వ్యక్తి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నట్లుగా రైల్వే పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. ఈయన తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లాకు వలసవెళ్లి పనిచేస్తున్నారు. బుధవారం రాత్రి సమయంలో రైలుకింద తలపెట్టి ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. రైలు పట్టాకు ఒకవైపు తల, ఇంకోవైపు మెడ నుంచి ఇతర భాగాలు ఉన్నాయి. దీంతో ఇది ఆత్మహత్యగానే భావిస్తున్నారు. విషయం తెలుసుకున్న చీపురుపల్లి రైల్వే స్టేషను అధికారులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో వారు గురువారం ఉదయం ఘటనా స్థలానికి చేరుకున్నారు. అంతవరకు గుర్తుతెలియని వ్యక్తిగా స్థానికులు భావించారు. రైల్వే పోలీసులు వచ్చి మృతుని జేబులో ఉన్న ఆధార్, ఓటరు గుర్తింపు కార్డు, పాస్‌పోర్టు సైజు ఫొటో ఆధారంగా వంగపల్లిపేట చెందిన బోడసింగి రామకృష్ణగా గుర్తించారు. స్థానికులు ఆయన కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. దీంతో వంగపల్లిపేట ప్రాంతానికి చెందిన పెద్దలు బోడసింగి సత్యం, ఎల్లింటి శివ తదితరులు అక్కడి చేరుకున్నారు. రామకృష్ణకు భార్య, కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు. కుమార్తెకు జూన్ నెలలో వివాహం చేశారు. ఆమెను కొద్ది రోజుల కిందట ఆషాఢమాసానికి తీసుకొచ్చి తిరిగి అత్తవారి ఇంటికి ఆనందంగా పంపారు. పెద్ద కుమారుడు వంగపల్లిపేటలోనే టీదుకాణం నిర్వహిస్తుంటాడు. చిన్న కుమారుడు ఇంటర్ చదువుతున్నాడు. ఇంటికి పెద్దదిక్కు కోల్పోవడంతో ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడింది.

ఇంటినుంచి బయలుదేరి



పెంటంనాయుడు(పాత చిత్రం)

గరివిడి మండలం కాపు శంభాం గ్రామానికి చెందిన మీసాల పెంటంనాయుడు చీపురుపల్లి రైల్వే స్టేషనులో జరిగిన రైలు ప్రమాదంలో మృతిచెందారు. ఈయన ఎలా మృతి చెందారు అన్నది స్పష్టంగా తెలియకపోయినా మృతదేహం రెండు ట్రాకుల మధ్యలో రాళ్లపై పడి ఉండడంతో ప్రమాదవశాత్తు జరిగినట్లుగా అంతా భావిస్తున్నారు. ఈయన బుధవారం సాయంత్రం వరకు కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా పొలం పని చూసుకుని ఇంటికి వచ్చారు. చీపురుపల్లి వెళ్లి వస్తానని చెప్పి బయలుదేరి మరలా రాత్రికి ఇంటికి రాలేదని, దీంతో గరివిడి మండలం ఎం.దుగ్గివలసలో ఉంటున్న తన కుమార్తె ఇంటికి వెళ్లి ఉంటారని భావించినట్లు మృతుడు కుమారుడు తెలిపారు. రాత్రి 11 గంటల దాటాక పెంటంయనాయుడు రైల్వే స్టేషను ప్రవేశం ద్వారం నుంచి పట్టాలు దాటుకుని పోలీస్ స్టేషను రహదారిలోకి వెళతానని చెప్పి బయలుదేరినట్లు చెబుతున్నారు. అర్ధరాత్రి పట్టాలు దాటుతున్న సమయంలో రైలు వచ్చి ఉంటుందని, ఆ వేగానికి తట్టుకోలేక పడిపోయి మృతి చెంది ఉంటారని స్థానికులు అంటున్నారు. తలకు తప్ప మిగతా శరీర భాగాలకు ఎక్కడా గాయాలు కాలేదు. మృతదేహాన్ని గురువారం ఉదయం స్థానికులు గుర్తించారు. గుర్తుతెలియని వ్యక్తిగా మొదట అనుకున్నా ఆ వైపుగా వెళ్తున్న వారు కాపుశంభాం గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. దీంతో స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వెంటనే మృతుడు కుమారుడు అక్కడకు చేరుకుని తన తండ్రి మృతదేహంగా నిర్ధారించారు. పెంటంనాయుడుకు ముగ్గురు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. అందరికీ వివాహాలలయ్యాయి. ఆనందంగా గడపాల్సిన సమయంలో ఇలా మృత్యువు వచ్చి కబళించిందని స్థానికులు అంటున్నారు. రైల్వే పోలీసులు మృతి చెందిన ఇద్దరు మృతదేహాలను పోస్టుమార్టం కోసం చీపురుపల్లి సామాజిక ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నారు.

రైలు కిందపడి గుర్తుతెలియని వ్యక్తి మృతి

గరివిడి, న్యూస్‌టుడే: గరివిడి రైల్వే స్టేషన్ వద్ద గురువారం రైలు కిందపడి గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందాడు. గుర్తు పట్టేందుకు వీలులేని విధంగా మృతదేహం నుజ్జునుజ్జయింది. శ్రీకాకుళం రైల్వే పోలీస్ స్టేషన్ హెచ్‌సీ పి.ప్రకాశరావు అందించిన వివరాల ప్రకారం.. మృతుని వయసు 40 సంవత్సరాలు ఉంటుంది. చామన ఛాయ రంగుతో ఉన్నాడు. ఎత్తు సుమారుగా 5.6 అడుగులున్నాడు. గోధుమ రంగు ప్యాంటు, గళ్లచొక్కా ధరించి ఉన్నాడు. దుస్తులపై గరివిడి ఫిట్‌వెల్ టైలర్ దుకాణం లేబుల్ ఉంది. దీంతో గరివిడి పరిసర ప్రాంతాలకు చెందిన వ్యక్తిగా భావిస్తున్నారు. మృతుని ఆచూకీ కోసం తమను ఈ ఫోన్ నెంబరు 7989727874లో సంప్రదించాలని హెచ్‌సీ కోరారు.

జారిపడి ఝార్ఖండ్‌వాసి మృతి

చీపురుపల్లి, న్యూస్‌టుడే: చీపురుపల్లి రైల్వే స్టేషనులో సంభవించిన ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందినట్లు జీఆర్పీ ప్రకాశరావు తెలిపారు. ఇతని జేబులో ఉన్న ఆధార్‌కార్డులో ఝార్ఖండ్ రాష్ట్రానికి చెందిన సురజ్‌లాల్ బెస్రా(38)గా ఉందన్నారు. గురువారం మధ్యాహ్నం చీపురుపల్లి రైల్వేస్టేషను వద్ద జరిగిన చెన్నై నుంచి హౌరా వెళ్లే మెయిల్ ప్రమాదంలో అతను అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడు నల్లరంగు జీన్ ప్యాంటు, గీతల చొక్కా ధరించాడన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చీపురుపల్లి సామాజిక ఆసుపత్రికి తరలించామన్నారు.

దూర ప్రాంతాలకు ప్రత్యేక సర్వీసులు

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: ఈనెల 12 నుంచి 15 వరకు వరుస సెలవులు కారణంగా దూర ప్రాంతాలైన హైదరాబాద్, విజయవాడలకు ప్రత్యేక సర్వీసులు నడుపుతున్నట్లు విజయనగరం డిపో మేనేజర్ వేణుగోపాల్ తెలిపారు. విజయనగరం నుంచి విజయవాడకు ఉదయం 6.15, 7.15, 11.15 గంటలకు లభ్యమవుతాయన్నారు. విజయనగరం నుంచి భీమవరానికి సాయంత్రం 7 గంటలకు ఉంటుందన్నారు. విజయనగరం డిపో ద్వారా ఉచిత పాసులు పొందాలనుకునే వారు ఈ నెలలోనే తీసుకోవాలన్నారు. వనితా కార్డుల విక్రయాలు నిరంతర ప్రక్రియగా సాగుతోందన్నారు.

చికెన్ ధరలు

బ్రాయిలర్ (బ్యాగ్) లైవ్: 90; డ్రెస్డ్: 150; స్కిన్‌లెస్: 160; **వెన్‌కాబ్:** లైవ్: 92; డ్రెస్డ్: 129; స్కిన్‌లెస్: 152, **సుగుణ:** లైవ్ 92; డ్రెస్డ్: 133; స్కిన్‌లెస్: 156.

ఆ ఫోన్ కాల్స్ నమ్మొద్దు

గరివిడి, న్యూస్‌టుడే: మేం బ్యాంకు నుంచి మాట్లాడుతున్నాం.. మీ ఏటీఎం కార్డు మార్చాలి.. పిన్‌నెంబరు చెప్పండి.. అంటూ ఇటీవల గరివిడి పట్టణంలోని పలువురికి ఫోన్‌కాల్స్ వస్తున్నాయి. ఇది నిజమని నమ్మి పిన్‌నెంబరు చెప్పడంతో ఓ వ్యక్తి ఖాతాలో ఉన్న రూ.5 వేల నగదు ఖాళీ అయ్యింది. తాజాగా ఇలాంటి ఫోన్‌కాల్ గురువారం గరివిడి ఉపాధ్యాయ కాలనీలో ఉంటున్న జగదీశ్వరరావుకు రావడంతో ఆయన సమాచారమిచ్చేందుకు తిరస్కరించారు. వెంటనే బ్యాంకు అధికారులకు ఫిర్యాదు చేశారు. తనకు నెంబరు 918676859412తో ఫోన్ కాల్ వచ్చిందని అవతల వ్యక్తి హిందీలో మాట్లాడుతూ ఏటీఎం కార్డు పిన్‌నెంబరును అడగ్గా తిరస్కరించానని, వెంటనే ఈ విషయాన్ని ఎస్‌బీఐ అధికారుల దృష్టికి తీసుకువెళ్లినట్టు జగదీశ్వరరావు తెలిపారు. ఇలాంటి మోసపూరిత ఫోన్‌కాల్స్‌ను ఎవరూ నమ్మవద్దని వారు కోరిన సమాచారం ఇవ్వవద్దని ఈ సందర్భగా బ్యాంకు అధికారులు ప్రజలకు సూచించారు.

గంజాయి అక్రమ రవాణా చేసిన వ్యక్తులకు 15 ఏళ్ల జైలు

విజయనగరం న్యాయవార్తా విభాగం, న్యూస్‌టుడే: ఒడిశా రాష్ట్రం, భువనేశ్వర్‌లోని బలాడి గ్రామానికి చెందిన చంద్రకటాయ్, డిస్వజిత్ సాహు అనే వ్యక్తులు గంజాయిని అక్రమ రవాణా చేశారనే నేరం న్యాయస్థానంలో రుజువైంది. దీంతో వారికి ఒక్కొక్కరికీ 15 ఏళ్లపాటు జైలు శిక్ష ... రూ. లక్ష జరిమానా విధిస్తూ అదనపు జిల్లా న్యాయస్థాన న్యాయమూర్తి వి.వెంకటేశ్వరారావు గురువారం తీర్పు ఇచ్చారు. ప్రభుత్వం తరఫున కేసును వాదించిన పి.పి. వై.పరశురాం ఇచ్చిన వివరాలిలా ఉన్నాయి. తేదీ 26.07.2016న సాలూరు సమీపంలో ఎన్‌హెచ్ 26 జిగిరాం గ్రామ కూడలి వద్ద ఇండికా కారును పోలీసులు ఆపి సోదా చేయగా దాదాపు 578 కిలోల గంజాయిని ఎస్.చంద్రకటాయ్, డిస్వాజ్ సాహులు అక్రమ రవాణా చేయటాన్ని గుర్తించారు. దీంతో సాలూరు పోలీసులు వారిపై కేసు నమోదు చేశారు. అప్పటి సీఐ రామకృష్ణ, ఎస్.ఐ., షణ్ముఖరావులు న్యాయస్థానంలో ఛార్జిషీటు దాఖలు చేశారు. కేసును పూర్తి విచారణ చేసి వాదోపవాదాలు విన్న న్యాయస్థానం పై విధంగా తీర్పు వెలువరించింది.



కుటుంబ సభ్యులతో జనార్దనరావు (వృత్తంలో)

జీవితంపై విరక్తితో విశ్రాంత అధికారి ఆత్మహత్య

విజయనగరం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: వాళ్లిద్దరూ బయట ప్రపంచానికి భార్యభర్తలు..కాని ఇంట్లో మాత్రం ఎవరి వంట వారిదే..ఎవరి గది వారిదే. కన్న బిడ్డ ఇష్టాన్ని కాదన్నందుకు ఆమె భర్తకు దూరంగా అదే ఇంట్లో ఉంటోంది. తనను కాదని, తన మాట కాదని వేరేగా ఉంటున్న భార్య పట్ల కోపంతో ఆయన కూడా వేరేగా అదే ఇంట్లో మరో గదిలో ఉంటున్నాడు. ఇద్దరి మధ్య మాటల్లేవు...పలకరింపులు లేవు. ఎప్పుడైనా ఇద్దరూ మాట్లాడుకున్నారంటే కుమారుడు విషయంలోనే ఉండేది. ఉద్యోగం చేయమని ఆయన, ఏదో ఒక వ్యాపారం చేసుకుంటాను తప్ప ఉద్యోగం చేయనని కుమారుడు, కన్న బిడ్డ ఎలా అంటే అలా వెళ్లనివ్వచ్చు కదా అని ఆమె...ఇదీ సంగతి. ఇలా గత కొన్నేళ్లుగా ఇంట్లో యుద్ధ వాతావరణం నడుస్తోంది. ఆఖరికి కుటుంబ కలహాలతో జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నాడు ఆ ఇంటి పెద్దాయన. జిల్లా కేంద్రంలోని గురువారం మధ్యాహ్నం ఎంఎస్ఎన్ కాలనీలో చోటు చేసుకున్న విషాదకరమైన కుటుంబ గాథకు సంబంధించి..పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఒడిశా రాష్ట్రం భువనేశ్వర్‌లో ఆడిట్ జనరల్ ప్రభుత్వ శాఖలో పరిపాలన అధికారిగా పనిచేసి అయిదేళ్ల కిందట ఉద్యోగ విరమణ చేసిన వారణాసి జనార్దనరావు (65) కుటుంబ సభ్యులతో 1991 నుంచి విజయనగరం పట్టణంలోని ఎంఎస్ఎన్ కాలనీలో సొంత నివాసంలో ఉంటున్నారు. ఆయనకు భార్య సుబ్బలక్ష్మి, ఎంబీఏ చేసిన కుమారుడు అమిత్, మరో అమ్మాయి ఉంది. కుమార్తెకు వివాహమై హైదరాబాద్‌లో ఉంటోంది. కుమారుడు అమిత్ కొన్ని రోజులు భువనేశ్వర్‌లో ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేశాడు. అయితే ఆ ఉద్యోగం నచ్చకపోవడంతో బయటకు వచ్చేశాడు. సొంతంగా వ్యాపారం చేసుకుంటానని, డబ్బులు ఇవ్వాలని తండ్రిని అడిగాడు. అందుకు జనార్దనరావు ఉద్యోగం చేసుకోగాని..వ్యాపారం అయితే వద్దు..నష్టపోతావని చెప్పే వారు. ఈ విషయంపై తండ్రీ కొడుకుల మధ్య రోజూ తగవులు అవుతుండేవి. తండ్రీ, కొడుకుల మధ్య సుబ్బలక్ష్మి నలిగిపోతుండేది. ఉద్యోగం చేసుకోమంటే వినడం లేదు. పోనీ వ్యాపారం చేసుకొని బాగు పడతానంటున్నాడు కదా.. డబ్బులు ఇవ్వొచ్చు కదా...! అని ఆమె చాలాసార్లు భర్తకు చెప్పి చూసింది. అయినా భర్తలో మార్పు రాలేదు. దీంతో భార్య భర్తల మధ్య దూరం పెరిగింది. ఒక వైపు కొడుకు, మరో వైపు భర్త ఎవరి వైపు మాట వినాలో తెలియక ఆమె సతమతమవుతుండేది. గురువారం ఉదయం కూడా తండ్రీ, కొడుకుల మధ్య వాదన జరిగింది. అమిత్ కేకలు వేసుకుంటూ బయటకు వెళ్లిపోగా, తెల్లవారితే శ్రావణ శుక్రవారమని పూజా సామగ్రిని తెచ్చుకునేందుకు భార్య సుబ్బలక్ష్మి 11 గంటల సమయంలో బజారుకు వెళ్లింది. తిరిగి వచ్చి చూసేసరికి జనార్దనరావు ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. రెండో పట్టణ ఇన్‌ఛార్జి సీఐ చంద్రశేఖర్, ఎస్సై దుర్గాప్రసాద్ ఘటనా ప్రాంతానికి చేరుకొని విచారణ చేపట్టారు. ఆత్మహత్య కేసుగా నమోదు చేసినప్పటికీ... ఎవరి ప్రోద్బలంతోనైనా ఇలా జరిగి ఉంటుందా..? అన్న కోణంలో కూడా విచారిస్తున్నట్లు ఆయన తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేంద్ర ఆసుపత్రికి తరలించినట్లు పేర్కొన్నారు.

శృంగవరపుకోట

విద్యార్థులకు టీకాలు

కుమరాం(జామి), న్యూస్‌టుడే: కుమరాం కస్తూర్బా పాఠశాలలో అలమండ పీహెచ్‌సీ వైద్యాధికారి తూర్పాటి వెంకటరావు ఆధ్వర్యంలో సిబ్బంది విద్యార్థులకు తట్టు-రుబెల్లా టీకాలు వేశారు. ఆ పాఠశాల ప్రత్యేకాధికారిణి పి.ఉమ, అలమండ పి.హెచ్.సి. ఆరోగ్య విస్తరణాధికారి పి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

శృంగవరపుకోట గ్రామీణం, న్యూస్‌టుడే: ఎస్.కోట బజారులో గురువారం నాటి కూరగాయల ధరలిలా ఉన్నాయి.(కిలో రూ.లలో) టమాటా(సంకర): 70, టమాటా(దేశవాళి): 70, క్యారెట్: 30, అరటి(3): 20, కాకర: 25, బెండ: 30, వంగ(తెలుపు): 35, వంగ(నలుపు): 35, క్యాబేజీ: 30, దొండ: 30, బంగాళదుంప: 20, ఉల్లి(చిన్నవి): 30, పచ్చిమిర్చి: 40.

రుణాలను సద్వినియోగం చేసుకోండి



లబ్ధిదారులను ఉద్దేశించి మాట్లాడుతున్న వేపాడ మండలాధ్యక్షురాలు లక్ష్మి

వేపాడ, న్యూస్‌టుడే: ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ప్రభుత్వం అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని మండలాధ్యక్షురాలు దాసరి లక్ష్మి గురువారం తెలిపారు. రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఎమ్పీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో బ్యాంకు అధికారుల సమక్షంలో మౌఖిక పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. మండలంలోని వివిధ పంచాయతీల నుంచి 192 దరఖాస్తులు వచ్చినట్లు చెప్పారు. వీరిలో 141 మంది బీసీలు, 41 ఎస్సీలు, 10 ఎస్టీలు ఉన్నట్లు పేర్కొన్నారు. తీసుకున్న రుణాలు సక్రమంగా చెల్లిస్తే మిగిలిన వారికి సహకరించినవారవుతారని చెప్పారు. ఎమ్పీడీఓ వి.లక్ష్మి, పంచాయతీ విస్తరణాధికారి ధర్మారావు, గ్రామీణ వికాస బ్యాంకు, స్టేట్‌బ్యాంకు బ్రాంచి మేనేజర్లు పాల్గొన్నారు.

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: మండల పరిషత్తు కార్యాలయంలో గురువారం ఉదయం ఎస్సీ, ఎస్టీ రుణాల లబ్ధిదారుల ఎంపికకు నిర్వహించిన ఇంటర్వ్యూలకు 119 మంది హాజరయ్యారు. వీరిని ఎంపీడీఓ జె.మన్మధరావు, ఎంపీపీ రెడ్డి వెంకన్న, ఉపాధ్యక్షులు నానిగిరి రమణాజీ, కమిటీ సభ్యులు ఇంటర్వ్యూ చేశారు. ఎస్సీ, ఎస్టీ కమిటీ సభ్యులు కోఆప్షన్ ఎంపీటీసీ సభ్యుడు షేక్ రహమాన్, తిమిడి సర్పంచి రవిశంకర్, కొట్టాం సర్పంచి పి.సూరిబాబు, ఎస్.కోట ఎంపీటీసీ సభ్యురాలు జి.కన్నతల్లి పాల్గొన్నారు.

కొత్తవలస, న్యూస్‌టుడే: కొత్తవలస మండలానికి ప్రభుత్వం కేటాయించిన మేరకు రాయితీపై రుణాలు అందించడానికి దరఖాస్తుదారులతో బ్యాంకర్లు గురువారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. 201 మంది బీసీలకు, 20 మంది కాపులకు, 46 మంది ఎస్సీలు, ఆరుగురు ఎస్టీలు, ముగ్గురు మైనార్టీలకు రాయితీపై రుణాలు అందించడానికి ఆయా కార్పొరేషన్లు లక్ష్యంగా నిర్దేశించాయి. ఈ మేరకు ఎంపీడీవో పి.నారాయణరావు, ఈవో పీఆర్‌ఆర్‌డీ ఎన్.అప్పలనాయుడు, జన్మభూమి కమిటీ సమక్షంలో ఎంపిక నిర్వహించారు. 400 మంది ఇంటర్వ్యూకి హాజరు అయ్యారు. బీసీలకు స్త్రీశక్తి భవనంలోనూ, మిగిలిన వారికి మండల పరిషత్తు కార్యాలయ సమావేశ గదిలో ఎంపికలు నిర్వహించారు.

జామి, న్యూస్‌టుడే: మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎస్సీ, ఎస్టీ మైనార్టీ లబ్ధిదారులకు రుణాల కోసం మౌఖిక పరీక్షలు నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి సుమారు 225 మంది హాజరయ్యారు. ఇంకా ఎవరైనా హాజరు కాకపోతే శుక్రవారం నిర్వహించే పరీక్షలకు హాజరు కావాలని ఎంపీడీఓ బి.ఈశ్వరరావు కోరారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షురాలు పారశాన అప్పయ్యమ్మ హాజరయ్యారు.


జామిలో మౌఖిక పరీక్షలు నిర్వహిస్తున్న ఎంపీపీ అప్పయ్యమ్మ, అధికారులు

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: అర్హులందరికీ స్వయంఉపాధి పొందడానికి అవకాశాలు కల్పించడానికి కృషి చేస్తామని ఎంపీపీ కొల్లి వెంకటరమణమూర్తి తెలిపారు. గురువారం లక్కవరపుకోట మండల పరిషత్తు ఆవరణలో కాపు, బీసీ కార్పొరేషన్ల ద్వారా రాయితీ రుణాలు పొందడానికి ఎంపీడీఓ జీవీ రమణమ్మ పర్యవేక్షణలో అభ్యర్థులకు మౌఖిక పరీక్షలు నిర్వహించారు. మౌఖిక పరీక్షల నిర్వహణలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కాపు, బీసీ కార్పొరేషన్ల ద్వారా రాయితీ రుణాలు పొందడానికి అర్హులకు ప్రాధాన్యం ఉంటుదన్నారు. కాపు కార్పొరేషన్ ద్వారా 20 యూనిట్లు, బీసీ కార్పొరేషన్ ద్వారా 162 యూనిట్లు ఇస్తున్నట్లు ఎంపీడీఓ తెలిపారు. ఏపీజీవీబీ లక్కవరపుకోట, కొత్తవలస బ్యాంకులు, ఎల్.కోట ఎస్బీఐ మేనేజరు రాజు పాల్గొన్నారు.

బహిరంగ మలవిసర్జన విముక్తి వారోత్సవాలు

వేపాడ, న్యూస్‌టుడే: బహిరంగ మలవిసర్జన విముక్తి వారోత్సవాల సందర్భంగా మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ర్యాలీని మండలాధ్యక్షురాలు దాసరి లక్ష్మి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వచ్ఛభారత్ కోసం ప్రభుత్వం రూ.కోట్లాది ఖర్చు చేస్తుందన్నారు. ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మాణం కోసం ముందస్తుగా సొమ్మును చెల్లిస్తున్నట్లు చెప్పారు. ఆరుబయట మలవిసర్జన వల్ల కలిగే అనర్థాలను వివరించారు. పిల్లలతో వేపాడ, వల్లంపూడి గ్రామాలలో ర్యాలీ నిర్వహించారు. వ్యాసరచన పోటీలు పెట్టి విజేతలకు బహుమతులు అందించారు. ఎమ్పీడీఓ వి.లక్ష్మి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ కె.ఆర్.వి.పైడిరాజు, జాగరపు రామునాయుడు, గుమ్మిడి భారతి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.జె.వర్మ పాల్గొన్నారు.

కొత్తవలస, న్యూస్‌టుడే: బహిరంగ మల విసర్జనకు పాల్పడబోమని కొత్తవలస జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులతో గురువారం అధికారులు ప్రతిజ్ఞ చేయించారు. బహిరంగ మలవిసర్జన విముక్తి వారోత్సవాల సందర్భంగా గ్రామీణ నీటి సరఫరా-పారిశుద్ధ్యశాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీంట్లో ఎంపీడీవో పి.నారాయణరావు, ఈవో పీఆర్‌ఆర్‌డీ ఎన్.అప్పలనాయుడు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ పైడిరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారు శ్రీనివాసరావు పాల్గొన్నారు. బహిరంగ మలవిసర్జన వల్ల కలిగే సమస్యల గురించి అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మూతపడ్డ విద్యాసంస్థలు

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: ఎస్.ఎఫ్.ఐ. పిలుపు మేరకు గురువారం పట్టణంలో విద్యాసంస్థలు మూతపడ్డాయి. విద్యారంగ సమస్యలు పరిష్కారానికి చేపట్టిన ఈ బంద్ ప్రశాంతంగా జరిగింది. పలు విద్యాసంస్థలు ముందుగానే సెలవు ప్రకటించాయి. దీంతో ప్రభుత్వ విద్యాసంస్థలు మినహా ప్రైవేటు విద్యాసంస్థలన్నీ మూతపడ్డాయి.

కొత్తవలస, న్యూస్‌టుడే: విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఇచ్చిన పిలుపునకి అనుగుణంగా కొత్తవలసలో గురువారం విద్యాసంస్థల బంద్‌ను పాటించాయి. ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలకు యాజమాన్యాలు ముందుగానే సెలవు ప్రకటించాయి. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిసి ఎస్ఎఫ్ఐ నాయకులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఎస్.కోట నియోజకవర్గ అధ్యక్షులు కె.సన్యాశిపాత్రుడు మాట్లాడుతూ కొత్తవలస మండలంలో గిరిజన విశ్వవిద్యాలయం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల తరగతులను తక్షణం ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ వసతిగృహాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి పెరిగిన ధరలకు అనుగుణంగా అలంకరణ రుసుములు పెంచాలని కోరారు. ఎస్ఎఫ్ఐ ప్రతినిధులు పాల్గొన్నారు.

దళారుల జోక్యం తగదు

వేపాడ, న్యూస్‌టుడే: నిరుపేదలైన ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రుణాలు మంజూరు చేయడంలో దళారుల జోక్యం సమంజసం కాదని మాల మహానాడు మండల అధ్యక్షుడు గట్టు రాంబాబు గురువారం ఆరోపించారు. విలేకర్లతో మాట్లాడుతూ ఏటా రుణాల మంజూరులో దళారుల జోక్యం పెరిగిపోయిందన్నారు. దీని ప్రభావంగానే వేపాడ ఎ.పి. గ్రామీణ వికాస బ్యాంకులో రుణ బకాయిలు రూ.కోటి వరకు ఉన్నట్లు తెలిపారు. కొత్త రుణాలు మంజూరుకు ఇది ఎంతో ఆటంకంగా నిలిచిందన్నారు. రుణ మంజూరులో జన్మభూమి కమిటీల ప్రమేయాన్ని తొలగిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తీసుకున్న నిర్ణయం అభినందనీయం అన్నారు. బ్యాంకు అధికారులు కూడా దళారీల బారిన లబ్ధిదారులు పడకుండా చూడాలని సూచించారు. ఆ సంఘం నాయకులు మరిడాన దేముడు, గుడివాడ శ్రీను, కన్నబాబు, గౌరీ, కొమనాపల్లి రాము, మరిడాన చెల్లయ్య పాల్గొన్నారు.

మూడు రోజులుగా మూగబోయాయి

కొత్తవలస, న్యూస్‌టుడే: బీఎస్ఎన్ఎల్‌కి చెందిన కొత్తవలస టెలిఫోన్ ఎక్స్ఛేంజి పరిధిలోని ల్యాండ్‌లైన్ ఫోన్లు మూడు రోజుల నుంచి పనిచేయడం లేదు. అంతర్జాలం మాత్రం యథావిధిగానే పనిచేస్తుండడం వినియోగదారులకు ఊరట కలిగించింది. ఈ నెల 8వ తేదీ నుంచి ల్యాండ్‌లైన్ ఫోన్లు మూగబోయాయి. ఈ సమస్యపై ఎస్‌డీఈ జవ్వాది వెంకటేశ్వరరావును 'న్యూస్‌టుడే' సంప్రదించగా పునరుద్ధరించే పనులు చేపట్టినట్లు తెలిపారు. గురువారం రాత్రికి లేదా శుక్రవారం అన్ని ఫోన్లు పనిచేసే విధంగా పనులు చేస్తున్నామని చెప్పారు.

స్వచ్ఛత సాధనకు ముందడుగు వేయాలి

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: గ్రామాల్లో స్వచ్ఛత సాధనకు ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, ఫలితాల సాధనకు అందరూ భాగస్వామ్యం కావాలని ఎంపీడీఓ జీవీ రమణమ్మ కోరారు. గురువారం లక్కవరపుకోటలో స్వచ్ఛత గురించి అవగాహన, చైతన్యం కల్పించడానికి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి గ్రామం బహిరంగ మలవిసర్జన నిర్మూలనగా తయారు కావాలన్నారు. ప్రతిఇంటా మరుగుదొడ్డి తప్పనిసరి అన్నారు. మండలంలో 9 పంచాయతీలు బహిరంగ మలవిసర్జన నిర్మూలన గ్రామాలుగా తయారు చేయగలిగామని చెప్పారు. రక్షిత మంచినీటి విభాగం ఇంజినీరింగు అధికారి నానిబాబు, ఎంపీడీఓ కార్యాలయ సూపరింటెండెంటు ఎల్‌వీ అప్పారావు, సిబ్బంది పాల్గొన్నారు.


ఎల్.కోటలో ర్యాలీ నిర్వహిస్తున్న ఎంపీడీఓ, అధికార బృందం

రైతుబజారు అభివృద్ధికి చర్యలు

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: రైతుబజార్ల అభివృద్ధికి అన్నిరకాల చర్యలు తీసుకుంటామని మార్కెటింగు శాఖ ఏడీ శ్రీనివాసరావు అన్నారు. గురువారం మధ్యాహ్నం ఎస్.కోట రైతుబజారును పరిశీలించిన ఆయన మాట్లాడుతూ క్రమంగా రైతుబజార్లకు వచ్చే రైతుల సంఖ్యతో పాటు వినియోగదారుల సంఖ్య కూడా పెరుగుతుందన్నారు. ఈ రైతుబజారు వినియోగించుకోవాలని ప్రచారం చేస్తున్నామన్నారు. ఉదయం పూట గ్రామాల నుంచి కూరగాయలు తీసుకువచ్చి ఎస్.కోట పాతబస్టాండులో విక్రయించి వెళ్తున్న రైతుల పేర్లు, వివరాలు సేకరించామన్నారు. 62 మంది కూరగాయలు తీసుకువస్తున్నట్టు గుర్తించామన్నారు. వీరు కూరగాయలు పండిస్తున్నారో లేదో తెలుసుకొనేందుకు ఉద్యానవన అధికారిని విచారణకు పంపామన్నారు. వీరు నిజంగా కూరగాయలు సాగుచేస్తే వారికి రైతుబజారులో అమ్ముకోవడానికి అవకాశం కల్పిస్తామన్నారు. ఎస్టేటు అధికారి సతీష్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులతో మాట్లాడారు. ఈయన వెంట సీనియర్ మార్కెటింగు అధికారి యాసిన్ ఉన్నారు.


రైతుబజారులో వ్యాపారులతో మాట్లాడుతున్న ఏడీ శ్రీనివాసరావు

రేపు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

శృంగవరపుకోట గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని పలు విద్యుత్తు ఫీడర్ల పరిధిలో శనివారం విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ వై.సురేష్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ధర్మవరం, మామిడిపల్లి, వేములాపల్లి, గోపాలపల్లి, సీతారాంపురం, రేవళ్లపాలెం, కొత్తకోట, చామలాపల్లి, మామిడిపల్లి రక్షిత మంచినీటి పథకాలకు విద్యుత్తు సరఫరా ఉండదన్నారు. శివరామరాజుపేట, కొత్తూరు, వెంకటరమణపేట, తిమిడి, వసి, వేచలపూడి, సంతగైరమ్మపేట, వినాయకపల్లి, ఉసిరి, ఎస్.కోటతలారీ, చుక్కవానిపాలెం, కృష్ణాపురం గ్రామాలకు సరఫరా ఉండదని ఆయన స్పష్టం చేశారు. పై గ్రామాలలో విద్యుత్తు పనులు నిర్వహించనున్నందున ఆ రోజు ఉదయం 8 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ఇసుక తరలింపును అడ్డుకుంటే కేసులే

గోపాలపల్లి(శృంగవరపుకోట గ్రామీణం), న్యూస్‌టుడే: గోస్తనీ నది పరీవాహక ప్రాంతాలలో గుర్తించిన రేవుల నుంచి ట్రాక్టర్ల ద్వారా ఇసుక తీసుకువెళ్లేందుకు ధరలు ఖరారు చేసినప్పటికీ కొంతమంది ఇబ్బందికర పరిస్థితులు కల్పిస్తున్నట్లు తహసీల్దారు ఎం.అరుణకుమారి స్పష్టం చేశారు. గురువారం గోపాలపల్లి రేవు నుంచి ఇసుక తరలింపునకు అక్కడ కొంతమంది అభ్యంతరం వ్యక్తం చేసినట్లు ఆమె చెప్పారు. ప్రభుత్వపరంగా ఎవరికైనా ఏదైనా రావాల్సి ఉంటే శాంతియుతంగా పరిష్కరించుకోవాలని, ప్రభుత్వ ఆదేశాలు ఉల్లంఘించి ట్రాక్టర్లను అడ్డుకోవడం, ఇసుక తరలింపునకు అభ్యంతరం చెప్పడం చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామపెద్దలు సమష్టిగా ఒక నిర్ణయానికి రావడంతో సాయంత్రం వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి ఇసుక ట్రాక్టర్లు అధికారికంగా విడిచిపెట్టినట్లు ఆమె చెప్పారు. అక్రమ నిల్వలు చేయడం, ఖరారు చేసిన ధరలకు అదనంగా వసూలు చేసిన చర్యలు తీసుకుంటామన్నారు.

పట్టణంలో సినిమాలు

● **ఎస్.కోటలో..** శ్రీనివాస: నక్షత్రం : వెంకటేశ్వర: ఫిదా ● **కొత్తవలసలో..** శ్రీజయా(ఏసీ డీటీఎస్): నేనే రాజు నేనే మంత్రి, శ్రీలక్ష్మీ నరసింహ(ఏసీ డీటీఎస్): జయ జానకి నాయక, రాజా సినీ మాక్స్(ఏసీ డీటీఎస్): సై

శృంగవరపుకోట

రైతులకు అందుబాటులో ఉండాలి



శిక్షణలో మాట్లాడుతున్న జేడీఏ లీలావతి

కొత్తవలస, న్యూస్‌టుడే: బహుళ ప్రయోజన విస్తరణ అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలని వ్యవసాయశాఖ జిల్లా సంయుక్త సంచాలకులు లీలావతి సూచించారు. కొత్తవలస వ్యవసాయ సబ్ డివిజన్ కార్యాలయం వద్ద ఈ కార్యాలయ పరిధిలోని అయిదు మండలాల్లో పనిచేస్తున్న ఎంపీఈవోలకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఏడీఏ కె.మహరాజన్ అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన లీలావతి మాట్లాడుతూ ఎంపీఈవోలు అంతా రైతులకు అందుబాటులో ఉండి ప్రస్తుత ఖరీఫ్ పరిస్థితులపై వారికి ఎప్పటికప్పుడు తగిన సలహాలు, సూచనలు అందించాలని చెప్పారు. కొత్తవలస వ్యవసాయ సబ్‌డివిజన్‌లో ఇంతవరకు 1100 హెక్టార్లలో నాట్లు పడినట్లు ఏడీఏ మహరాజన్ వివరించారు. నారు, వేసిన నాట్లు ఏవిధంగా కాపాడుకోవాలో ఏరువాక శాస్త్రవేత్త డ్యాలక్ష్మణ్ అవగాహన కల్పించారు. ఎస్.కోట, లక్కవరపుకోట మండలాల వ్యవసాయ అధికారులు సీహెచ్ నీలవేణి, బి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

భూ సమస్యలు పరిష్కరించుకోవాలి

ఖాసాపేట(లక్కవరపుకోట), న్యూస్‌టుడే: రైతులు భూసమస్యలు పరిష్కరించుకోవాలని తహసీల్దారు జె.రాములమ్మ కోరారు. గురువారం ఖాసాపేట గ్రామంలో రైతు సేవలో రెవెన్యూశాఖ సదస్సుని నిర్వహించారు. ఎనిమిది వినతులు వచ్చాయి. ఈ సందర్భగా ఆమె మాట్లాడుతూ శుక్రవారం కూడా గ్రామంలో గ్రామసభ ఉంటుందని చెప్పారు. రైతులు తప్పనిసరిగా భూసమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. ఉప తహసీల్దారు పి.గణపతిరావు, వీఆర్వోలు, సిబ్బంది ఉన్నారు.

ముసిరాం(కొత్తవలస), న్యూస్‌టుడే: ముసిరాం గ్రామంలో గురువారం నిర్వహించిన రైతు సేవలో రెవెన్యూశాఖ కార్యక్రమంలో 17 మంది రైతులు దరఖాస్తులు ఇచ్చారని తహసీల్దారు కోరాడ శ్రీనివాసరావు విలేకరులకు తెలిపారు. మ్యూటేషన్ కోసం నలుగురు, అడంగళ్‌లో మార్పుల కోసం ముగ్గురు, అనుభవదారులుగా నమోదు కోసం ఏడుగురు వెబ్‌ల్యాండ్‌లో కొత్తగా నమోదు కోసం ముగ్గురు దరఖాస్తులు ఇచ్చారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఐ తిరుపతిరావు, మండల సర్వేయరు గాంధీ, వీఆర్వోలు పాల్గొన్నారు.

చింతాడ, పావాడ(జామి), న్యూస్‌టుడే: మండలంలోని చింతాడ, పావాడ గ్రామాల్లో గురువారం రైతు సేవలో రెవెన్యూశాఖ కార్యక్రమం తహసీల్దారు ఆనందరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాలని పలువురు రైతులు విజ్ఞప్తి చేశారు. తహసీల్దారు మాట్లాడుతూ రైతుల ఇబ్బందులు తెలుసుకుని గ్రామంలోనే సమస్య పరిష్కరించడానికి ఈ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ సర్పంచులు కె.పద్మావతి, జాగరపు జ్యోతి, ఉప తహసీల్దారు లక్ష్మణప్రసాదు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ముసిడిపల్లి(శృంగవరపుకోట గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలో ఇంతవరకు నిర్వహించిన రైతు సదస్సుల్లో 298 దరఖాస్తులు స్వీకరించినట్లు తహసీల్దారు ఎం.అరుణకుమారి పేర్కొన్నారు. గురువారం ముసిడిపల్లి పంచాయతీ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన సదస్సులో 17 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఇందులో పది కొత్త పట్టాదారు పాసుపుస్తకాలకు, 7 అడంగళ్‌లోని తప్పుల సవరణకు వచ్చినట్లు స్పష్టం చేశారు. ఇంతవరకు గోపాలపల్లి, కొట్టాం, ధర్మవరం, ఆలుగుబిల్లి, వినాయకపల్లి, సంతగైరమ్మపేట, దాంపురం, మల్లిపూడి, పెదఖండేపల్లి, తెన్నుబొడ్డవర, ముసిడిపల్లి రెవెన్యూ గ్రామాలలో సదస్సులు నిర్వహించామన్నారు. చామలాపల్లిలో శుక్రవారం పంచాయతీ కార్యాలయం ఆవరణలో సదస్సు ఉంటుందన్నారు. ఉప తహసీల్దారు ఎన్.భాస్కర్, మండల సర్వేయరు గాలి సన్యాసయ్య, సీనియర్ సహాయకులు బి.గౌరీశంకర్ పాల్గొన్నారు.

నల్లబిల్లి, రాయుడుపేట(వేపాడ), న్యూస్‌టుడే: మండలంలోని నల్లబిల్లి, రాయుడుపేట గ్రామాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో వినతులు వెల్లువెత్తాయని తహసీల్దారు వి.పద్మావతి గురువారం తెలిపారు. రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమంలో భాగంగా నల్లబిల్లి గ్రామసభలో 17 మంది రైతులు తమ సమస్యలను విన్నవించుకున్నారని చెప్పారు. రాయుడుపేట నుంచి 9 దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు. వీటన్నింటినీ త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయరు ప్రకాశరావు, సీనియర్ సహాయకుడు అప్పారావు, ఆర్.ఐ. ప్రేమ్‌కుమార్, వీఆర్వోలు పాల్గొన్నారు.

104 వైద్య సమాచారం

శృంగవరపుకోట గ్రామీణం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో శుక్రవారం 104 వైద్యసేవలు లభిస్తాయి. లక్కవరపుకోట, అలమండ, వేపాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని దాసులపాలెం, మల్లివీడు, గొడుకొమ్ము, కలగాడ, ఆకులసీతంపేట, ఆతవ గ్రామాలలో వైద్యసిబ్బంది సేవలందిస్తారు.

ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలి

జామి, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులంతా అంకితభావంతో పనిచేయాలని మండల విద్యాశాఖాధికారిణి జయశ్రీ గురువారం కోరారు. జామి ఎమ్మార్సీ భవనంలో గురువారం మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. కొత్తగా బదిలీపై వచ్చిన ఉపాధ్యాయుల స్వాగతోత్సవం కోసం ఈ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వనం-మనం, టీకాలు, చిట్టి గురువులు వంటి కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు. జామి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కటకం ముత్యం, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ

ముసిడిపల్లి(శృంగవరపుకోట గ్రామీణం), న్యూస్‌టుడే: తాటిపూడి గురుకుల బాలికల కళాశాల ప్రిన్సిపల్‌గా పి.కనోజ్ తిరిగి విధులలో గురువారం చేరారు. ఈయనకు 58 ఏళ్లు పూర్తి కావడంతో ఉద్యోగ విరమణ చేశారు. సుప్రీంకోర్టు షెడ్యూల్డు 9, 10వ సంస్థలలోని ఉద్యోగ, సిబ్బందికి 60 ఏళ్లు ఉద్యోగ విరమణ వయసు పెంచుతూ జారీచేసిన ఆదేశాలు ఈయనకు వర్తించడంతో ఆంధ్రప్రదేశ్ గురుకుల కళాశాలల కార్యదర్శి ఉత్తర్వుల మేరకు తిరిగి బాధ్యతలు స్వీకరించినట్లు కనోజ్ స్పష్టం చేశారు. ఎఫ్ఏసీగా వ్యవహరించిన పి.పుల్లయ్య ఈయనకు బాధ్యతలు అప్పగించారు.

నేడు కౌన్సెలింగు

ఈ కళాశాలలో మిగిలిన 25 సీట్లకు శుక్రవారం కళాశాలలో కౌన్సెలింగు ఉంటుందని ప్రిన్సిపల్ కనోజ్ విలేకరులకు తెలిపారు. ఈ ఏడాదికి ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ గ్రూపులకు సంబంధించి ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో చేరడానికి మిగిలిన సీట్లకు కౌన్సెలింగు నిర్వహిస్తామన్నారు.

తెదేపా సీనియర్ నేత సూర్యం మృతి



భీమసింగి(జామి), న్యూస్‌టుడే: మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు భీమసింగి గ్రామనికి చెందిన మజ్జి సూర్యం(85) గురువారం గుండెపోటుతో మృతిచెందారు. ఈయన మండల పార్టీ ఉపాధ్యక్షునిగా, కొత్తవలస మార్కెటింగ్ కమిటీ డైరెక్టరుగా బాధ్యతలు నిర్వహించారు. ముగ్గురు కుమారులు, కుమార్తె ఉన్నారు. జిల్లాపరిషత్ మాజీ అధ్యక్షుడు లగుడు సింహాద్రి., జడ్పీటీసీ సభ్యుడు బండారు పెదబాబు, మాజీ ఎంపీపీ వేంద్రపు రామావతారం, తెదేపా నాయకులు రెడ్డి పైడిబాబు, కొత్తలి సూర్యారావు, భీమసింగి సర్పంచి ధనియాల హైమావతి, ఎంపీటీసీ సభ్యురాలు గేదెల వెంకటలక్ష్మి, ధనియాల పైడిరాజు, గేదెల రమణ జామి సర్పంచి ఐ.వి.త్రివేణి, భీమసింగి గ్రామ మాజీ సర్పంచి పాంద్రకి, సంజీవి, పలువురు నాయకులు మృతదేహన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. అమరావతిలో ఉన్న ఎమ్మెల్యే కె.ఎ.నాయుడు బాధిత కుటంబ సభ్యులకు సానుభూతి తెలిపినట్లు దేశం నాయకులు తెలిపారు.

హుద్‌హుద్ ఇళ్ల మంజూరుపై విచారణకు వినతి

కొత్తవలస, న్యూస్‌టుడే: 2014లో సంభవించిన హుద్‌హుద్ తుపాను కారణంగా జామి మండలం అలమండలో ఇళ్లు దెబ్బతిన్నవారికి ప్రభుత్వం నిర్మించిన ఇస్తున్న కాలనీలో అనర్హులను తొలగించి అర్హులకు కేటాయించాలని సీపీఎం డిమాండ్ చేసింది. దీనిపై గృహనిర్మాణశాఖ కొత్తవలస డీఈ కార్యాలయంలో ఉన్న ఏఈ ఎ.రమేష్‌కి గురువారం ఆ పార్టీ ఎస్.కోట డివిజన్ కార్యదర్శి డేగల అప్పలరాజు వినతిపత్రం అందజేశారు. 160 మందిని అర్హులుగా గుర్తించి ఇళ్లు నిర్మించారని, ఈ జాబితాలో అనర్హులు ఉన్నారని ఆరోపించారు. వీరిని తొలగించి అర్హులకు ఇళ్లు కేటాయించాలని కోరారు. ఇళ్ల మంజూరులో అవకతవకలు చోటుచేసుకున్నాయని దీనిపై విచారణ చేయాలని డిమాండ్ చేశారు.

చంద్రన్నబీమా నగదు అందజేత

పాటూరు(వేపాడ), న్యూస్‌టుడే: మండలంలోని పాటూరు గ్రామానికి చెందిన నామాల రమణమ్మ(41) దహన సంస్కారాల నిమిత్తం రూ.5000 తక్షణ సహాయాన్ని గ్రామ సర్పంచి ముమ్మన ఉమాశంకరి చేతుల మీదుగా అందించినట్లు వెలుగు ఏపీఎం ఎ.వెంకటరమణ గురువారం తెలిపారు. రమణమ్మ అనారోగ్యంతో మృతి చెందిందన్నారు. చంద్రన్న బీమా లబ్ధిదారు కావడంతో నామినీగా ఉన్న ఆమె కుమారుడు శివకు ఈ సొమ్మును అందించామన్నారు. మిగిలిన రూ.25,000 నామినీ బ్యాంకు ఖాతాకు జమ చేస్తామని చెప్పారు. బీమామిత్ర లక్ష్మి, గ్రామైఖ్య సంఘం అధ్యక్షురాలు పాల్గొన్నారు.

'చిట్టి గురువు'లను విజయవంతం చేద్దాం

కొత్తవలస, న్యూస్‌టుడే: 'చిట్టి గురువులు' కార్యక్రమం మండలంలో విజయవంతానికి సహకరించాలని ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులను ఎంఈవో జి.శ్రీదేవి కోరారు. ఈ కార్యక్రమంపై మండల విద్యావనరుల కేంద్రంలో ప్రధానోపాధ్యాయులు, సాక్షరభారత్ ఎంసీవోతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని బాధ్యతగా తీసుకుని విద్యార్థులకు అవగాహన కల్పించాలని కోరారు. ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎల్.కోటలో 'ఈనాడు'

★ శుక్రవారం మధ్యాహ్నం తామరాపల్లి, శ్రీరాంపురం, కోనమసివానిపాలెం గ్రామాలలో గృహ నిర్మాణాల పథకం మంజూరుకు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు గృహనిర్మాణ శాఖ ఇంజినీరింగు అధికారి సత్యనారాయణ తెలిపారు.

★ ఉదయం 11 గంటలకు మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం ఎంపీడీఓ జీవీ రమణమ్మ పర్యవేక్షణలో ఎంపీపీ కొల్లి వెంకటరమణమూర్తి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.

★ చందులూరు గ్రామంలో శుక్రవారం విద్యుత్తు బిల్లులు వసూలు చేస్తామని బిల్లు కలెక్టరు జి.రామకృష్ణ తెలిపారు. ఉదయం 8 నుంచి వినియోగదారులకు అందుబాటులో ఉంటానని చెప్పారు.

★ ఉదయం 10 గంటల నుంచి వెలుగు కార్యాలయంలో ఎస్సీ కార్పొరేషన్, మైనారిటీలకు స్వయం ఉపాధికి సంబంధించి రాయితీ రుణాలు అందించడానికి మౌఖిక పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ జీవీ రమణమ్మ తెలిపారు.

- లక్కవరపుకోట, న్యూస్‌టుడే

మరుగుదొడ్ల నిర్మాణంపై సర్వే

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: స్వచ్ఛ పక్వాడా కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్. వలంటీర్లు ఈ నెల 6, 7, 8వ తేదీల్లో దత్తత గ్రామమైన పుణ్యగిరిలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంపై సర్వే కార్యక్రమం నిర్వహించారని ఇంఛార్జి ప్రిన్సిపల్, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసరు సి.హెచ్.కృష్ణకుమార్ తెలిపారు. 9, 10వ తేదీల్లో గ్రామంలో పరిసరాలు, అంగన్‌వాడీ కేంద్రంలో వలంటీర్లు పరిశుభ్రం చేశారన్నారు.

యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

కొత్తవలస, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని డాబాలు ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో గురువారం నిర్వహించారు. యూటీఎఫ్ పతాకాన్ని జిల్లా కార్యదర్శి జి.పార్వతి, మండల శాఖ గౌరవ అధ్యక్షులు కోన వెంకటరావు ఆవిష్కరించారు. పాల్గొన్న ఉపాధ్యాయులంతా జెండాకు గౌరవ వందనం చేసి యూటీఎఫ్ గేయాన్ని ఆలపించారు. దివంగతులు చెన్నుపాటి లక్ష్మయ్య, అప్పారి వెంకటస్వామి సేవలను గుర్తు చేసుకున్నారు. మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.బాపునాయుడు, జి.వెంకటనాయుడు, సహాధ్యక్షులు సీహెచ్ నిర్మలాదేవి, సూరి అప్పారావు, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాసరావు, వెంకటరమణ, మండలశాఖ కార్యదర్శులు రవికుమార్, అక్కునాయుడు, రమణ పాల్గొన్నారు.

శృంగవరపుకోట గ్రామీణం, న్యూస్‌టుడే: స్థానిక ఎంఆర్‌సీ కార్యాలయ ఆవరణలో గురువారం యు.టి.ఎఫ్. ఆవిర్భావ దినోత్సవం నిర్వహించినట్లు మండల శాఖ జిల్లా కార్యదర్శి జి.వెంకటరావు ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి మండల శాఖ అధ్యక్షులు జి.వి.రమణ అధ్యక్షత వహించారన్నారు. గౌరవ అధ్యక్షులు జి.వి.సూర్యనారాయణ పతాకావిష్కరణ చేశారన్నారు. ప్రధాన కార్యదర్శి ఆర్.కె.ఉమామహేశ్వరరావు, జి.వెంకటరావు, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారన్నారు.



జెండాకు వందనం చేస్తున్న ఉపాధ్యాయులు

విద్యుత్తు బిల్లుల స్వీకరణ

కె.మరుపల్లి(శృంగవరపుకోట గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని కె.మరుపల్లి గ్రామంలో శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు గృహ వినియోగానికి సంబంధించి విద్యుత్తు బిల్లులు తీసుకుంటారు. అనంతరం ఎస్.కోట విద్యుత్తు కార్యాలయం వద్ద మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం 4 గంటల వరకు వ్యాపార, పరిశ్రమలకు సంబధించి బిల్లులు స్వీకరిస్తామని జూనియర్ సహాయకులు సీహెచ్ రాము నాయుడు తెలిపారు.

కొత్తవలస, న్యూస్‌టుడే: కొత్తవలస విద్యుత్తు ఉపకేంద్రంలో శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్తు బిల్లులు తీసుకుంటారని ఈపీడీసీఎల్ కొత్తవలస సహాయ ఇంజినీరు బి.రవి చెప్పారు. మండలంలోని దెందేరులో బిల్లులు తీసుకుంటామని జూనియర్ సహాయకులు సతీష్ తెలిపారు.

కొత్త దుకాణాలొస్తాయ్

(మొదటి పేజీ తరువాయి) కేటాయించాలి. ప్రజలు రావాల్సి ఉంటే కార్డులు తక్కువైనా అక్కడ కొత్త దుకాణానికి అవకాశం కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉంటుంది. ఒక చౌకధరల దుకాణానికి గ్రామీణ ప్రాంతాల్లోనైతే 400 నుంచి 450 వరకూ, పురపాలికలు, మండల కేంద్రాల్లో 500 నుంచి 550 వరకూ, కార్పొరేషన్లలోనైతే 600 నుంచి 650 వరకూ కార్డులకు రేషన్ సరకులు పంపిణీ చేయొచ్చు. కాని జిల్లాలో మొత్తం సుమారు 1,400 రేషన్ దుకాణాలుండగా వాటిలో 628 దుకాణాల్లో 500 కార్డులకు పైగా ఉన్నాయి. వాటిలో చాలాచోట్ల ఒకే దుకాణంలో 700 నుంచి 1,000 కార్డుల వరకూ సరకులిస్తున్నవీ ఉన్నాయి. ఎన్నికార్డులున్నా ప్రతీ నెలా 15వ తేదీలోపు పంపిణీ చేయకపోతే తరువాత అవకాశముండదు. ఈ కారణంగా అనేకమంది రేషన్‌కు దూరమవుతున్నారు. అందుకే సమస్యలున్న ప్రాంతాల్లో రేషన్‌దుకాణాల్ని విభజించి ప్రజలకు అనువైన ప్రాంతాల్లో కొత్తవి అవకాశం కల్పించే యోచనలో పౌరసరఫరాల శాఖ అధికారులున్నారు. క్షేత్రస్థాయి పరిస్థితుల్ని బట్టి తహసీల్దార్లను ప్రతిపాదనలు పంపించమని కోరగా నెల్లిమర్ల, బొండపల్లి, చీపురుపల్లి, పూసపాటిరేగ, గుర్ల, సీతానగరం, గజపతినగరం, మెరకముడిదాం, దత్తిరాజేరు, జామి, పార్వతీపురం మండలాల నుంచి మొత్తంగా 18 దుకాణాలకు మాత్రమే వచ్చాయి. ఇంకా జిల్లాలో మరిన్ని దుకాణాల ఏర్పాటుకు అవకాశముందని పౌరసరఫరాలశాఖకు చెందిన కొందరు ఉద్యోగులే చెబుతున్నారు. చాలాచోట్ల ప్రజల నుంచి డిమాండ్ ఉన్నా స్థానిక తహసీల్దార్లు, పౌరసరఫరాల శాఖాధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలూ ఉన్నాయి. మరోవైపు డీలర్లేమో ఇప్పటికే కిరోసిన్, పంచదార సరఫరా లేక దుకాణాలు కేవలం బియ్యం సరఫరా కేంద్రాలుగా మారిపోయాయని, ఈ పరిస్థితుల్లో ప్రస్తుతమున్న దుకాణాల్ని విభజించేస్తే వచ్చే కమీషన్ సరిపోదంటున్నారు. త్వరలోనే ఆహార సలహా సంఘం ముందు ఇప్పటివరకూ వచ్చిన ప్రతిపాదనలు ఉంచి అక్కడ ఆమోదం పొందగానే రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం నోటిఫికేషన్ విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. అనంతరం రాత పరీక్ష(80 మార్కులకు), మౌఖిక పరీక్ష(20 మార్కులకు) నిర్వహించి విజేతలకు దుకాణాల్ని అప్పగిస్తారు. అయితే ఒక్కో దుకాణంలోను 700 నుంచి 1,000 కార్డుల వరకూ ఉన్న దుకాణాలపై జిల్లా ఉన్నతాధికారుల నుంచి స్పష్టత రావాల్సి ఉంది.

జిల్లాలో ఇదీ పరిస్థితి

☛ సీతానగరం మండలం లక్ష్మీపురం గ్రామంలో రేషన్ దుకాణముంది. సువర్ణముఖి నదికి అవతలవైపున్న ఏగోటివలస గ్రామస్థులకూ రేషన్ కోసం లక్ష్మీపురం రావాల్సిందే.. దీంతో దాదాపు 12 కి.మీ. ప్రయాణించి కాజీపేట మీదుగా సీతానగరం వచ్చి అక్కడి నుంచి లక్ష్మీపురం వెళ్లి రేషన్ తీసుకుంటున్నారు. మరికొందరైతే సువర్ణముఖి ఆక్విడెక్ట్ మీదుగా వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారు. అలాగైనా దాదాపు 3 కి.మీ. ప్రయాణించాల్సిందే.. దీంతో కార్డుదారులు సరకులు తెచ్చుకోవడానికి ప్రతీ నెలా తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుంది.

☛ గజపతినగరం మండలం కొనిసలో రేషన్‌దుకాణానికి 5 కి.మీ. మేర ప్రయాణించి మర్రివలస గ్రామస్థులు రావాల్సి వస్తుంది. అయితే మార్గమధ్యంలో దాదాపు రెండుచోట్ల చంపావతి నదిని దాటాల్సి రావడం పైగా అక్కడ వంతెన లేకపోవడంతో నదిలోంచే వెళ్లాల్సి ఉండడంతో ప్రజలకు ప్రతీ నెలా చుక్కలు కనిపిస్తున్నాయి. పైగా వర్షాకాలంలో వెళ్లడానికి దారిలేక అనేక సందర్భాల్లో రేషన్ సరకులు వదిలేసుకోవాల్సి వస్తుంది.

☛ నెల్లిమర్ల మండలం పతివాడ రేషన్‌దుకాణంలో 1,012 కార్డులున్నాయి. అలాగే అదే మండలం జరజాపుపేటలోని మరో దుకాణంలో 1,038 మంది కార్డుదారులున్నారు. ప్రతీ నెలా ఆయా దుకాణాల్లో రేషన్ సరకుల కోసం బారులు తీరాల్సిన పరిస్థితులు తలెత్తుతున్నాయి. కొన్ని సందర్భాల్లోనైతే ఖాళీ లేక వెనక్కి వెళ్లిపోతున్న పరిస్థితులు ఎదురవుతున్నాయి.

☛ గుర్ల మండలం సదానందపురం నుంచి నాగళ్లవలస దుకాణానికి రావాలంటే నేరుగా రహదారి సౌకర్యం లేదు. అందుకే దాదాపు ఆరు కిలోమీటర్లు ప్రయాణించి గరివిడి మండలం తొండ్రంగి వెళ్లి అక్కడి నుంచి నాగళ్లవలస వస్తున్నారు.

ప్రజలు కోరితే విభజిస్తాం..

ఇప్పటివరకూ 18 దుకాణాల విభజనకు కసరత్తు చేస్తున్నాం. ఆ ప్రతిపాదనల్ని ఆహార సలహా సంఘం ముందుంచి ఆమోదం తరువాత నోటిఫికేషన్ విడుదల చేస్తాం. జిల్లాలో 700 నుంచి 1,000 వరకూ కార్డులున్న దుకాణాలున్నా ఎందుకనో ప్రజల నుంచి మాకు డిమాండ్ లేదు. ఎక్కడైనా తమకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రజల నుంచి అర్జీలొస్తే తప్పకుండా అక్కడ కొత్తవాటికి ప్రతిపాదిస్తాం.

-- జె.శాంతకుమారి, జిల్లా పౌరసరఫరాల అధికారిణి

నేను చాలా పెద్ద తప్పు చేశాను

కన్న కుమారుడికి వాతలు పెట్టిన ఘటనలో వాపోతున్న తల్లి

విజయనగరం రింగురోడ్డు, న్యూస్‌టుడే: భర్త ఆదరణ ఎలాగూ లేదు.. కనీసం పిల్లలైన తన మాట వింటారని...తనతోనే గడుపుతారనే ఆశతో బతుకుతున్నాను. తన ముందే తన భర్త మరొక మహిళతో తిరుగుతున్నాడు.. తండ్రి చెడ్డ వాడని తెలిసినా పిల్లలు ఆయన వైపు ఆకర్షితులు కావడం తట్టుకోలేకపోయాను... ఏ తల్లి చేయని తప్పు చేశాను...అందుకు ఏ శిక్ష వేసినా అనుభవిస్తాను... కన్న బిడ్డల పట్ల రాక్షసిగా మారిన తనకు ఏ శిక్ష వేసినా సరిపోదని... తన బిడ్డలను చంపుకోవాలనే దుర్మార్గరాలిని మాత్రం కానే కాదు..క్షణికావేశంలో తాను చేసిన తప్పు సభ్యసమాజంలో తలెత్తుకోకుండా చేసిందని ఆ మాతృమూర్తి రెండు చేతులు జోడించి..ఏడుస్తూ విలపించిన తీరు జిల్లా కేంద్రంలో గురువారం చోటు చేసుకుంది. విచారణ అధికారులను సైతం కదిలించిన ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని బుంగవీధిలో నివాసం ఉంటున్న డి.సీతకు, పురపాలక సంఘంలో కాంట్రాక్టు విభాగంలో పనిచేస్తున్న మురళికి వివాహమైంది. వీరికి ఇద్దరు పిల్లలు. వీరిలో పెద్ద కుమారుడు గణపతి ప్రస్తుతం 9వ తరగతి చదువుతున్నాడు. కుటుంబ కలహాలతో మురళి, సీత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ప్రస్తుతం కేసు విచారణ దశలో ఉంది. పిల్లలిద్దరూ సీత వద్ద ఉంటున్నారు. ఆమె కూలి పనిచేసుకుంటూ పిల్లలను పోషిస్తోంది. అయితే భర్త మురళి తన కళ్ల ముందే మరొక మహిళతో తిరగడమేగాకుండా, తన వద్ద ఉంటున్న పిల్లలను సైతం తనవైపు తిప్పుకున్నాడని, అందులో పెద్ద కుమారుడు గణపతి తల్లి లేని సమయంలో తండ్రి వద్దకు వెళ్లి వస్తున్నాడని ఆమెకు తెలుసు. సీతకు ఆ విషయం తెలియడంతో చాలాసార్లు మందలించింది. అయినా వినిపించుకోకపోవడంతో ఈ నెల 7న రాత్రి మంచానికి కట్టి చేతులు, బుగ్గ మీద ఎర్రటి అట్ల కాడతో కాల్చింది. నెమ్మదిగా గణపతి తప్పించుకొని పోలీసులను ఆశ్రయించడంతో విషయం వెలుగులోకి వచ్చింది.



తప్పు చేశానని రోదిస్తూ అధికారులకు వివరిస్తున్న సీత

స్త్రీ.శిశు సంక్షేమ శాఖ విచారణ: కర్కశం తల్లిగా మారిన ఘటనపై కలెక్టర్ వివేక్ యాదవ్ విచారణ జరిపి తగు చర్యలు తీసుకొని నివేదిక సమర్పించాలని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ పథక సంచాలకులు ఏతు రాబర్ట్సును ఆదేశించారు. గురువారం రాబర్ట్స్, విజయనగరం అర్బన్ ప్రాజెక్టు సీడీపీఓ ఎం. శ్రీదేవి, బాలల సంరక్షణ విభాగం ప్రబంధకురాలు బీహెచ్ లక్ష్మి బాలుడు ఉంటున్న ఇంటికి వెళ్లి విచారణ జరిపారు. ఈ సందర్భంగా బాలుడు తల్లి సీతను పీడీ రాబర్ట్స్ విచారించారు. ఆ సమయంలో తాను చేసిన తప్పు క్షమించరానిదని, ఆవేశంలో చేశాను తప్పు..పిల్లలపై ప్రేమ లేక కాదని, భర్త దూరమైనా..పిల్లలు దగ్గరే ఉండాలన్న ఆశతో బతుకుతున్నానని చెప్పుకొచ్చింది. ఆమె మాటలపై స్పందించిన పీడీ రాబర్ట్స్ పిల్లలను చంపుకొంటే తిరిగి వస్తారా..?, నీ దాంపత్య జీవితానికి సంబంధించిన సమస్య న్యాయస్థానంలో ఉంది కదా...ప్రేమగా చూడాల్సిన పిల్లల పట్ల అంత కర్కశంగా ప్రవర్తిస్తే ఏమవుతారని గట్టిగా మందలించారు. మీ కోపతాపాలు పిల్లలపై చూపించడం సరికాదని, ఇటువంటి అనాలోచిత ఘటనల వల్ల వాళ్లు పెద్దవారైతే మరింత కర్కశంగా రాటుదేలుతారని హెచ్చరించారు.

బాలుడు సంరక్షణకు ఆదేశాలు: ఈ ఘటనలో గాయపడిన బాలుడు గణపతికి మెరుగైన వైద్యం అందిస్తూ గంట్యాడ ఎస్సీ వసతి గృహంలో ఉంచి విద్యాబుద్ధులు నేర్పించాలని సంబంధిత శాఖ అధికారులను ఆయన ఆదేశించారు. బాలుడు సంరక్షణ విషయంలో అప్రమత్తంగా ఉండాలని, గణపతిని చూసేందుకు తల్లి గాని, తండ్రి గాని వసతి గృహానికి వస్తే జాగ్రత్తగా గమనించాలని సూచించారు. భార్య భర్తలైన సీత-మురళి సమస్యపై తగు చర్యలు నిమిత్తం ఉన్నతాధికారులకు నివేదిక అందజేయనున్నట్లు ఆయన 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

బహిర్గతమైన అక్రమాలు

❋ ఆకస్మికంగా ఇసుక రేవులను తనిఖీ చేసిన జేసీ ❋ లోగిశ వీఆర్వో సస్పెన్షన్‌కు ఆదేశం



సూర్యనారాయణపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న సంయుక్త కలెక్టర్ లక్ష్మీశ

లోగిశ (గజపతినగరం), న్యూస్‌టుడే: గజపతినగరం మండలంలో గల ఇసుక రేవులను సంయుక్త కలెక్టర్ ఆకస్మికంగా గురువారం సాయంత్రం తనిఖీ చేయగా పలు అక్రమాలు బహిర్గతమయ్యాయి. అనుమతుల మాటున ట్రాక్టర్ల యజమానులు చేస్తున్న అక్రమాలు బయటపడ్డాయి. నిబంధనలకు విరుద్ధంగా తీసుకువెళుతున్న ట్రాక్టర్లను పట్టుకున్నారు. లోగిశ వీఆర్వో పి.వి.సూర్యనారాయణ ట్రాక్టర్ల అనుమతులు వెనుక భాగంలో సంతకాలు చేయనందుకు ఆయన బాధ్యతారాహిత్యాన్ని గుర్తించి వెంటనే సస్పెండ్ చేయాలని తహసీల్దార్ బి.శేషగిరిరావును ఆదేశించారు. అనుమతులు ఉన్నప్పటికి వీఆర్వో సంతకాలు చేయించుకుండా ఇసుకను తరలిస్తున్నందుకు గాను ఆరు ట్రాక్టర్లను సీజ్‌చేసి కేసులు నమోదు చేయాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. లోగిశ నుంచి అధికంగా ఇసుక అక్రమంగా తరలుతున్నట్లు జేసీకి సమాచారం ఉండడంతో ఆయన రంగంలోకి దిగారు. ఆకస్మికంగా తనిఖీలు చేయడంతో వీఆర్వో పనితీరు బహిర్గతమయ్యిందని, ఇసుక తరలింపునకు సంబంధించి రెండు రేవుల్లో ఇద్దరు వీఆర్వోలను శుక్రవారం నుంచి నియమించాలని, వారి సంతకాలతో మాత్రమే ఇసుకను అనుమతులు ఉన్న పనులకు పంపించాలని తెలిపారు. ఎం.గుమడాం రీచ్‌లో లింగాలవలస వంతెన సమీపంలో తవ్వకాలు జరుగుతుండడాన్ని గమనించి వంతెన వద్ద తవ్వకాలు జరపకుండా చూడాలని ఆదేశించారు. ఇసుక ట్రాక్టర్ల డ్రైవర్ల వద్ద అనుమతి పత్రాలు ఉన్నప్పటికి వారు వీఆర్వో సంతకాలు తప్పక చేయించుకోవాలని, లేని ట్రాక్టర్ల యజమానులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గజపతినగరం తహసీల్దార్ బి.శేషగిరిరావు, ఆర్ఐ సంజీవ్‌కుమార్, సర్వేయర్ వెంకటపతిరాజు ఉన్నారు.

ఆ ఆరు ...ఇచ్చే వారు లేరు!

(మొదటి పేజీ తరువాయి) కేటాయించాలి. అయితే.. అంత మొత్తంలో శాఖలు కేటాయించడంలేదు.

★ ఉపప్రణాళిక చట్టం ప్రకారం ఈనిధులు 40 శాతం గిరిజన జనాభా ఉన్న ప్రాంతాల్లో వినియోగించాలి. గిరిజనుల కోసం కేటాయించామని చెప్పుకుంటే చట్టం అంగీకరించదు. ★ ప్రభుత్వశాఖలు తమ ఏయే పథకాలను అమలుచేస్తున్నాయో.. ఆయా పథకాలు వారీగా ఉపప్రణాళికకు నిధులు కేటాయించి అమలుచేయాలి. ★ ఉపప్రణాళిక నిధులు సక్రమంగా కేటాయించడం లేదనే కారణంగా ప్రభుత్వం నాబ్‌కామ్ అనే సంస్థ ద్వారా ఉపప్రణాళిక నిధులు కేటాయింపు వినియోగం అనే అంశాలను పరిశీలిస్తుంది. ★ ప్రధానశాఖలు కేటాయింపు, మౌలికసదుపాయాలు కల్పన, అభివృద్ధి, తదితర ఐదు అంశాలపై ఈసంస్థ ప్రతినిధులు ఉపప్రణాళిక నిధులు కేటాయింపుపై పరిశీలన చేస్తున్నారు.

ఇప్పటివరకు కేటాయింపులు ఇలా ఉన్నాయి

★ జిల్లా పరిషత్తు సాధారణ నిధులు ఏడాదికి రూ.538.19లక్షలు కాగా ఇందులో టీఎస్‌పీ కింద రూ.12.20లక్షలు గిరిజనప్రాంతంలో ఖర్చుచేయాలి. అయితే.. 2016-17 ఆర్థికసంవత్సరంలో 4.03శాతం మాత్రమే ఖర్చుచేసినట్లు చూపిస్తున్నారు. ★ జిల్లా పరిషత్తు అమలుచేసే పథకాలు వారీగా కేటాయింపులు ఉపప్రణాళికకు చూపడం లేదు. ★ వ్యవసాయశాఖ ఏటా వివిధ పథకాలు కింద రూ.22కోట్లుకు పైగా మొత్తం ఖర్చుచేస్తోంది. అయితే కొన్ని పథకాల చట్టానికి లోబడి కేటాయింపులు ఉండడంలేదు. 2014-15లో సేంద్రీయ విలేజ్ పథకం, పొలంబడి, గోగునార అభివృద్ధి, పత్తి, చంద్రన్న రైతుక్షేత్రాలు, సేంద్రీయ ఎరువులు వాడకం వంటి అంశాలలో నాలుగుశాతం కంటే తక్కువ నిధులు ఉపప్రణాళిక చట్టం పరిధిలో కేటాయించారు. ★ 2015-16, 2016-17 సంవత్సరాల్లో కూడా ఉపప్రణాళిక కేటాయింపులు తక్కువగానే ఉన్నాయి. ★ కొన్ని శాఖలు తమకు టీఎస్‌పీ నిధులు ఏవీ ఇవ్వలేదని చెబుతున్నాయి. అయితే ఈవాదన సరికాదని అధికారులు స్పష్టం చేస్తున్నారు.

స్పష్టమైన అవగాహన లేకే..

ఇటీవల కలెక్టరు వివేక్‌యాదవ్ ఉపప్రణాళిక నిధులు కేటాయింపుపై జిల్లా స్థాయి అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. అధికారులు ఎవరూ పూర్తిస్థాయి సమాచారం తీసుకురాలేదు. కొందరు శాఖాధిపతులు కార్యాలయంలో రూపొందించిన కాగితాలను చూడకుండానే కలెక్టరు ఎదుట పెట్టేశారు. నివేదికల్లో అంకెలు స్పష్టత లేకపోవడం కేటాయింపు, వ్యయం, శాతాలు పరిశీలిస్తే.. అంకెలు సంతృప్తికరంగా లేకపోవడం వంటివి కలెక్టరుకు కొంత అసహనానికి గురిచేశాయి. నాబ్‌కామ్ సంస్థ ప్రతినిధులు ప్రభుత్వశాఖలకు ఉపప్రణాళికపై నివేదికలు కోరుతున్నా, శాఖలు స్పందించడంలేదని ఐటీడీఏ పీవో లక్ష్మీశ కలెక్టరు దృష్టికి తీసుకువచ్చారు. దీంతో నాబ్‌కామ్ సంస్థ ప్రతినిధులతో ఈనెల చివరవారంలో కలెక్టరు పార్వతీపురంలో నిర్వహించే వినతుల స్వీకరణ సమయంలో అందరు జిల్లా అధికారులకు ఉపప్రణాళికపై అవగాహన కల్పించేందుకు సమావేశాన్ని నిర్వహించనున్నట్లు కలెక్టరు ప్రకటించారు.

అందువల్లే ఇబ్బందులు

టీఎస్‌పీ చట్టం అమలులో శాఖాధిపతులకు స్పష్టమైన అవగాహన లేకపోవడం వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఏపీవో వి.ఎస్.ప్రభాకరరావు అన్నారు. ఉపప్రణాళిక చట్టం పరిధిలో శాఖలకు కేటాయించిన నిధులు, పథకాలు వారీగా ఆరుశాతం మొత్తాన్ని వినియోగించేలా కేటాయించాలని అన్నారు. ఈప్రక్రియ ఇక్కడ గాడి తప్పిందన్నారు. దీన్ని సరిచేసేందుకు కలెక్టరు సమావేశాన్ని నిర్వహించేందుకు నిర్ణయించినట్లు ఆయన తెలిపారు.

అసంపూర్తి భవనాలకు అదనపు రుసుము

గజపతినగరం, న్యూస్‌టుడే: భవనాలు, ఇళ్లకు సంబంధించిన రిజిస్ట్రేషన్లలో అసంపూర్తిగా ఉన్న భవనాలకు మాత్రమే జీఎస్‌టీ విధానంలో అదనంగా 1.25 శాతం రుసుము చెల్లించాల్సి ఉంటుందని స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖ ఉప ఇన్‌స్పెక్టర్ జనరల్ ఎ.నాగలక్ష్మి అన్నారు. గురువారం గజపతినగరం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జీఎస్‌టీ విధానంపై భవనాల రిజిస్ట్రేషన్లకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు లేవని, భవనాలు పూర్తయినట్లు స్థానిక సంస్థల నుంచి ధ్రువపత్రాలు తీసుకోవడం, భవనం అధీనంలో ఉన్నట్లు పత్రాలను చూపితే జీఎస్‌టీ విధానంలో అదనపు రుసుము చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. అసంపూర్తి భవనాలకు మాత్రమే జీఎస్‌టీ రుసుము వర్తిస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడైనా ఆస్తులను రిజిస్ట్రేషన్ చేసుకునే సౌకర్యాన్ని విజయనగరం జిల్లాలో 10 శాతం మంది మాత్రమే వినియోగించుకుంటున్నారని, ఇంకా అవగాహన పొందాల్సి ఉందన్నారు. భోగాపురం కార్యాలయానికి కొత్తగా భవనం మంజూరైందని, రెండు జిల్లాలో 8 కార్యాలయాలకు కొత్త భవనాల అవసరం ఉన్నందున ప్రభుత్వానికి నివేదికలు పంపించినట్లు తెలిపారు. జిల్లాలో ఉన్న సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో 16 పోస్టులు కొరతగా ఉందని, వీటి భర్తీకి కలెక్టరుకు ప్రతిపాదనలు పంపించామన్నారు. ఈ కార్యక్రమంలో గజపతినగరం సబ్‌రిజిస్ట్రార్ జగదీశ్వరరావు పాల్గొన్నారు.



గజపతినగరం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో దస్త్రాలను పరిశీలిస్తున్న నాగలక్ష్మి

మురిపించడమే... కురుపించడమేమీ లేదు!

అన్నదాతలను వర్షాభావం నుంచి రక్షించేందుకు.. పంటకు నీటిని అందించేదుకు.. చేనుపై సిరుల జల్లు కురిపించేందుకు ప్రభుత్వం జలఫిరంగులను అందుబాటులోకి తెచ్చింది. గత ఏడాది ఎండల తీవ్రతకు పంటలు పాడవుతున్న తరుణంలో వీటిని అందుబాటులోకి తెచ్చారు. ప్రతి ఏడీఏ కార్యాలయ పరిధిలో ఆరు నుంచి ఏడు జలఫిరంగులను రైతుల అవసరాలకు ఉంచారు. ప్రస్తుతం జిల్లాలో 62 అందుబాటులో ఉన్నా అవేవీ 'పేలడంలేదు'. పంటలపై జల్లులు కురిపించడమూ లేదు.

న్యూస్‌టుడే పరిశీలన


పూసపాటిరేగ మండల వ్యవసాయాధికారి కార్యాలయంలో జలఫిరంగి

- కార్యాలయాల్లో మూలనపడి ఉన్న జలఫిరంగులు
- రైతులకు ఉపయోగపడని వైనం
- వాటికి బదులుగా ఆయిల్ ఇంజిన్లనే ఆశ్రయిస్తున్న అన్నదాతలు

– న్యూస్‌టుడే, గజపతినగరం, బృందం

జిల్లాలో వరినారు మడులు ఎండిపోతున్నప్పటికీ జలఫిరంగులు రైతులకు పనికిరావడంలేదు. వ్యవసాయాధికారుల కార్యాలయాల్లో మూలుగుతున్నా వాటిని రైతులు ఉపయోగించలేదు. ఫిరంగులు వర్షపు జల్లుల మాదిరిగా నీటిని అందించే అవకాశం ఉంది. దూర ప్రాంతాల్లో ఉన్న నీటిని పైపుల ద్వారా తోడి పొలంలో ఫిరంగిని ఏర్పాటు చేసి తడిపేందుకు అవకాశం ఉంది. వరి నారుమడులకు దగ్గర్లో నీరు లేకపోవడంతో రైతులు వీటిని వినియోగించడంలేదు. జిల్లాలో వరిపైరు మాత్రమే రైతులు అధికంగా సాగు చేస్తున్నందున, ఇవి వరి పైరుకు వినియోగపడేలా చేయాల్సి ఉన్నా అధికారులు అలా చేయలేదు. జిల్లాలో ప్రస్తుతం 1.18 లక్షల హెక్టార్లలో వరి పంట వేయాల్సి ఉండగా, ప్రస్తుతం 20 వేల హెక్టార్లలో మాత్రమే నాట్లు వేశారు. మిగిలిన పొలాల్లో వరినారు ఎండిపోతుంది.

మెట్టపంటలకు అక్కరకు రానివైనం..

మెట్ట, ఆరుతడి పంటలకు జలఫిరంగి ఉపయోగపడుతుందని అధికారులు చెప్పినప్పటికీ రైతులు వినియోగించడం లేదు. జిల్లాలో 60 వేల హెక్టార్లలో మెట్ట పంటలు వేయాల్సి ఉన్నప్పటికీ, వర్షాభావం వల్ల పంటలను సగం విస్తీర్ణంలో వేయలేదు. దీంతో వాటిని వినియోగించేందకు ముందుకురాలేదు. అధికారులు మాత్రం రైతులకు ప్రాధాన్యతను బట్టి, ఆయిల్ ఇంజిన్, పైపులు, ఫిరంగి విడివిడిగా అందిస్తారు. పూర్తిగా వినియోగించకుండా ఉన్నవే అధికంగా ఉన్నాయి.


తెర్లాంలో గది దాటని జలఫిరంగి పైపులు

ఆరుతడి పంటలకు మాత్రమే ఉపయోగం..

గత ఏడాది మెట్ట పంటలు ఎండిపోతున్నాయనే ప్రత్యేక పరిస్థితుల్లో 62 జలఫిరంగులను తీసుకువచ్చాం. వాటిని జిల్లావ్యాప్తంగా అన్ని మండలాలకు సరఫరా చేశాం. కొన్నింటిని వినియోగిస్తున్నారు. మరికొన్ని వినియోగించడం లేదు. వరిపంటకు ఉపయోగం లేనందున రైతులు వినియోగించలేదు. రైతులు ఆరుతడి పంటలను కాపాడుకునేందుకు అందుబాటులో ఉంటాయి.

- లీలావతి, వ్యవసాయశాఖ సంయుక్త సంచాలకులు

జిల్లాలో ఇదీ పరిస్థితి..

- గజపతినగరం మండలానికి అందించిన జలఫిరంగి కేవలం ఆయిల్ ఇంజిను మాత్రం శ్రీరంగరాజపురం రైతు వద్ద ఉంది. న జలఫిరంగులు రెండూ కార్యాలయంలోనే పడి ఉన్నాయి. ఆయిల్ ఇంజిన్, ఫిరంగులను ఎవరూ వినియోగించుకోలేదు. అప్పుడప్పుడు రైతులు పైపులు తీసుకెళ్తున్నారు.
- తెర్లాం మండలానికి రెండు జలఫిరంగులు అందించగా ఒకటి వెలగవలస గ్రామానికి చెందిన రైతు మొక్కజొన్న పంటకు వినియోగిస్తుండగా, మరొకటి వ్యవసాయాధికారి కార్యాలయంలో ఉంది.
- బొండపల్లి మండలానికి కేటాయించిన రెండు జలఫిరంగులు కార్యాలయంలోనే ఉన్నాయి. వాటిని వినియోగించేందుకు రైతులు ముందుకురావడంలేదు. రైతులకు ఇవి ఉన్నాయనే విషయం తెలియని పరిస్థితి ఉంది.
- ఎస్.కోట వ్యవసాయ ఉపవిభాగంలో లక్కవరపుకోట, కాసాపేట, వీలుపర్తి, బాణాది గ్రామాల్లో ఉద్యానపంటలకు వీటిని వినియోగిస్తున్నారు. వరి పంటకు వినియోగించడంలేదు.
- గంట్యాడ మండలంలో వీటిని వినియోగించకుండా, కేవలం ఆయిల్ ఇంజిన్లపైనే ఆధారపడుతున్నారు.
- పూసపాటిరేగ మండలానికి ఒకటి అందించినప్పటికీ, మండలంలో మొక్కజొన్న, ఇతర మెట్ట పంటలు అధికంగా ఉన్నా రైతులు వినియోగించకపోవడంతో కార్యాలయంలో మూలన పడిఉంది.
- సాలూరు ఉపవిభాగంలో నాలుగు ఫిరంగులు ఉన్నప్పటికీ రామభద్రపురం మండంలో ఒకరు ఆయిల్ ఇంజిన్ మాత్రమే వినియోగిస్తున్నారు.
- మక్కువ మండలానికి ఒకటి కేటాయించగా దాన్ని ఒక రైతు వినియోగిస్తుండగా, మొక్కజొన్న పంటకు అవసరంకావడంతో మరో రెయిన్‌గన్‌ను వేరే ప్రాంతం నుంచి తీసుకువచ్చి ఇచ్చారు.
- గరివిడి మండలానికి కేటాయించిన రెండు జలఫిరంగులు వినియోగించడం లేదు. చీపురుపల్లి, మెరకముడిదాం మండలాల్లో ఇదే పరిస్థితి ఉంది.


దత్తిరాజేరు వ్యవసాయాధికారి కార్యాలయంలో ఆయిల్ ఇంజిన్

వినియోగించనందుకు కారణాలు ఇవీ..

జిల్లాలో రైతులు ప్రభుత్వం అందించిన జలఫిరంగులను వినియోగించనందుకు ఎలాంటి ఆర్థిక ప్రయోజనం లేకపోవడమే, వ్యవసాయాధికారి కార్యాలయం నుంచి రైతు ఇంజిన్, పైపులు, జలఫిరంగులను సొంత లేదా అద్దె వాహనంపై తీసుకువెళ్లి తిరిగి తీసుకువచ్చేందుకు రవాణా ఛార్జీలు భరించాల్సి ఉంటుంది. వరికి పనికి రాకపోవడం, ఆరుతడి మెట్ట పంటలు రైతులు వేయకపోవడమూ వీటిని వినియయోగించకపోవడానికి కారణాలే. రవాణా ఖర్చులు పెట్టే నిధులతో స్థానికంగా ఉన్న ఆయిల్ ఇంజిన్లు, రైతుల వద్ద ఉన్న పైపులకు అద్దెలు చెల్లించి వినియోగించుకుంటున్నారు. ఆరు నెలలుగా వర్షాలు కురవకపోయినా, చెరువుల్లో నీరు లేకపోయినా అన్నదాతలు వీటిని వినియోగించడం లేదు.

రక్తనిధి ప్రారంభం

విజయనగరం రింగురోడ్డు, న్యూస్‌టుడే: పట్టణంలోని గుమ్చి దరిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్‌వీఎస్ బ్లడ్ బ్యాంకును ఎస్పీ జి.పాలరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చక్కటి సదుపాయాలతో కూడిన బ్లడ్ బ్యాంకు జిల్లా వాసులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర శాఖ పూర్వ అధ్యక్షులు డాక్టర్ వీఎస్ ప్రసాద్ మాట్లాడుతూ రక్తదానం సామాజిక బాధ్యతగా భావించి ప్రతి ఒక్కరూ చేయడం ద్వారా సాటివారికి సహాయపడినట్లుగా ఉంటుందన్నారు. ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ రాష్ట్ర వైస్ ఛైర్మన్ డాక్టర్ డాక్టర్ జేసీనాయుడు మాట్లాడుతూ ఆధునిక వైద్య వసతులతో కూడిన బ్లడ్ బ్యాంకును అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఔషధ నియంత్రణ శాఖ అధికారిణి ఏటీవీ రమాదేవి, జిల్లా ఎయిడ్స్ అండ్ లెప్రసీ నిర్మూలన అధికారి డాక్టర్ జె.రవికుమార్, నీడ్స్ సొసైటీ అధ్యక్షులు జి.శ్రీధర్, డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు, డాక్టర్ డీవీ శ్రీకాంత్, డాక్టర్ ఎ.శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు.


బ్లడ్ బ్యాంకును ప్రారంభిస్తున్న ఎస్పీ పాలరాజు

తెదేపా పాలనలోనే మహిళలకు ఆత్మగౌరవం

విజయనగరం గ్రామీణం, న్యూస్‌టుడే: తెదేపా ప్రభుత్వం పాలనలోనే మహిళలకు ఆత్మగౌరవం..పూర్తి భద్రత లభిస్తుందని ఎమ్మెల్యే మీసాల గీత ప్రకటించారు. గురువారం విజయనగరం మండలం దుప్పాడలో జరిగిన ఉత్తరాంధ్రా తెదేపా కార్యకర్తల శిబిరంలో ఆమె మాట్లాడారు. చంద్రబాబు పాలనలో మహిళలందరూ ధైర్యంగా శాంతియుతమైన జీవితరం గడపవచ్చని చెప్పారు. శిక్షణ తరగతుల ఉత్తరాంధ్రా కన్వీనర్ కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను తెదేపా కార్యకర్తలు గట్టిగా తిప్పికొట్టాలని చెప్పారు. కార్యకర్తలకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్‌బాబు అండగా ఉన్నారని, ఏ ఒక్కరు అధైర్యపడకుండా ముందడగు వేయాలని కోరారు. గ్రామాల్లో ప్రతి ఇంటిపై తెదేపా జెండా ఎగరవేయాలని ఆయన కోరారు. కార్యక్రమానికి ముందు తెదేపా జెండాను గీత ఆవిష్కరించారు. నాయకులు శ్రీధర్, సమన్వయకర్త నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


పాల్గొన్న ఎమ్మెల్యే గీత

విమానాశ్రయం భూసేకరణపై చర్చలు


విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: భోగాపురం విమానాశ్రయం భూసేకరణ జోరుగా సాగుతోంది. గురువారం సాయంత్రం కేఆర్‌సీసీ ఉప కలెక్టర్ కార్యాలయంలో భోగాపురం మండలంలోని గూడెపువలస గ్రామస్థులతో రెవెన్యూ అధికారులు చర్చలు నిర్వహించారు. ఉప కలెక్టర్ శ్రీలత చర్చల్లో పాల్గొన్నారు. రైతులు భూములిచ్చేందుకు సమ్మతం తెలిపారు.


కేఆర్‌సీసీ ఉపకలెక్టర్ కార్యాలయం వద్ద గూడెపువలస గ్రామస్థులు

రైతులు ఏ పంట పండిస్తున్నారు..ఎంత విస్తీర్ణంలో సాగు జరుగుతుంది..దిగుబడి ఏమేరకు ఉంటుందో అన్న గణాంకాలు తెలుసుకోవడానికి ఇప్పటి వరకు అనుసరిస్తున్న సంప్రదాయ విధానాలకు వ్యవసాయ శాఖ చెల్లుచీటీ రాస్తుంది. ఇలాంటి వివరాలన్నీ పక్కా గణాంకాలతో అంతర్జాలంలో ఉంచేలా ఈ-పంట నమోదు కార్యక్రమం చేపట్టింది. గతేడాది మండల వ్యవసాయ విస్తరణాధికారులు, ఎంపీఈవోల సాయంతో ఈ కార్యక్రమం చేపట్టినా తగినంత సిబ్బంది లేని కారణంగా సకాలంలో పూర్తి చేయలేకపోయారు. ఈసారి అలాంటి పరిస్థితి లేకుండా చూడాలని డ్వాక్రా సంఘాల మహిళలకు బాధ్యతలు అప్పగించారు. వీరితో పాటు ఏఈవోలు, ఎంపీఈవోలు కూడా భాగస్వాములు కావడంతో ప్రస్తుతం పంట నమోదు జిల్లాలో చురుగ్గా సాగుతుంది.

ఒకే ఒక క్లిక్...

అన్నీ పంట పాలాలే...



- ఈ-పంట నమోదులో డ్వాక్రా మహిళలు
- ఇంత వరకు 40వేల హెక్టార్ల నమోదు
- వేగవంతానికి వ్యవసాయ శాఖ చర్యలు

రైతులు సాగు చేసిన ఇలాంటి పంట పాలాలన్నీ అంతర్జాలంలో నమోదవుతాయి

న్యూస్‌టుడే, గరివిడి

జిల్లాలో ఈ పంట నమోదుకు అవసరమైన డ్వాక్రా మహిళలను 928 మంది వరకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఎంపిక చేసి వ్యవసాయశాఖకు అప్పగించింది. వీరికి ప్రత్యేకంగా ట్యాబ్‌లు, ఆండ్రాయిడ్ చరవాణులు అందించడంతో వాటితోనే రైతులు సాగు చేసే అన్ని పంటల వివరాలను ఈ-పంట యాప్‌లో సర్వే నెంబర్ల ఆధారంగా అంతర్జాలంలో నమోదు చేస్తున్నారు. వీరంతా తమకు అప్పగించిన గ్రామాలకు వెళ్లి గ్రామం పేరు నమోదు చేయగానే సర్వే నెంబర్లు వస్తాయి. తాము ఉన్న ప్రాంతంలో సర్వే నెంబరును నమోదు చేస్తారు. ఆ సర్వే నెంబర్లో సాగు చేస్తున్న రైతు పేరు, పంట విస్తీర్ణం, ఆధార్ నెంబరు కనిపిస్తాయి. సంబంధిత రైతు చరవాణి నెంబరు, పంట పేరు, విస్తీర్ణం వివరాలు నమోదు చేస్తారు. తాము సర్వే చేసిన పంట పొలంలో ఫొటో తీసి అప్‌లోడ్ చేస్తారు. ఈ వివరాలన్నీ ఆన్‌లైన్‌లో అనుసంధానం చేస్తారు. ఈ విధంగా డ్వాక్రా మహిళలు ఒక ఫోటో అప్‌లోడ్ చేస్తే ఒక్కో దానికి రూ.6 ప్రోత్సాహం ఉంటుంది. ఇంత వరకు జిల్లాలో అన్ని రకాల పంటలు సుమారుగా 54వేల హెక్టార్లలో సాగు జరగగా ఇప్పటికే 40వేల హెక్టార్లను ఈ-పంటలో నమోదు చేశారు. ప్రస్తుత సీజన్‌లో సాగులో ఉన్న వరి, మొక్కజొన్న, చెరకు, పత్తి, వేరుసెనగ వంటి పంటలన్నీ నమోదు చేస్తున్నారు. అధిక శాతం వరిపంటనే నమోదు చేయాల్సి ఉన్నా వర్షాభావం కారణంగా ఈ పంట ఇంకా పూర్తిస్థాయిలో సాగు జరగలేదు. జిల్లాలో వరి సాధారణ సాగు విస్తీర్ణం 1.18 హెక్టార్లు కాగా ఇంత వరకు 10,484 హెక్టార్లలోనే నాట్లు పడ్డాయి

- జిల్లాలో పంట భూముల విస్తీర్ణం **1.92 లక్షలు (హెక్టార్లలో)**
- ఇంత వరకు సాగు విస్తీర్ణం **54 వేలు (హెక్టార్లలో)**
- ఈ-పంట నమోదు చేసిన భూములు **40 వేలు (హెక్టార్లలో)**
- పంట నమోదు చేస్తున్న డ్వాక్రా మహిళలు **928 మంది**
- వ్యవసాయ విస్తరణాధికారులు **163 మంది**

వేగవంతానికి చర్యలు

ఈ-పంట నమోదును మరింత వేగవంతం చేయడానికి చర్యలు చేపడుతున్నాం. డ్వాక్రా మహిళలతో పాటు వ్యవసాయశాఖ సిబ్బంది కూడా పంట నమోదుకు పనిచేస్తుండడంతో చురుగ్గా సాగుతోంది. ఇంత వరకు జిల్లాలో 40వేల హెక్టార్ల వరకు నమోదు జరిగింది. దీని వల్ల పంటల సాగు వివరాలు కచ్చితంగా తెలుస్తాయి. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినపుడు పంట నష్టానికి పరిహారం ఇచ్చేందుకు కచ్చితమైన సమాచారం లభ్యమవుతుంది.

- లీలావతి, సంయుక్త సంచాకులు, వ్యవసాయ శాఖ

సాంకేతిక పరిజ్ఞానంతో పంట రక్షణ

పంటల నమోదుకు అందుబాటులోకి తెచ్చిన ఈ-అగ్రికల్చర్ యాప్‌లో రైతులు విత్తనం వేసింది మొదలు పంట వివరాలన్నీ ఉపగ్రహానికి అనుసంధానం చేస్తారు. దీంతో ఆయా ప్రాంతాల్లో వాతావరణ పరిస్థితులను అంచనా వేసి పంట రక్షణకు ముందస్తుగా ఎలాంటి చర్యలు తీసుకోవాలో రైతులను అప్రమత్తం చేస్తారు. తుపానులు, భారీ వర్షాలు, ఈదురు గాలులు వచ్చే అవకాశమున్నపుడు ముందే హెచ్చరికలు అందుతాయి. ఫలితంగా పంట నష్టాలను తగ్గించుకునే వీలుంటుంది. విపత్తుల్లో తీసుకోవాల్సిన చర్యలపై ముందుగా అప్రమత్తం చేయడానికి దోహదపడుతుంది.



ఈ-పంట నమోదును పరిశీలిస్తున్న వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు లీలావతి

బడికి ప్రాణం పోశారు

- ప్రభుత్వ బడిని కార్పొరేట్‌లా తీర్చిదిద్దారు...
- దాతల సహకారంతో బల్లలు, కంప్యూటర్, ఆటస్థలం..
- మూతపడిపోతుందన్న పాఠశాలలో 78 మంది చేరిక



విద్యార్థుల్ని పాఠశాలకు తీసుకెళ్తున్న ఉపాధ్యాయులు

ఈనాడు–విజయనగరం

ప్రభుత్వ పాఠశాలలో విద్య.. పుస్తకాలు.. ఏకరూప దుస్తులు.. మధ్యాహ్న భోజనం.. అంతా ఉచితమే.. అయినా తల్లిదండ్రులకు మాత్రం ఏదో వెలితిగా అనిపిస్తూ ఉంటుంది. దాని పేరు ఆంగ్లం.. తమ పిల్లలు మంచి పాఠశాలలో చదువుకుని ఆంగ్లంలో, కంప్యూటర్‌లో నైపుణ్యం సాధించాలన్న కలతో తమ స్థోమత సరిపోకపోయినా ప్రైవేటుపై ఆసక్తి చూపిస్తుంటారు ఎంతోమంది.. దాదాపు ఏడేళ్ల కిందట విజయనగరం జిల్లా పూసపాటిరేగ మండలం వెలుదూరుకి చుట్టుపక్కల కొత్తగా మూడు ప్రైవేటు పాఠశాలలు వెలిశాయి. తల్లిదండ్రులు సైతం ఇంగ్లిష్ చదువులని, కంప్యూటర్‌పై పాఠాలు చెబుతారని పిల్లల్ని ప్రభుత్వ బడి మాన్పించేసి అక్కడికే పంపించడం మొదలెట్టారు. దీంతో అక్కడున్న మండలపరిషత్ ప్రాథమిక పాఠశాలలో (హాజరుపట్టీలో 40 మంది పేర్లు కొనసాగిస్తున్నా) 10 మంది విద్యార్థులు కూడా రాని పరిస్థితి ఏర్పడింది. కొన్ని సందర్భాల్లో ఆ పది మందిలో ఒక్కరూ రాని దుస్థితి.. అప్పుడే కొత్తగా విధుల్లో చేరిన నర్సింగరావు, యోగేశ్వరరావులు అదంతా చూసి విస్తుపోయారు. గ్రామంలో ఎవరిని కలిసినా త్వరలోనే పాఠశాల మూతపడిపోతుందన్న మాటలు వినిపించాయి. దాంతో ప్రభుత్వ విద్యపై నమ్మకం కలిగించాలన్న పట్టుదలతో ఇంటింటికీ తిరిగి తల్లిదండ్రుల్ని కలిశారు. ఒక్క ఆంగ్లమే కాకుండా ప్రతీ పాఠ్యాంశం కంప్యూటర్‌పై బోధిస్తామని వారిని ఒప్పించారు.



పిల్లలకు పాఠాలు అర్థమయ్యేలా పాఠశాల గోడలపై పెయింటింగ్



విద్యార్థులకు కంప్యూటర్ పాఠాలు

- గ్రామ పెద్దల్ని సహాయం కోరి ముందుగా కంప్యూటర్ కొనుగోలు చేశారు. ఒకటి, రెండో తరగతి నుంచే తెలుగు పద్యాలు, ఇంగ్లిష్ రైమ్స్, వివిధ రకాల వస్తువుల ఫొటోలు చూపిస్తూ పాఠాలు మొదలుపెట్టారు. మూడు నుంచి అయిదో తరగతి వరకూ లెక్కలు మొదలు సైన్స్ వరకూ ప్రతి పాఠం కంప్యూటర్ తెర మీదే చెప్పడంతో విద్యార్థులందరికీ ఆ పాఠాలు నచ్చి బడికి డుమ్మా కొట్టడం మానేశారు.
- దాతలు, స్నేహితుల సహకారంతో కార్పొరేట్ తరహాలోనే విద్యార్థులందరికీ ఏకరూప దుస్తులు, షూ, టై, బెల్టు, ఐడీ కార్డు ఇప్పించారు. దాంతో తల్లిదండ్రుల్లోను నమ్మకం ఏర్పడి తిరిగి ప్రభుత్వ బడికి పంపించడం మొదలుపెట్టారు. విద్యార్థుల సంఖ్య బాగా పెరగడంతో తరగతి గది సరిపోవడం లేదని జిల్లా విద్యా శాఖ మరో రెండు అదనపు తరగతి గదుల్ని కేటాయించడంతో పాటు మరో ఉపాధ్యాయుడిని నియమించింది.
- ఉపాధ్యాయులంతా పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో పాటు ఆంగ్లం, కంప్యూటర్‌పై పట్టు వచ్చేలా బాగా చదువు చెబుతున్నారని అందరి నోటా ప్రచారం జరిగింది. పక్క గ్రామాల నుంచి సైతం విద్యార్థులు చేరడం మొదలైంది. విద్యార్థులంతా వెలుదూరు బడికే వచ్చేస్తుండడంతో మూడేళ్ల కిందట దగ్గర్లో ఉన్న ఓ కాన్వెంట్ మూసేసుకోవాల్సి వచ్చింది.
- ఆటలాడించడానికి స్థలం లేక విద్యార్థులందరినీ ఊరి చివరికి తీసుకెళ్లాల్సి వస్తుందని గ్రామపెద్దలతో మాట్లాడి బడికి ఆనుకుని 6 సెంట్ల స్థలం కొనిపించి మైదానంగా మార్చారు. అనంతరం విద్యార్థినుల మరుగుదొడ్లకు మంచినీటి సౌకర్యం లేదని తమ సొంత డబ్బులతో పని చేయించారు. అనంతరం కార్పొరేట్ పాఠశాలకు ఏమాత్రం తగ్గకుండా ప్రతి గోడపై తెలుగు, ఆంగ్లం, గణితం, పరిసరాల విజ్ఞానం పాఠ్యాంశాలతో నిండేలా దాదాపు రూ. 75,000 ఖర్చు చేసి మరీ రంగులతో అందంగా ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు.
- అటు విద్యార్థుల్లో, ఇటు తల్లిదండ్రుల్లో ఏమాత్రం నమ్మకం సడలకుండా నేటికీ కంప్యూటర్, ఆంగ్ల పాఠాల్ని మానలేదు. ఇప్పటికీ తల్లిదండ్రుల్ని కలిసి పాఠశాలలో అందించే విద్య గురించి చెబుతూ కొత్తగా ఒకటో తరగతిలో చేరే విద్యార్థుల్ని చేర్చుకుంటూ ఉంటారు. ఒకప్పుడు మూతపడిపోతుందన్న పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను 78 మంది వరకూ పెంచి అందరిలోను స్ఫూర్తిని నింపారు. గత రెండేళ్లలో 40 మంది విద్యార్థులు అయిదో తరగతి పూర్తి చేసుకుని హైస్కూల్‌కు వెళ్లిపోయినా ప్రస్తుతం 61 మందితో నడుస్తోంది. పాఠశాల ఎప్పుడో మూతపడిపోతుందనుకున్నామని, ఉపాధ్యాయుల పట్టుదలతోనే అది నిల్చిందని గ్రామస్థులంతా చెబుతున్నారు.

ఆ మాటలే పట్టుదల పెంచాయి

మేము విధుల్లో చేరినప్పుడు 10 మంది విద్యార్థులు కూడా వచ్చేవారు కాదు. అంతా బడి మూతపడిపోతుందని అనేసేవారు. ఆ మాటల్నే పట్టుదలగా తీసుకున్నాం. కార్పొరేట్‌కు ఏమాత్రం తగ్గకుండా పాఠశాలని తీర్చిదిద్దుతామని మాటిచ్చాం. ఆ నమ్మకాన్ని కోల్పోకుండా విద్యార్థులకు నాణ్యమైన విద్యనందిస్తూ ముందుకెళుతున్నాం. **- బి.జి.నర్సింగరావు, ప్రధానోపాధ్యాయుడు, మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల, వెలుదూరు, పూసపాటిరేగ మండలం**

సేవే వారి తోవ..

- ఆదర్శంగా నిలుస్తున్న సాలూరు రోటరీ క్లబ్
- సామాజిక కార్యక్రమాలతో అందరి ప్రశంసలు

సాలూరు రోటరీ క్లబ్ సామాజిక కార్యక్రమాలతో అందరి ప్రశంసలు అందుకుంటోంది. ప్రధానంగా పది మందికి ఉపయోగపడే పనులను ఎంచుకొని ముందుకు కదులుతోంది. పాఠశాలల అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, రక్తదాన, వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు చేరువవుతోంది.

న్యూస్‌టుడే, సాలూరు

సాలూరు రోటరీ క్లబ్ రెండేళ్ల కిందట ఏర్పాటైంది. జూన్‌లో విజయవాడలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో సాలూరు క్లబ్‌కు 17 అవార్డులు రావడం గమనార్హం. ఉత్తమ అధ్యక్షుడిగా లీలాప్రసాద్, కార్యదర్శిగా కల్యాణ చక్రవర్తి, పలు సేవలకు అవార్డులు వరించాయి. పోలీసు శాఖతో సంయుక్తంగా పలు సేవాకార్యక్రమాలు నిర్వహించింది. సాలూరు నియోజకవర్గ పరిధిలో గిరిజన వారపు సంతలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. గిరిజన యువతకు వాలీబాల్ పోటీలు నిర్వహించి ప్రోత్సహించారు. శిరస్త్రాణంపై సాలూరులో భారీ మోటారు సైకిల్ ర్యాలీ తీసి ప్రజలకు అవగాహన కల్పించారు.

పర్యవరణ పరిరక్షణ కోసం..

పర్యావరణ పరిరక్షణకు రోటరీ క్లబ్ కృషి చేస్తోంది. గ్రీన్ రోటరీ పేరుతో క్లబ్ సభ్యులు విస్తృతంగా మొక్కలు నాటుతున్నారు. దాతల నుంచి విరాళాలు సేకరించి వారి పేరుతోనే మొక్కలు నాటిస్తున్నారు. కంచె ఏర్పాటుతో పాటు రక్షణ కోసం ఒక్కో మొక్కకు రూ.వేయి వరకు ఖర్చు చేస్తున్నారు. వివాహ వార్షికోత్సవం, జన్మదిన వేడుకలు, ఇతర శుభకార్యాల సందర్భంగా మొక్కలు నాటిస్తున్నారు. ఇటీవల పారమ్మకొండకు కొత్తగా నిర్మించిన రహదారికి ఇరువైపులా 60 మొక్కలు నాటి రక్షణగా కంచె ఏర్పాటు చేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో మొక్కలు నాటేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మొక్కలకు రెండేళ్లుగా బిందుసేద్యం విధానంలో నీటిని అందిస్తున్నారు. వినాయక చవితికి ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను వినియోగించకుండా మట్టి విగ్రహాలు ప్రతిష్ఠించాలని ప్రచారం చేస్తున్నారు. గతేడాది ఈనాడు, రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో 500 మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. సాలూరులోని గాంధీ పార్కును అభివృద్ధి చేయడానికి దత్తత తీసుకున్నారు.



బిందు సేద్యంతో పెంచుతున్న మొక్కలు



శిరస్త్రాణం అవగాహన కల్పిస్తూ ద్విచక్ర వాహన ర్యాలీ

రక్తదాన శిబిరం ఏర్పాటు

రోటరీ జిల్లా పరిధిలోని అయిదు జిల్లాల్లో రక్తదాన శిబిరాలను జులై 1న ఏకకాలంలో నిర్వహించారు. సాలూరులో రోటరీ క్లబ్ ఏర్పాటు చేసిన శిబిరంలో 101 మంది రక్తదానం చేశారు. రోటరీ జిల్లాల్లో ఎక్కడా ఇంతలా స్పందన రాలేదు. ఇప్పటివరకు సాలూరు పట్టణంలో నిర్వహించిన శిబిరాల్లో ఎక్కువగా 72 మంది వరకు రక్తదానం ఇచ్చినట్లు రికార్డు ఉండేది. రోటరీక్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిబిరంలో వంద మందికి పైబడి రక్తదానం చేయడంతో కొత్త రికార్డు సృష్టించింది.

హ్యాపీ స్కూ ల్ కార్యక్రమం

ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో సాలూరు రోటరీ క్లబ్ హ్యాపీ స్కూల కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. పాఠశాల మరుగుదొడ్లు, రక్షణ గోడ, మైదానంలో పచ్చని మొక్కలు, ఆకర్షణీయంగా తరగతి గదులు ఉండేలా చేయడం దీని ముఖ్య ఉద్దేశం. ఈ ఏడాది బంగారమ్మపేట పురపాలక ప్రాథమికోన్నత పాఠశాలను హ్యాపీ స్కూల్‌గా అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా బుధవారం పుర అధ్యక్షురాలు విజయకుమారి, కమిషనర్ ఎం.ఎం.నాయుడుతో కలిసి క్లబ్ ప్రతినిధులు పాఠశాలను పరిశీలించి సమస్యలు గుర్తించారు. ఇప్పటివరకు సాలూరులో నాయుడువీధి, గొర్లెవీధి పాఠశాలలకు బెంచీ దాన్ కార్యక్రమం కింద బెంచీలు సమకూర్చింది.

సర్పగండం..!

అప్రమత్తంగా ఉందాం





న్యూస్‌టుడే, గరివిడి

- గరివిడిలో కొండపాలెం ప్రాంతానికి చెందిన గదపర్తి పైడిరాజు పాములను సజీవంగా పట్టుకోవడంలో నేర్పరి. ఉపాధ్యాయ కాలనీలో ఒక ఇంటిలోకి ప్రవేశించిన పామును పట్టుకునే ప్రయత్నంలో అది కాటేసింది. పైడిరాజుకు సకాలంలో విషనిరోధక ఇంజక్షన్ వేయకపోవడంతో ఆయన మృతి చెందాడు. గత నెల 23న ఈ ఘటన చోటుచేసుకుంది.
- సాలూరు మండలం కురుకుట్టి గ్రామానికి చెందిన వంతల నీలమ్మ గత జూన్ 12న ఇంట్లో నేలపై నిద్రిస్తుండగా ఆమె పైకి పాము పాకడంతో దాన్ని నిద్రలోనే విసిరేసింది. పక్కనే నిద్రిస్తున్న ఆమె నాలుగేళ్ల కుమార్తె సునీతపై పడి కాటేయడంతో బాలిక మృతి చెందింది.
- గుర్ల మండలం చింతపల్లిపేట గ్రామానికి చెందిన కె.సీతమ్మ అనే మహిళ రాత్రి 7గంటల సమయంలో వాకిలి ఊడుస్తుండగా తాడులా పడి ఉన్న పామును గుర్తించక పట్టుకోవడంతో అది కాటేయడంతో మృతి చెందింది.
- దుమ్మేద గ్రామానికి చెందిన ఒక వ్యక్తి రాత్రివేళ రోడ్డు పక్కన బహిర్భూమికి వెళ్లగా ఏదో కుట్టినట్టు అనిపించినా పట్టించుకోలేదు. తరువాత శరీరమంతా విషమెక్కడంతో చివరకు మృతి చెందాడు.

వర్షాలు కురిసేటప్పుడు.....

వర్షాకాలం వచ్చిందంటే వ్యాధులతోనే కాదు పాములతోను ప్రమాదం పొంచి ఉంటుంది. వేసవిలో పుట్టల్లో దాగిన పాములు వానలతో వాతావరణం చల్లగా ఉండటంతో బయటకు వస్తాయి. వర్షాలకు పుట్టల్లో నీరు చేరడంతో శ్వాస తీసుకునేందుకు ఆరుబయుటకు వస్తుంటాయి. ఎలుకలు, కప్పలు, కీటకాలు వంటివి వర్షాలకు వృద్ధి చెందడంతో పాములకు ఆహారం దొరుకుతుంది. వ్యవసాయ పనులకు అనువైన కాలం కావడంతో ఎక్కువగా పొలం పనుల్లో నిమగ్నమైన రైతులు, కూలీలు పాముకాటుకు గురయ్యే ప్రమాదం ఉంటుంది. కొద్ది పాటి జాగ్రత్తలతో పాముకాటుకు గురికాకుండా చూసుకోవచ్చు. కాటుకు గురైతే తక్షణ ప్రథమ చికిత్సతో ప్రాణాపాయం నుంచి బయుట పడొచ్చు.

వర్షాకాలంలో పాము కాటు ముప్పు

జాగ్రత్తలు పాటిస్తే మేలు

పాములన్నీ ప్రమాదం కాదు..

సంచరించే పాములన్నీ విషపూరితమైనవి కావు. మొత్తం అన్ని జాతుల పాముల్లో 60 శాతం విషరహితమైనవే. కాటేసినపుడు ఏర్పడిన గాట్లను బట్టి విష సర్పమా? కాదా? అన్నది నిర్ధారించవచ్చు. రెండుకు మించి కోరల గాట్లుంటే విష సర్పం కానట్టే. పాము శరీరంపై పొలుసులు, రంగు, ఆకారం ఆధారంగా పాము గుణాలు చెప్పవచ్చు. నాగుపాము, త్రాచు, నల్లత్రాచు, కట్ల పాము, రక్తపింజరు, సముద్రపు నీటి పాములు అత్యంత ప్రమాదకరమైనవి.

ఈ ప్రాథమిక చర్యలు అవసరం..

పాముకాటుకు గురైతే ఎక్కడైతే కాటు వేసిందో ఆభాగం పైన రక్తప్రసరణ నిలిపేసేందుకు అందుబాటులో ఉన్న తాడు లేదా గుడ్డను ఉపయోగించి బిగుతుగా కట్టాలి. శరీరంపై పాము కోరలు దిగిన చోట రంధ్రాలను గుర్తించే విధంగా వృత్తాకారంలో గుర్తులు పెట్టి రంధ్రాల వద్ద గాటు పెట్టి రక్తస్రావం జరిగేలా చేయాలి. రక్తంతో నల్లని ద్రవంలా విషం బయుటకు వస్తుంది. నోటితో విషం పీల్చడం ప్రమాదకరం. అలా పీల్చిన వారికి విషం నోటిలోకి వెళ్లి ప్రాణాపాయం కలిగే అవకాశం ఉంటుంది. శరీరంపై చిమ్మిన విషాన్ని పసిగట్టి వెంటనే మట్టితో తుడుచుకోవాలి. పాము కాటు బాధితులను త్వరగా సమీపంలోని ఆసుపత్రికి తరలించాలి. విషనిరోధక ఇంజక్షన్ ఇప్పించి తగిన వైద్యం అందిస్తే కోలుకుంటారు.

రైతులు ఈ జాగ్రత్తలు తీసుకోవాలి

- పొలం పనులకు వెళ్లే రైతులు కాళ్లకు చెప్పులు ధరించాలి. చేతిలో కర్ర, భుజంపై కండువా తప్పని సరిగా ఉంచుకోవాలి. రాత్రి పూట పొలంకు వెళితే బ్యాటరీ లైటు వెలుతురు అవసరం.
- పాములు సమాంతర ధ్వని తరంగాలను ఎక్కువగా గ్రహిస్తాయి. పాదాల నుంచి భూమిని తాకిన చెప్పులు నుంచి వెలువడే తరంగాలతో తమకు ప్రమాదం ఉందని గ్రహించి ఆ పరిధి నుంచి వెళ్లిపోతాయి. కర్రతో భూమిని పొడుస్తూ నడిచి వెళ్లడం ద్వారా ఆ అలికిడితో పాములను పారద్రోలవచ్చు
- పాము నేరుగా కంటే 45 నుంచి 50 డిగ్రీల కోణంలో తల వంచి కాటేస్తాయి. ఈ లోగా అవకాశం మేరకు రైతు తన భుజంపై కండువాను విసిరి అడ్డుకోవచ్చు.
- పొలం గట్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. పొదలు, పుట్టలను వేసవిలోనే తొలగించి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి.

విష లక్షణాలు ఇలా గుర్తించవచ్చు

- పాము కనిపించకుండా కాలు వేస్తే ఆ లక్షణాలను బట్టి విష పూరితాన్ని గుర్తించవచ్చు. విష సర్పం కాటేస్తే గాట్లు పడినచోట శరీరం ఉబ్బుతుంది.
- కళ్లు తిరుగుతాయి. వాంతులు వచ్చినట్టు అనిపిస్తుంది. నాడీ, శ్వాస వ్యవస్థ స్తంభిస్తుంది. గుండె బిగుసుకుపోయి దేహం భారమవుతుంది. శరీరం వణకడం,పడిపోవడం జరుగుతుంది.
- విషపూరిత పురుగులు కుట్టినపుడు శరీరంలోకి చేరిన విష మోతాదును బట్టి ప్రాణాపాయ పరిస్థితి ఆధారపడి ఉంటుంది.



విష నిరోధక ఇంజక్షన్లు

విషనిరోధక ఇంజక్షన్‌లను అందుబాటులో ఉంచాం..

వర్షాకాలంలో పాము కాటు ప్రమాదాలకు ఆస్కారం ఎక్కువగా ఉంటుంది. జిల్లాలోని కేంద్ర ఆసుపత్రితో పాటు 68 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 11 సామాజిక ఆరోగ్య కేంద్రాలు, మూడు ప్రాంతీయ ఆసుపత్రులు అన్ని చోట్లా విష నిరోధక ఇంజెక్షన్లు (యాంటీ స్నేక్ వీనం)ను అందుబాటులో ఉంచాం. ఎక్కడ కొరత ఉన్నా సెంట్రల్ డ్రగ్స్ స్టోర్స్ నుంచి తీసుకోవాలని వైద్యాధికారులకు ఆదేశాలిచ్చాం. పాముకాటుకు గురైన బాధితులు తమ సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆశ్రయించి వైద్యం పొందవచ్చు.

- సి.పద్మజ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి

CLASSIFIEDS

BUSINESS SERVICES

విజయనగరంలో ఎక్కడైనా మీ వివాహాది శుభకార్యములకు మరియు కేటరింగ్‌లకు 10, 15, 20 లీ॥ పెరుగు బకెట్లు, పన్నీరు ఆర్డరుపై సప్లై చేయబడును. Con: 9494112222.

BUILDING & CONSTRUCTION

దేవి ఇంటీరియర్ డిజిటల్ వాల్‌పేపర్స్. మీ ఇంటిని షోరూమ్స్ & ఆఫీసులను మరింత సుందరంగా తీర్చిదిద్దుకొనుటకు 3D, 4D మరియు అన్ని రకముల వాల్‌పేపర్స్ కలవు. సంప్ర॥: 8985319055, విజయనగరం.

REAL ESTATE

విజయనగరం జిల్లాలో ఎక్కడైనా మీకు నచ్చిన విధంగా "మెటీరియల్ కాంట్రాక్ట్"పై 100% వాస్తుతో ఇల్లు కట్టి ఇవ్వబడును. Con: 9581761234.

PLOT FOR SALE

VZM- VSP మెయిన్‌రోడ్ ఫేసింగ్‌లో MVGR కాలేజి, క్రికెట్ స్టేడియం ప్రక్కన వెంటనే ఇల్లు కట్టుకొనుటకు అన్ని సదుపాయాలతో ఇండ్ల స్థలములు కలవు. Spot Reg. Con: 8978272779, 9441160231.

TO-LET

COMMERCIAL

శ్రీకాకుళం చిన్నబజార్ రోడ్డులో కళానికేతన్ పక్కన G+1, 1000 Sft గల కమర్షియల్ బిల్డింగ్ ఆఫీస్/ షోరూమ్స్/ షాప్స్‌కు అనువైనది అద్దెకు/ లీజుకు ఇవ్వబడును. ✆ 9642518569, 8328088043.

JOBS

ఫ్రిడ్జ్, AC, వాషింగ్‌మెషిన్ మెకానిక్స్ కావలెను. జీతం: 25000/- వరకు. స్వాతి రిఫ్రిజిరేషన్ కంపెనీ, రైల్వేస్టేషన్ రోడ్, విజయనగరం. Con: 7013516194, 9346346946.

రియల్‌ఎస్టేట్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, టెలీకాలర్స్ విజయనగరం పట్టణ పరిధిలో పనిచేయుటకు కావలెను. R&B గెస్ట్ హౌస్ దగ్గర, విజయనగరం. సెల్: 9333469999.

BUSINESS SERVICES

BUSINESS OFFER

Jubilee Inst. of Fashion Design Offering: District wise Franchisee. Start u r own Institute. Low Invest. Ph: 8897375861.

థర్మాకోల్ & పేపర్ ప్లేట్స్, టీ కప్స్, అగరబత్తి తయారుచేయు మెషిన్లు & రా మెటీరియల్ కలవు. నె॥ 20 వేలు పైగా ఆ॥, బై బ్యాక్ అగ్రిమెంట్. స్కై ఇంజినీరింగ్ కం॥, వైజాగ్, ✆ 77940 62711.

తక్కువ పెట్టుబడితో ఇంట్లో ప్లాస్టిక్ వస్తువులు (మూతలు) చేయండి. తయారైనవి మేమే కొంటాం, అగ్రిమెంట్ కలదు, Govt. రిజిస్ట్రేషన్, సాయి విగ్నేష్ ఏజెన్సీస్. ✆ 90302 68788, (నో ఛార్జెస్).

సత్యదేవ - ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మెషిన్లు అమ్మకం. నెలకు 20 వేలు పైగా ఆ॥, ముడిసరుకు ఇచ్చి తయారైనవి కొంటాం, 5 సం॥ బై బ్యాక్ అగ్రిమెంట్. ✆ 77994 70139.

తక్కువ పెట్టుబడితో ఇంట్లోనే పేపర్ ప్లేట్స్ తయారుచేసే మెషిన్లు కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం, అగ్రిమెంట్ కలదు, Govt. రిజిస్ట్రేషన్. సాయి విగ్నేష్ ఏజెన్సీస్, ✆ 77310 89570, (నో ఛార్జెస్).

పేపర్ & థర్మాకోల్ ప్లేట్స్ తయారు చేయు హైడ్రాలిక్ & ఆటోమెటిక్ మెషిన్లు ఆఫర్ రేట్లలో అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైనది కొంటాం. అగ్రిమెంట్ కలదు. శ్రీ సాయిలక్ష్మీ, ✆ 79957 43512.

తక్కువ పెట్టుబడితో ప్లాస్టిక్ వస్తువులు తయారయ్యే హ్యాండ్‌మేడ్ హైడ్రాలిక్ మిషన్స్ కలవు. ముడిసరకు ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం. శ్రీ లలిత కుటీర పరిశ్రమ, అనకాపల్లి, ✆ 99853 82950, 99517 03469, (నో ఛార్జెస్).

ఆర్గానిక్ కంపెనీ కొరకు మండలం/ తాలూకా స్థాయిలో Stock పాయింట్ కావలెను. Rent + జీతం + కమీషన్ (4000/- + 12,000 + 5%) కలదు. పెట్టుబడి 3 లక్షలు. ✆ 97058 99295.

EDUCATION

ఆంధ్రాలోనే డాక్టర్ (B.A.M.S.) చదివేందుకు సీటు గ్యారంటీ Guideline in Management అతి తక్కువ ఖర్చుతో ఫోన్: ✆ 9247898264.

PERSONAL CLASSIFIEDS

CHANGE OF NAME

I Shella Greshpadma Potharaju old name can change my new name is Potharaju Sheela Grace Padma W/o P.S. Vijaykumar, 7-121, Gidijala Road Jn., Kothavalasa, Vizianagaram (D).

REAL ESTATE

FLAT FOR SALE

2 BHK Luxury Apartments ready to occupy, Car Parking, 4 Lifts, 2 Generators, 103 Intercom Phones 34 HD CC TVS at Pradeepnagar, VZM Town. 9493707594.

A.P. నూతన రాజధాని అమరావతిని ఆనుకొని అపార్ట్‌మెంట్ ఫ్లాట్లు అతి తక్కువ ధరకే కలవు. రూ. 16,00,000/- మాత్రమే. ✆ 0863 2261313, 94904 51313.

PLOT FOR SALE

Etcherla: VUDA App with gated comm. plots for sale at Etcherla Beside Ambetkar University & Kesavareddy School. ✆ 9505893333, 8341600888.

Etcherla, Kesava Reddy School Backside, Very Nr. to NH-5 New Venture Vuda approved plots for Sale. 75% Bank Loans ✆ 9492114229, 9866072663.

267 SqYds S/F Plot for sale. Sai Ram Meadows Gated Community @ Denkada Main Road, VZM. ✆ 7993863745, 7997633456.

PLOTS FOR SALE
వసుంధర ఎస్టేట్, విజయనగరం
గొట్లాంలో సెంచూరియన్ ప్రపోజ్డ్ యూనివర్సిటీకి ఆనుకొని ఉన్న లేఅవుట్‌లో 100 గజాలు ఇంటిస్థలం 2.5L.కే
ఇన్‌స్టాల్‌మెంట్ సదుపాయం కలదు
9494518797, 8501093538

100% డెవలప్‌మెంట్స్ పూర్తైన VUDA హౌసింగ్ లేఅవుట్, విజయనగరం 'Y' జం॥ రామనారాయణకు దగ్గర్లో & ఐనాడ జం॥ NH-5 ఫేసింగ్‌తో VUDA ప్లాట్స్, విల్లాస్, డూప్లెక్స్ విల్లాస్, స్పాట్ రిజి/ బ్యాంక్ లోన్‌తో కలవు. ✆ 9394077999.

విజయనగరం, తోటపాలెం, నాయుడుతోట నందు 60x22 1/2 అడుగులు 150 చ॥గ॥ అప్రూవ్డ్ లేఅవుట్ (LIC బిల్డింగ్ వెనుక) ఇంటి స్థలం అమ్మకమునకు కలదు. 9492736410.

SHOP FOR SALE

పాలకొండ RTC కాంప్లెక్స్ దరి, వడమ జంక్షన్ ఆనుకొని E/F 10'x10' RCC Roof Slab Shops అపార్ట్‌మెంట్ పద్ధతిన అమ్మకము. సంప్ర॥ 9848034900.

TO-LET

అనకాపల్లి మెయిన్‌రోడ్‌లో గ్రౌండ్‌ఫ్లోర్ 3000 అడుగులు మొదటి ఫ్లోర్ 3000 అడుగులు రెండవ ఫ్లోర్ 3000 అడుగులు ఈ 3 ఫ్లోర్లు మొత్తంగా గాని విడిగా గాని అద్దెకి ఇవ్వబడును. Ph: 9848186835, 9848160667, 9885385995.

COMMERCIAL

1200 Sft space Nr. R&B Guest House for Rent, good for training centre or Offices Call/ 8886734632, 7032136685.

VZM 3 Lamps/ కోట కస్పా హైస్కూల్ Opp రోడ్‌లో గొడౌన్స్‌కి, ఆఫీసులకు, వ్యాపారాలకు అనుకూలమైన రూములు అద్దెకు కలవు. అద్దె 4000/- రూ॥. సం॥ 9866409913.

JOBS

Wanted delivery Boys urgently for a Courier Agency in Vizianagaram. Part Time/ Contract basis. Ph: 8498054817.

Hydలో 5 Star Hotels లో క్యాటరింగ్ బాయ్స్/ గర్ల్స్ & హెల్పర్స్, సె॥గార్డ్స్ సూ॥వై॥ కావలెను. జీ॥ 9000-14000/- రూం+ భోజనం ఫ్రీ చదువులేకున్నా ✆ 9133033175/ 8885200700.

హోం బేస్డ్ డాటా ఎంట్రీ. కంప్యూటర్ ఉన్నవారు ఇంటి వద్దనే ఆన్‌లైన్ & ఆఫ్‌లైన్ పేజ్ టైపింగ్ వర్క్ చేయుటకు కావలెను. పేజ్‌కు రూ. 80/-. నెలకు 8K-16K సంపాదన. సంప్ర॥ 8523087027.

మీజిల్లాలోని కంపెనీలలో పనిచేయుటకు హెల్పర్స్, సూపర్‌వైజర్స్, అసిస్టెంట్స్, మేనేజర్స్ కావలెను. జీతం: 13 నుండి 16 వేలు+ బోనస్ 2 వేలు & రూము+ భోజనం ఫ్రీ. సెల్: 8886418433.

గొప్ప అవకాశం: ప్రముఖ MNC కంపెనీలో P/F టైమ్, మంచి అవకాశం కలదు. Age: 19+ వివరములకు ఒక ఫ్రీ ప్రెజెంటేషన్ ద్వారా తెలియును. ✆ 91824 23862.

ప్రముఖ లి॥ కంపెనీలలో పనిచేయుటకు సూపర్ వైజర్లు, హెల్పర్లు, ITI ఆల్ ట్రేడర్స్ కావలెను. జీతం: 16 వేలు + OT, రూము+భోజనం ఫ్రీ. స్పందన సర్వీసెస్. 9618961130.

అర్జెంట్‌గా కావలెను. హైద్రాబాద్, పలాస, బొబ్బిలి, వైజాగ్, నక్కపల్లిలో ప్రముఖ MNC ఫార్మాసిటీ కం॥లో హెల్పర్స్, ప్యాకర్స్, సె॥గార్డ్స్, టెలికాలర్స్ కావలెను. అ: 5th - డిగ్రీ. జీ॥ 12,600/- to 18,000/- ✆ 9121572707.

హైదరాబాద్‌లోని ప్రముఖ సంస్థలో పనిచేయుటకు 10th లోపు/ ITI చదివిన 25 సం॥లోపు (M) కావలెను. ఆకర్షణీయమైన జీతం, ESI, PF. ఇంటర్వ్యూ: 11-8-17, 4 pm - 6 pm, హోటల్ రాయల్ ఫోర్ట్, కోటగుమ్మం, రాజమండ్రి లేదా ది. 13-8న హైదరాబాద్‌కు హాజరుకాగలరు. సెల్: 97005 70574.

విజయనగరం ప్రముఖ ఆటోమొబైల్ షోరూంలో పనిచేయుటకు మెకానిక్ కావలెను. అనుభవమునుబట్టి తగిన జీతం ఇవ్వబడును. Cont: 9885289481.

ప్రముఖ రియల్‌ఎస్టేట్ కంపెనీ Hyderabadలో మార్కెటింగ్ చేయుటకు M/F Manager & ఏజెంట్లు కావలెను. మంచిజీతం+ కమీషన్. ఉచిత వసతి కలదు. ✆ 9652603300, 9581380134.

వైజాగ్‌లో No-1 రియల్‌ఎస్టేట్ కంపెనీలో పార్ట్ / ఫుల్‌టైం మార్కెటింగ్ చేయుటకు చిట్స్ ఏజెంట్స్, రిటైర్డ్ ఉద్యోగులు, గృహిణులు, స్త్రీ, పురుష అభ్యర్థులు కావలెను. ✆ 9866399787.

శ్రీనివాస రిసార్ట్స్ & ఎస్టేట్స్ వారి గజపతినగరం ఆఫీసులో, రిసార్ట్స్ & ఎస్టేట్స్‌లో పనిచేయుటకు లేడీస్ కావలెను. విద్యార్హత: ఇంటర్ పాస్. సంప్రదించండి. సెల్: 8179213275.

జనరేషన్ యువ ఆశ్రమంలో పనిచేయుటకు వార్డెన్స్, ఫీల్డు కోఆర్డినేటర్స్, ఇన్‌ఛార్జెస్ కావలెను. బేసిక్ జీ॥7500/-+ భోజనం+ వసతి Qlf: any డిగ్రీ. ✆ 7799664255 బిర్లా జంక్షన్.

అర్జంటుగా కావలెను: పవర్‌ప్లాంట్‌లో పనిచేయుటకు B.Tech & Dip (ఆల్‌బ్రాంచెస్), ITI (ఆల్‌ట్రేడ్స్), సేఫ్టీ B.Sc కెమిస్ట్రీ ప్రోడక్షన్, Lab అసిస్టెంట్స్, అడ్మిన్. 40 Yrs (Exp) జీ: 10-40 వేలు. ✆ 7993503039.

విజయనగరం రింగ్‌రోడ్‌లో ఇంటిపని చేయుటకు శుభ్రమైన ఆడమనిషి కావలెను. జీతం: 3000 మరియు రూమ్ ఇవ్వబడును. ✆ 9246677911, 8142371999.

FACULTY / TEACHERS

Wanted Qualified Teacher to teach Eng to Maths Ist Class to 6th Class (E.M) Cont: Pratibha School, Kanapaka, Collectrate Jn., VZM. Cell: 7799645434.

TOURS & TRAVELS

13 రో॥ రాజస్థాన్ యాత్ర: జైపూర్, అజ్మీర్, పుష్కర్, జోధ్‌పూర్, జైసల్మీర్, బిక్నీర్, అంబాజీ, ఉదయ్‌పూర్, మౌంటఅబు:- రైల్లో యాత్ర తేది 16-11-2017, మనిషి ఒక్కరికి 17499/- Sreeman Travels, VSP. 9949386768, 9963186928.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నేడు పండితులు, వ్యాయామ ఉపాధ్యాయులకు రీ కౌన్సెలింగ్..

● పదోన్నతి ఖాళీలకు చర్యలు ● గతంలో బదిలీ వారికి అవకాశం

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: బదిలీల నిమిత్తం పండిత, వ్యాయామ ఉపాధ్యాయులకు శుక్రవారం రీ కౌన్సెలింగ్ జరగనుంది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ నుంచి గురువారం ఉత్తర్వులు వెలువడ్డాయి. ఆదేశాల మేరకు జిల్లా విద్యాశాఖ కౌన్సెలింగ్‌కు చర్యలు చేపట్టింది. ఉదయం 9 గంటలకు పండిత ఉపాధ్యాయులకు, మధ్యాహ్నం 2.00 గంటలకు వ్యాయామ ఉపాధ్యాయులు కౌన్సెలింగ్‌కు నిర్వహించనున్నట్లు డీఈఓ అరుణకుమారి తెలిపారు. ఉపాధ్యాయులు హాజరుకావాలని కోరారు.



కౌన్సెలింగ్‌కు హాజరైన ఉపాధ్యాయులు (పాతచిత్రం)

నేపథ్యమిదీ...: ఉపాధ్యాయ బదిలీల్లో భాగంగా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయులకు తొలుత బదిలీలు నిర్వహించారు. పదోన్నతులు చేపట్టకపోవడంతో ఉపాధ్యాయులు పూలింగ్‌లో ఉండాల్సి వచ్చింది. తప్పనిసరి బదిలీ కావాల్సిన వారు కొందరికి దూరప్రాంతాలు వచ్చాయి. దీంతో వారిలో అసంతృప్తి చోటు చేసుకొంది. బదిలీల తర్వాత వీరికి పదోన్నతులు చేపట్టడం వల్ల ఆయా స్థానాలు ఖాళీ అయ్యాయి. వీటికి ప్రస్తుతం బదిలీలు జరుపుతున్నారు. ఆయా స్థానాలకు మళ్లీ అందరికీ రీ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నారు. తొలివిడత కౌన్సెలింగ్‌లో బదిలీ అయిన వారికి అన్యాయం జరగకుండా ప్రస్తుత బదిలీల్లో మంచి ప్రదేశాలు కోరుకునే అవకాశం ఉంది. కౌన్సెలింగ్‌కు బదిలీకి దరఖాస్తు చేసిన అందరూ దీనికి హాజరయ్యే విధంగా చర్యలు తీసుకున్నారు.

జిల్లాలో ఆయా ఉపాధ్యాయుల వివరాలు

- మొత్తం ఉపాధ్యాయులు - 431
- తెలుగు పండితులు - 184
- హిందీ పండితులు - 145
- వ్యాయామ ఉపాధ్యాయులు - 102

పూలింగ్‌లో ఉంటే సర్దుబాటు: బదిలీ అనంతరం ఇంకా ఉపాధ్యాయులు పూలింగ్‌లో(మిగులు) ఉంటే వారికి సర్దుబాటు విధానంలో ప్రదేశాలను కేటాయిస్తారు. సర్దుబాటుకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. బదిలీలు, సర్దుబాటు విధానాలతో పండిత, వ్యాయామ ఉపాధ్యాయుల సమస్య తీరనుంది. పూలింగ్‌కు సమస్య తొలగనుందని అధికారులు పేర్కొంటున్నారు.

తపాలా శాఖ నుంచి అయినవిల్లి విఘ్నేశ్వరస్వామి ప్రసాదం

బెలగాం, న్యూస్‌టుడే: వినాయకచవితిని పురస్కరించుకుని పవిత్ర పుణ్యక్షేత్రమైన అయినవిల్లి విఘ్నేశ్వరస్వామి ప్రసాదాన్ని భక్తులు రూ.30 చెల్లించి తపాలా శాఖ ద్వారా పొందవచ్చని తపాలాశాఖ సూపరింటెండెంట్ జె.ప్రసాద్ బాబు తెలిపారు. గురువారం ఆయన విలేఖర్లతో మాట్లాడారు. తూర్పుగోదావరి జిల్లా అయినవిల్లిలోని విఘ్నేశ్వర స్వామి ప్రసాదాన్ని భక్తులు ఈ నెల 16వ తేదీ వరకు 435 తపాల కార్యాలయాల్లో పొందవచ్చని తెలిపారు. 25వ తేదీన జరిగే పూజ అనంతరం 26వ తేదీ నాటికి భక్తులకు ప్రసాదం తపాలా శాఖ ద్వారా అందించడం జరుగుతుందని తెలిపారు.

22న తపాల అదాలత్... 2017 తొలి అర్ధసంవత్సరానికి నిర్వహించాల్సిన విశాఖ రీజియన్ తపాలా పింఛను అదాలత్‌ను ఈ నెల 22న ఉదయం విశాఖ పి.ఎం.జి కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తపాలా శాఖ పింఛనుదార్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రేపు ఏపీటీఎఫ్ సమావేశం

విజయనగరం బాబామెట్ట, న్యూస్‌టుడే: ఏపీ ఉపాధ్యాయ సంఘం జిల్లాశాఖ సమావేశం శనివారం ఉదయం 10 గంటలకు జరుగుతుందని జిల్లా అధ్యక్షుడు జాగాన రామునాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక దాసన్నపేటలో సంఘ భవనంలో జరుగనున్న ఈ సమావేశానికి గౌరవ సలహాదారు యు.ఎ.నరసింహం హాజరు కానున్నారని, కావున జిల్లా కార్యవర్గ సభ్యులు, బాధ్యులు హాజరు కావాలని కోరారు.

గ్యాస్ కనెక్షన్లు ఇవ్వడం లేదు

విజయనగరం బాబామెట్ట, న్యూస్‌టుడే: తమ గ్రామానికి చెందిన 150 మంది మహిళలు వంటగ్యాస్ కోసం ధరావత్తు చెల్లించినా కనెక్షన్లు మంజూరు చేయడం లేదని వేపాడ మండలం వీలుపర్తి గ్రామానికి చెందిన వెంకట రమణ అనేవ్యక్తి గురువారం విజయనగరం సహాయ సరపరా అధికారి రుద్రరాజు సత్యన్నారాయణకు ఫిర్యాదుచేశారు. కొత్తవలసలోని ఓ గ్యాస్ ఏజెన్సీ వారు ధరావత్తు తీసుకొని బదులుగా రశీదులు ఇవ్వడం లేదని ఆరోపించారు. స్పందించిన ఏఎస్‌ఓ ఫిర్యాదుదారులు తరపున మీరొక్కరే వచ్చి ఫిర్యాదు ఇవ్వడం సరికాదని, సరైన ఆధారాలతో ఇస్తే పరిశీలిస్తామని బదులిచ్చారు.

సానుకూల వైఖరితోనే వృత్తికి న్యాయం

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: సానుకూల వైఖరితోనే వృత్తికి న్యాయం చేయగలమని సైకాలజిస్ట్ డాక్టర్ ఎన్.వి.ఎస్. సూర్యనారాయణ పేర్కొన్నారు. వి.టి.అగ్రహారం ప్రాంతీయ సిబ్బంది శిక్షణ కళాశాలలో గురువారం ఉద్యోగుల వృత్యంతర శిక్షణ కార్యక్రమంలో భాగంగా వృత్తిలో నిబద్ధత, అంకిత భావం అన్న అంశాలపై సదస్సు నిర్వహించారు. ఈ సదస్సును ఉద్దేశించి సూర్యనారాయణ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి చిత్తశుద్ధితో పని చేయటంతో పాటు శ్రద్ధ, ఓర్పు, సహనం పెంపొందించుకోవటంతో సంస్థకు పూర్తిస్థాయిలో న్యాయం చేయగలరన్నారు. అది సంస్థకు, ఆ ఉద్యోగికి మంచి పేరు తెచ్చిపెడుతుందన్నారు. కళాశాల ప్రిన్సిపల్ వరలక్ష్మీ ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో వివిధ డిపోల కండక్టర్లు, డ్రైవర్లు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న సూర్యనారాయణ

శ్రీదేవికి నందీశ్వర నాట్యకళ పురస్కారం

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: విజయనగరం మయూరి నృత్యాలయ నిర్వాహకురాలు శ్రీదేవికి 'నందీశ్వర నాట్య కళ' అవార్డు లభించింది. తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మ ప్రచార పరిషత్తు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత సమితి సౌజన్యంతో రంగస్థల సకల వృత్తి కళాకారుల సంక్షేమ సంఘం ఈనెల 5, 6 తేదీల్లో తిరుపతిలోని మహతీ ఆడిటోరియంలో జాతీయ స్థాయి నృత్యోత్సవాలు జరిగాయి. కూచిపూడి విభాగంలో శ్రీదేవికి ఈ అవార్డు దక్కింది. విశ్రాంత ఐ.ఎ.ఎస్ అధికారి ముక్తేశ్వర్రావు, ఎస్వీ మ్యూజిక్, డ్యాన్స్ కళాశాల ప్రిన్సిపల్ వై.వి.ఎస్. పద్మావతి చేతులు మీదుగా శ్రీదేవి అవార్డుతో పాటు సన్మానం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లపాక అన్నమాచార్య వంశీయులు తాళ్లపాక సందీప్‌కుమార్ పాల్గొన్నారు. ఈ అవార్డు పట్ల శ్రీదేవి ఆనందం వ్యక్తం చేశారు.



పురస్కారం అందుకుంటున్న శ్రీదేవి



విద్యార్థులకు అందించిన పాత పాఠ్య పుస్తకాలు

విద్యాసంవత్సరం ప్రారంభం నాటికి పాఠ్యపుస్తకాలు అందించకపోగా పాత పుస్తకాలతో సరిపెట్టుకోండంటూ యంత్రాంగం సర్ది చెప్పడంతో ఇంటర్ విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారింది. జిల్లాలో గిరిజన, సాంఘిక సంక్షేమ గురుకులాలతో పాటు ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు అకాడమీ పాఠ్య పుస్తకాలను ఉచితంగా సరఫరా చేసేవారు. ఈసారి పాఠ్యపుస్తకాలు జూన్ నాటికి రాకపోవడంతో ముద్రణలో జాప్యమని సరిపెట్టుకున్నారు. చావు కబురు చల్లగా చెప్పినట్లు ఈ ఏడాది పుస్తకాల ముద్రణ నిలిపివేసినందున పంపిణీ చేయడం లేదు, అందుబాటులో ఉన్న పాఠ్యపుస్తకాలతో సరిపెట్టుకోవాలని సమాచారం ఉన్నతాధికారులు అందించారు. దీంతో కళాశాలల్లో ఇటు అధ్యాపకులు, ఇటు విద్యార్థులు ఎలా ముందుకు వెళ్లాలోనని తలలు పట్టుకుంటున్నారు.

పాత పాఠ్యపుస్తకాలే దిక్కాయె..

న్యూస్‌టుడే, సీతానగరం

- ఇద్దరు విద్యార్థులకు కలిపి అందజేత..
- గి.సం. గురుకుల కళాశాలల్లో సర్దుబాటు

జిల్లా వ్యాప్తంగా 22 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, 10 సాంఘిక సంక్షేమ, 6 గిరిజన సంక్షేమ కళాశాలలు ఉన్నాయి. కళాశాలల్లో 25 వేల మంది విద్యార్థులు ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్‌ఈసీ, వృత్తి విద్యా కోర్సులను అభ్యసిస్తున్నారు. ఏటా ఇంటర్ విద్యార్థులకు తెలుగు అకాడమీ ముద్రించిన పాఠ్యపుస్తకాలను అందించేవారు. గురుకులాల్లో పాత పుస్తకాల సేకరణను సిబ్బంది చేపట్టేవారు. కొత్త పుస్తకాలు వచ్చే వరకు వాటితో బోధన సాగించేవారు. ఇప్పుడు పాఠ్యపుస్తకాల కోసం ఎదురు చూస్తున్న విద్యార్థులకు నిరాశే ఎదురయింది. పాతవాటితోనే సరిపెట్టుకోవాలంటూ ఉన్నతాధికారుల నుంచి కబురు వచ్చింది. ఇక చేసేది లేక అందుబాటులో ఉన్న పాత పుస్తకాలతోనే సర్దుబాటు చేసేందుకు కళాశాల సిబ్బంది ఏర్పాట్లు చేపడుతున్నారు.

పాతవి ఎటూ చాలక...

జిల్లాల్లో గిరిజన సంక్షేమ గురుకుల కళాశాలలను జోగింపేట(సీతానగరం), పార్వతీపురం(కురుపాం), భద్రగిరి(గుమ్మలక్ష్మీపురం) పీ కోనవలస(పాచిపెంట)ల్లో నిర్వహిస్తున్నారు. వీటిలో పాత పుస్తకాల సేకరణ 50 శాతం వరకే జరిగింది. అందుబాటులో ఉన్న పుస్తకాలను ఇద్దరు విద్యార్థులకు ఒకటి చొప్పున పంచిపెట్టారు. ప్రధానంగా గణిత పాఠ్య పుస్తకాలు చదువుకునేందుకు వీలు లేకున్నాయి. మిగిలిన పాఠ్య పుస్తకాలు అనుకూలంగా ఉన్న ఇద్దరికి ఒక్కొక్కటి ఇవ్వడంతో ఇబ్బందులు తప్పడం లేదు.

బహిరంగ బజారులోనూ అరకొరే..

ఈ ఏడాది పాఠ్యపుస్తకాల పంపిణీ నిలిపివేస్తున్నామని రెండు నెలల తరువాత ఉన్నతాధికారులు సమాచారం ఇవ్వడంతో గురుకులాల అధ్యాపకులు అప్రమత్తమయ్యారు. బహిరంగ బజారులో పుస్తకాల వేటలో పడ్డారు. అప్పటికే ప్రయివేటు కళాశాలల యాజమాన్యాలు అందుబాటులో ఉన్న పాఠ్యపుస్తకాలను కొనుగోలు చేయడంతో అరకొరగానే లభ్యమవుతున్నాయి. కొన్ని చోట్ల పాఠ్యపుస్తకాలు లభ్యమైనా వాటి కొనుగోలుపై స్పష్టమైన ఆదేశాలు లేకపోవడంతో అధికారులు ఇరకాటంలో పడుతున్నారు.

సాంఘిక సంక్షేమ గురుకులాల్లో..

జిల్లాలో నిర్వహిస్తున్న పది సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలల్లో విద్యార్థులకు జూన్ నెలాఖరు నాటికి పాఠ్యపుస్తకాల పంపిణీ పూర్తి చేశారు. ఈ ఏడాది పాఠ్యపుస్తకాల ముద్రణ నిలిపివేయడంతో అధికారులు చొరవ తీసుకుని అందుబాటులో ఉన్న పాఠ్యపుస్తకాలను కొనుగోలు చేశారు. అలా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్ని కళాశాలలకు పుస్తకాలను సకాలంలో సరఫరా చేశారు.

ప్రతిపక్ష నేతగా జగన్ ఉండటం దురదృష్టకరం : మహంతి


మాట్లాడుతున్న తెదేపా జిల్లా అధ్యక్షుడు చిన్నంనాయుడు

పూసపాటిరేగ, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఏమైనా సమస్యలు ఉంటే ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాల్సిందిపోయి రాష్ట్ర అభివృద్ధికి అహిర్నిశలా పని చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును పనిగట్టుకుని తిట్టడం ప్రతిపక్ష నేతగా జగన్‌కు తగదని తెదేపా జిల్లా అధ్యక్షుడు మహంతి చిన్నంనాయుడు విమర్శించారు. గురువారం పూసపాటిరేగలో తెదేపా నాయకులు ఆకిరి ప్రసాదరావు, పిన్నింటి శ్రీనివాసరావు, మల్లేసు పసుపులేటి శ్రీనివాసరావులతో కలిసి విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రతిపక్ష నేతగా జగన్ ఉండడం దురదృష్టకరమన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి పనితనాన్ని చూసి ఓర్వ లేకే నోటికొచ్చిన విధంగా దుర్భాషలాడడం తగదన్నారు. జగన్ నోటికొచ్చినట్లు మాట్లాడుతున్న విషయాలన్నింటినీ ప్రజలు గమనిస్తున్నారని, వారే తగిన బుద్ధి చెబుతారన్నారు.

దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి



మాట్లాడుతున్న కార్యదర్శి జాన్

విజయనగరం కోట, న్యూస్‌టుడే: దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని జిల్లా క్రైస్తవ సంక్షేమ సంఘం కార్యదర్శి ఆర్. ఎస్. జాన్ కోరారు. గురువారం కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన బ్లాక్‌డే సమావేశంలో ఆయన మాట్లాడారు. దళిత క్రైస్తవులు వివక్షకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మత స్వేచ్ఛను హరిస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఎస్సీ హోదా కల్పిస్తామని హామీ ఇచ్చారని, ఈ హామిని అమలు చేయాలని కోరారు. ఈ విషయంలో దళిత క్రైస్తవుల మనోభావాలను రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. నిరసన అనంతరం డీఆర్వో సాల్మన్ రాజ్‌కుమార్‌కు వినతిపత్రం అందించారు. నాయకులు పి. సంజీవరావు, ఆర్. మధుమనోహర్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ యాంత్రీకరణకు రూ.12.23 కోట్లు

కొత్తవలస, న్యూస్‌టుడే: వ్యవసాయ యాంత్రీకరణ కోసం రాయితీపై రైతులకు వ్యవసాయ పనిముట్లు అందించడానికి జిల్లాకు రూ. 12. 23 కోట్లు ప్రభుత్వం కేటాయించినట్లు వ్యవసాయశాఖ జిల్లా సంయుక్త సంచాలకులు జీఎస్ఎన్ఎస్ లీలావతి చెప్పారు. కొత్తవలస ఏడీఏ కార్యాలయంలో గురువారం ఆమె విలేకరులతో మాట్లాడారు. ఎస్‌డీపీలో రూ. 7. 95 కోట్లు, ఎస్ఎంఏఎంలో రూ. 4. 28 కోట్లు జిల్లాకు కేటాయించారని వివరించారు. ఈ మేరకు మండలాల వారీగా కేటాయింపులు చేశామని చెప్పారు. 'మీసేవ'లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా ఈ ఏడాది ఖరీఫ్‌లో జిల్లాలో ప్రధానపంట వరిసాగు మందకొడిగా సాగుతోందని చెప్పారు. జులై నెలలో వర్షాలు సరిగా లేక ఈ పరిస్థితి నెలకొందన్నారు. జులైలో సాధారణ వర్షపాతం కన్నా 30 మి. మీ. తక్కువగా ఉందన్నారు. ఆగస్టులో ఒకటో తేదీ నుంచి 9వ తేదీ వరకు 353. 8 మి. మీ. ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా 294. 4 మి. మీ. మాత్రమే కురిసిందని చెప్పారు. ఈ తొమ్మిది రోజులు సాధారణ వర్షపాతం కన్నా 16. 8 మి. మీ. తక్కువ నమోదైందని తెలిపారు. జులైలో ఎప్పుడూ వర్షాలు ఎక్కువగా కురిసేవని ఈ సంవత్సరం మాత్రమే ఆశాజనకంగా కురవలేదన్నారు. 14 మండలాల్లో వర్షపాతం చాలా తక్కువగా ఉందన్నారు. జిల్లా మొత్తం మీద 1,18,000 హెక్టార్ల వరి సాధారణ విస్తీర్ణానికి ఇంతవరకు సుమారు 20 వేల హెక్టార్లలో నాట్లు పడ్డాయని చెప్పారు. అన్నిరకాల పంటలు కలిపి 1,92,000 హెక్టార్ల సాధారణ విస్తీర్ణానికి ఇప్పటికి 70 వేల హెక్టార్లలో వేశారని తెలిపారు. ఇందులో పత్తి సాధారణ విస్తీర్ణం 15 వేల హెక్టార్లకి 12 వేలు, చెరకు 14,864 హెక్టార్లకి 11,900, మొక్కజొన్న 14,784 హెక్టార్లకి 13,651 హెక్టార్లలో వేశారని వివరించారు. జిల్లాలో ఖరీఫ్‌లో సుమారు 16 వేల హెక్టార్లు, రబీలో 18 వేలు హెక్టార్ల వరకు మొక్కజొన్న సాగు చేస్తున్నారని తెలిపారు. వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా ప్రత్యామ్నాయ ప్రణాళిక తయారు చేసి ప్రభుత్వానికి పంపినట్లు తెలిపారు. ఈ నెల 12, 13వ తేదీల్లో భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నట్లు సమాచారం అందిందని చెప్పారు. ఇదేగనక జరిగితే ఖరీఫ్ సాగుకి ఈ వర్షాలు బాగా ఉపయోగపడతాయన్నారు. కొత్తవలస ఏడీఏ కె. మహరాజన్ ఉన్నారు.

అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి నిధుల కొరత లేదు


కేంద్రంలో సిబ్బందితో మాట్లాడుతున్న పి.డి. రాబర్ట్స్

జామి, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి నిధులు సిద్ధంగా ఉన్నట్లు స్త్రీశిశు సంక్షేమశాఖ పి. డి. రాబర్ట్స్ తెలిపారు. జామిలో 1, 7 అంగన్‌వాడీ కేంద్రాలను గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తనను కలిసిన విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో 596 అంగన్‌వాడీ కేంద్రాలు మంజూరు కాగా వీటిలో 154 నిర్మాణం పూర్తయినట్లు తెలిపారు. ఇంకా 168 భవనాల నిర్మాణం ప్రారంభం కాలేదన్నారు. మిగిలినవి నిర్మాణ దశలో ఉన్నాయన్నారు. వీటి నిర్మాణానికి ఉపాధిహామీ నిధులు రూ. 5 లక్షలు కాగా స్త్రీశిశు సంక్షేమశాఖ రూ. 2 లక్షలు మంజూరు చేస్తుందన్నారు. చాలా గ్రామాల్లో సర్పంచులు ఈ భవన నిర్మాణాలకు ముందుకు రావడం లేదని, ఈ సమస్యను పరిష్కరించడానికి జిల్లా పంచాయతీ అధికారితో మాట్లాడామన్నారు. డీపీఓ ఆదేశాల మేరకు మండలాల్లో ఈఓపీఆర్డీలు వీటిని వేగవంతం చేయడానికి చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. 486 అంగన్‌వాడీ కేంద్రాల్లో మరగుదొడ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు చెప్పారు. క్షేత్ర స్థాయిలో కేంద్రాల పనితీరు తెలుసుకోవడానికి ఆకస్మిక తనిఖీలు చేస్తున్నామన్నారు. కేంద్రాల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తంచేశారు. ఎస్. కోట ఐ. సి. డి. ఎస్. ప్రాజెక్టు అధికారిణి శాంతికుమారి, కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలగాలను బీసీల్లో చేర్చాలి


సమావేశంలో మాట్లాడుతున్న ప్రసాదరావు

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: తెలగాలను బీసీల్లో చేర్పించడమంటే విద్య, ఉద్యోగాల వరకే పరిమితం చేయడం కాదని రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని, అప్పుడే తగిన గుర్తింపు ఇచ్చినట్లవుతుందని తెలగా సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షులు చనమల్ల ప్రసాదరావు పేర్కొన్నారు. గురువారం ఆయన లక్కవరపుకోట వచ్చారు. తెలగాలతో సమావేశమై మాట్లాడారు. రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి అచ్చెన్నాయుడు రిజర్వేషన్లు అంటే రాజకీయ రిజర్వేషన్లు కాదని అంటున్నారని ఈ మాట సరికాదని చెప్పారు. రిజర్వేషన్లు కల్పించడం అంటే అన్ని రంగాలకు వర్తింపు ఉండాలన్నారు. అందుకు అనుగుణంగా చర్యలు ప్రభుత్వం తీసుకోవాలన్నారు. లేకుంటే ఉద్యమ స్ఫూర్తితో ముందుకు వెళ్తామన్నారు. రిజర్వేషన్ల వ్యవహారం గురించి జనసేన అధినేత పవన్‌కల్యాణ్ చొరవ చూపాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం ఇద్దరినీ ఒకచోట సమావేశపరచి చర్చించాలన్నారు. కాపు కార్పొరేషన్ ద్వారా జిల్లాలో మొదటి విడత 2400 మందికి, రెండవ విడత 800 మందికి రుణాలు ఇస్తామని చెప్పినా కనీస స్థాయిలో కూడా లక్ష్యాలు నెరవేరలేదని చెప్పారు. మరలా ఇప్పుడు మూడవ విడత 1300 మంది నుంచి దరఖాస్తులు తీసుకున్నారన్నారు. జన్మభూమి కమిటీలు, బ్యాంకుల అంగీకారంతో సంబంధం లేకుండా రాయితీ రుణాలు మంజూరు చేయాలన్నారు. ముద్రగడ పాదయాత్ర అడ్డుకోవడం సరైన విధానం కాదన్నారు. ఆయన వెంట విజయనగరం పట్టణ తెలగా సంక్షేమ సంఘ అధ్యక్షురాలు యామల పద్మజ, పలువురు తెలగాలు పాల్గొన్నారు.

తాటిపూడి స్పిల్‌వే మరమ్మతుకు చర్యలు

తాటిపూడి(గంట్యాడ/ గంట్యాడ గ్రామీణం), న్యూస్‌టుడే: తాటిపూడి జలాశయం స్పిల్‌వే మరమ్మతుకు అధికారులు చర్యలు చేపట్టారు. స్పిల్‌వే పనులు చేపట్టడానికి గురువారం మెకానికల్ అధికారుల బృందం స్పిల్‌వేను పరిశీలించింది. ఈ ఏడాది జనవరి 21న తాటిపూడి తలుపులు ఒక్కసారిగా పైకి లేవడంతో జలాశయంలో నీరు ఏటిలోకి వృథాగా పోయింది. ఈ సంఘటనలో ఇద్దరు వ్యక్తులు మృతిచెందిన విషయం తెలిసిందే. తీవ్ర సంచలనం సృష్టించిన ఈ సంఘటనపై కలెక్టర్ వివేక్‌యాదవ్ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జలాశయం నీటిమట్టం 278 అడుగులకు తగ్గడంతో స్పిల్‌వే మరమ్మతులు చేపట్టడానికి అనుమతి ఇవ్వాలని కలెక్టర్‌ను కోరారు. ఈ మేరకు నిధులు మంజూరుకు అంగీకరించడంతో గురువారం మెకానికల్ సబ్‌డివిజినల్ ఇంజినీర్ నాగేశ్వర్రావు, ఇరిగేషన్ డీఈ ఎల్. గోవిందరావు, తాటిపూడి ఏఈ వీవీకే మూర్తి, మెకానికల్ సిబ్బంది నాగేష్‌లు స్పిల్‌వేను పరిశీలించారు. స్పిల్‌వే తలుపులకు గ్రీజు పెట్టడం, రోలర్సు సరిచేయడం, బేరింగ్సు బాగు చేయనున్నట్లు తెలిపారు. రంగులు వేయనున్నట్లు చెప్పారు. ఈ వారంలో పనులు ప్రారంభించనున్నట్లు డీఈ గోవిందరావు తెలిపారు.

విద్యార్థులకు సకాలంలో ఉపకారవేతనాలు అందించాలి

విజయనగరం కోట, న్యూస్‌టుడే: కళాశాల యాజమాన్యాలు విద్యార్థులకు సకాలంలో ఉపకారవేతనాలు అందేలా వారిచే జ్ఞానభూమి అంతర్జాలంలో దరఖాస్తు చేయించాలని జేసీ-2 నాగేశ్వరరావు కోరారు. గురువారం సాయంత్రం విజయనగరంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం విద్యార్థులకు ఉపకారవేతనాలు అందిస్తుందని కళాశాల ప్రినిపాళ్లు ఈ విషయంలో పూర్తి శ్రద్ధ కనబర్చాలని కోరారు. ఎటువంటి సందేహాలు ఉన్నా సాంఘిక, బీసీ సంక్షేమ శాఖల అధికారులను సంప్రదించాలని, ఈ రెండు శాఖల అధికారులు అర్హులైన విద్యార్థులకు ఉపకారవేతనాలు వేగంగా అందే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. సాంఘిక సంక్షేమ శాఖ డీడీ రాజ్‌కుమార్, బీసీ సంక్షేమాధికారి కుషుబూకోఠారి, ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు పాల్గొన్నారు.

మృత వీరుల ఆశయాలు సాధించాలి

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన మాలమృత వీరుల ఆశయాల సాధనకు ఎస్సీలంతా ఐక్యతతో కృషి చేయాలని మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి లోగిశ రామకృష్ణ పిలుపునిచ్చారు. చిన్నపల్లివారి వీధిలో మాలమహానాడు కార్యాలయంలో గురువారం మాలమృతవీరుల సంస్మరణ సభ నిర్వహించారు. మృతవీరులు శేషయ్య, నారాయణ, సత్యనారాయణ, పి.వి.రావు చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ 1997 ఆగస్టు 11న చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్లి ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ర్యాలీ చేస్తున్న కార్యకర్తలపై అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కాల్పులు జరిపించి మరీ ఉద్యమాన్ని అణగదొక్కి అనేక మంది ప్రాణాలు బలితీసుకున్నారన్నారు. జాతి భవిష్యత్తు కాపాడటం కోసం ప్రాణాలు అర్పించిన వారిని స్మరిస్తూ వారి ఆశయ సాధనకు పని చేయాలన్నారు. మాలమహానాడు నాయకులు శంకర్రావు, దుర్గారావు, దుర్గాప్రసాద్, శ్రీదేవి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.


పి.వి.రావు చిత్ర పటానికి అంజలి ఘటిస్తున్న మాలమహానాడు నాయకులు

నేడు భోగాపురానికి శ్రీరాజీవ్ జ్యోతి సద్భావన యాత్ర

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: విజయనగరం జిల్లా భోగాపురానికి శుక్రవారం 26వ శ్రీరాజీవ్ జ్యోతి సద్భావన యాత్ర రానుందని డీసీసీ అధ్యక్షుడు యడ్ల ఆదిరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ యాత్ర తమిళనాడులోని దివంగత రాజీవ్‌గాంధీ మరణించిన శ్రీపెరంబుదూర్ నుంచి బయలుదేరి, దిల్లీలోని రాజీవ్‌గాంధీ సమాధి వీరభూమి వరకు కొనసాగుతుందన్నారు. ఈ యాత్రను భోగాపురం జాతీయ రహదారిపైన జిల్లా కాంగ్రెస్ పార్టీ స్వాగతం పలుకుతుందన్నారు. దీనికి నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలన్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ధనాభివృద్ధికి శ్రావణ శుక్రవారం రోజు ఏం చేయాలి? వాస్తు దోషాలను సులభంగా తొలగించుకోవడం ఎలా?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: నువ్వే కావాలి (తరుణ్, రిచా).

మధ్యాహ్నం

12-00: అభి'రుచి': ఘుమఘుమలు 'కాజూ మటర్ పన్నీర్', మీచేతి వంట 'బీట్‌రూట్ కుర్మా', 'గోబీ పుదీనా రైస్', జస్ట్ ఎ మినిట్ 'కొబ్బరి నువ్వుల బర్ఫీ' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: వీర (రిపీట్), 05-30: ఆడాళ్లా మజాకా! (హైదరాబాద్ - సఫిల్‌గూడ అతివలు ఉత్సాహంగా పాల్గొన్న గేమ్ షో...), 06-00: శ్రీభాగవతం (భక్తిరసాత్మక దృశ్యకావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్: కంప్లీట్ కామెడీ షో, 10-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సాటైం..

ఈటీవీ ప్లస్

ఉదయం
11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం
12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 గీత...సుబ్రమణ్యం రిపీట్
01:15 ఎవడి గోల వాడిదే రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 పటాస్ పంచెస్
సాయంత్రం
04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 ఈ-జంక్షన్ రిపీట్
09:00 పటాస్ రిపీట్
09:30 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు
09:45 టాప్స్
10:00 గీత...సుబ్రమణ్యం
10:15 ఎవడి గోల వాడిదే
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ. 6:00, సా. 5:00 రా. 11:00)
★ ఆయుష్ (ఉ. 6:30)
★ యోగమంత్ర (ఉ. 7:00, సా. 5:30, రా. 10:30,11:30)
★ హెల్దీ & టేస్టీ – హెల్దీ డయాబెటిక్ (ఉ. 7:30)
★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
★ హెల్దీ & టేస్టీ - (ఉ. 8:30, మ. 1:00, సా. 6:00, రా. 8:30)
★ డా. ఈటీవీ – (ఉ. 9:00, 11.00, మ. 3:30, రా. 7:30)
★ జీవనరేఖ చైల్డ్ కేర్ - (ఉ. 9:30)
★ బాడీ మైండ్ & సోల్ - సుఖజీవనం (ఉ. 10:00)
★ ఆరోగ్యమస్తు - (ఉ. 10:30, మ. 1:30, 3:00, రా. 9:00)
★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
★ హోమియో - (మ. 2:00, రా. 7:00)
★ లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (మ. 2:30, సా. 4:00, రా. 9:30).

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: దొంగగారి దొంగ పెళ్లాం (కృష్ణ, విజయశాంతి), 10-00: మార్నింగ్ షో: అమరజీవి(ఏన్నార్,జయప్రద), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: అమ్మో ! ఒకటో తారీఖు (శ్రీకాంత్, రాశి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: చట్టం (రాంకీ, విజయశాంతి), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: భక్తపోతన (నాగయ్య), 10-00: సెకండ్ షో: అల్లుడుగారూ జిందాబాద్ (శోభన్‌బాబు).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - చికెన్ మసాలా ఇడ్లీ శాండ్విచ్ & హార్స్ గ్రామ్ ఫ్రైడ్ రైస్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – రాగి నువ్వుల కజ్జికాయలు & వామాకు నువ్వుల బజ్జీ, ఉ.9.30: పిండివంటలు, ప్రసాదాలు – నవరతన్ లడ్డు & గుమ్మడిపండు చలిమిడి, ఉ.10.00, రా.7:00: అతిథి – మీ ఇంటింటి నేస్తం, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – హోమ్ మేడ్ సెరిలాక్, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ – పీనట్ బట్టర్, ఉ.11.30, రా.8:00: బాబాయ్ హోటల్ - గోధుమ ప్రసాదం & పూర్ణం బూరెలు, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - నువ్వుల పప్పు చెక్కలు, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – చంద్రకాంత గవ్వలు, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - బంగాళదుంప పర్వల్ కూరగాయల వేపుడు, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - ఫ్రైడ్ గోబీ గార్లిక్, మ.1.00: వావ్ ఏమి రుచి (జర్మన్ క్యూసైన్) – కోకోనట్ కర్రీ ఫ్రైడ్ చికెన్ & స్టిర్ ఫ్రైడ్ వెజిటబుల్స్ ఇన్ కోకోనట్ మిల్క్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) మొక్కజొన్న పొట్లాలు, మ.1.45, రా.7.30: రోడ్ సైడ్ రుచులు, మ.2.15, రా.10.30: డిజైనర్ డిష్ – చికెన్ స్ట్రిప్స్ (ఒవెన్ స్పెషల్), మ.2.30: చోటా షెఫ్ – శెనగపప్పు పాయసం, సా.5.15: స్నాక్స్ – గుమ్మడి బిల్లలు.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360 ⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ మహాలక్ష్మి ఆలయం, కొల్హాపూర్, మహారాష్ట్ర, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ(రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ⁰, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360 ⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ మహంకాళి దేవాలయం, తూప్రాన్, మెదక్ జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 11-08-2017

SVBC: **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (అభిషేకం), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - మహాలక్ష్మి, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 లైవ్ అమ్మవారి అభిషేకం, **సాయంత్రం:** 00-00 లలితాసహస్రనామస్తోత్ర పారాయణం, 04-30 మహాలక్ష్మి వైభవం - ప్రవచనం - చక్రవర్తి రంగనాథ్, 05-00 లైవ్ ఎస్.డి. సేవ తిరుమల, 06-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుచూర్, 06-30 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + లక్ష్మీ నృసింహ కల్యాణోత్సవం, 08-00 భక్తుల అనుభవాలు, 08-30 మహాలక్ష్మి వైభవం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - పెద్దింట్లమ్మవారు - కొల్లేటికొండ, 09-30 శ్రీ దేవీ సప్తశతి - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం

భక్తి TV: **ఉదయం:** 06-00 శ్రీలక్ష్మి అభిషేకం (లైవ్), 7-00 అర్చన, 7-30 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 శ్రావణ శుక్రవార వైభవం (లైవ్), 09-00 లక్ష్మీ కటాక్షం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 05-30 శ్రీ లలితాసహస్రం, 06-00 శ్రీపురం గోపూజ (లైవ్), **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 పరిహారం, 09-00 లక్ష్మీ కటాక్షం, 09-30 లక్ష్మీ వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

Zee Telugu: **ఉదయం:** 07-30 అభిషేకం, 08-00 సినిమా: బ్రదర్స్, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కాబండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం (రిపీట్), 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 పున్నాగ, 09-00 కల్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: సౌఖ్యం.

Maa: **ఉదయం:** 06-30 సిల్వర్‌స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 దిన ఫలం - రాశి ఫలాలు, 08-30 ఫన్ టైమ్, 09-00 సినిమా: చంద్రముఖి, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 సంసారం ఒక చదరంగం, 02-00 కుంకుమపువ్వు, 02-30 బిగ్ బాస్ రిపీట్, 03-30 సినిమా: మనమంతా, **సాయంత్రం:** 05-30 ఒకే జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

GEMINI: **ఉదయం:** 06-00 టెలీషాపింగ్, 06-30 శ్రీ కరుణామయి దేవీ వైభవం, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: శ్వేతనాగు, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: దిల్, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని-2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: దృశ్యం.

HBO: ఉదయం: 06-00 న్యూ ఇయర్స్ ఈవ్, 08-18 లైట్స్ అవుట్, 09-42 ఫుల్ మెటల్ జాకెట్, 11-27 టీనేజ్ మూటెంట్ నింజా టర్టెల్స్, మధ్యాహ్నం: 01-22 స్టార్ ట్రెక్ ఇంటూ డార్క్‌నెస్, 03-46 స్టెప్ అప్, సాయంత్రం: 05-27 షావోలిన్ సాకర్, 07-08 విస్కీ టాంగో ఫాక్స్‌ట్రాట్, రాత్రి: 09-00 కుంగ్ ఫూ పాండా 2.

పచ్చిరొట్ట సాగుతో పచ్చని పంటలు

రైతులు తాము సాగు చేస్తున్న పైర్లలో విచక్షణ రహితంగా రసాయనిక ఎరువులు, క్రిమి సంహారక మందుల వినియోగంతో భూములు సారం కోల్పోతున్నాయి. పంట దిగుబడులు తగ్గి రైతు ఆర్థికంగా నష్టపోతున్నాడు. ఈ తరుణంలో భూసారం పెంచాలంటే రైతులు సేంద్రియ ఎరువుల సాగుపై దృష్టి పెట్టాలి. ప్రభుత్వం కూడా ఆ దిశగా ప్రయత్నాలు చేపట్టింది. రాయితీపై పచ్చిరొట్ట విత్తనాలు, వానపాముల ఎరువు తయారీ యూనిట్లు తదితరాలు రైతులకు అందుబాటులో ఉంచింది.


కట్టె జనుము పైరు

★ తక్కువ ఖర్చుతో పచ్చిరొట్ట విత్తనాలు చల్లుకుని పచ్చని పైర్లు పెంచవచ్చు. ఖరీఫ్ సాగుకు ముందుగా పచ్చిరొట్ట పైర్ల సాగు చేపట్టి, ఆ తరువాత ముఖ్య పంటలు సాగు చేస్తే.. నాణ్యమైన దిగుబడులు రాబట్టుకోవడంతో పాటు రసాయనిక ఎరువుల వినియోగం తగ్గి రైతుకు పెట్టుబడి ఖర్చులు ఆదా అవుతాయి. భూసారం పెరిగి తద్వారా ఆరోగ్యకరమైన పంటలు పండి, ప్రజలకు ఆరోగ్యం చేకూరుతుంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు వ్యవసాయశాఖ పచ్చిరొట్ట సాగుపై రైతుల్లో అవగాహన కల్పించే చర్యలు చేపట్టింది. పచ్చిరొట్ట విత్తనాలైన జీలుగ 12 కిలోలు, కట్టె జనుము 16 కిలోలు ఒక ఎకరాకు వేయాలని వ్యవసాయాధికార్లు సూచిస్తున్నారు. అందులో భాగంగా వ్యవసాయశాఖ పచ్చిరొట్ట విత్తనాలను రాయితీపై రైతులకు అందించింది.

★ వెదజల్లే విధానంలో పచ్చిరొట్ట పైర్లు సాగు చేపట్టేందుకు అవకాశం లేదు. కేవలం దమ్ము చేసి నాట్లు వేసే పొలంలో మాత్రమే పచ్చిరొట్ట సాగు చేపట్టాలి. తొలకరి వర్షాల ప్రారంభంలో పొలాన్ని దున్ని పచ్చిరొట్ట విత్తనాలు చల్లాలి. ఊడ్పులకు ముందుగా ఏపుగా పెరిగిన పచ్చిరొట్ట మొక్కలను దమ్ముచేసి, వారం పాటు బాగా కుళ్లనిచ్చి ఆ తరువాత నాట్లు వేసుకుంటే పైర్లు ఆరోగ్యవంతంగా పెరుగుతాయి. పచ్చిరొట్ట సాగుచేసిన పొలాల్లో చీడపీడల తాకిడి తక్కువగా ఉండి, పైర్లు ఆరోగ్యవంతగా పెరిగి నాణ్యమైన అధిక దిగుబడులు వస్తాయని వ్యవసాయశాఖ సూచిస్తోంది.

'75 శాతం రాయితీపై జీలుగ, కట్టెజనుము విత్తనాలను రైతులకు అందించాం. చాలా మంది రైతులు ఆసక్తి కనబరిచి పచ్చిరొట్ట సాగు చేపట్టారు. పచ్చిరొట్ట పైర్లను పూత దశలో కలియదున్నితే భూసారం పెరుగుతుంది. పైర్లకు అవసరమైన సూక్ష్మపోషకాల లభ్యత పెరిగి, నాణ్యమైన దిగుబడులు రాబట్టుకోవచ్చు. సాధారణం కంటే పచ్చిరొట్ట సాగుచేసిన పైర్లలో పంట దిగుబడులు అధికంగా ఉంటాయ'ని వ్యవసాయాధికారి వి.శ్రీనివాసరావు చెప్పారు.

– న్యూస్‌టుడే, నరసన్నపేట గ్రామీణం

చెరకులో లద్దె పురుగుల నివారణ

చెరకు సాగులో లద్దె పురుగు వల్ల పంటకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది. ఈ పురుగు నివారణకు ముందుగానే చర్యలు చేపడితే పంటను కాపాడుకోవచ్చని పశ్చిమగోదావరి జిల్లా టి.నరసాపురం మండల వ్యవసాయాధికారి డి.ముత్యాలరావు తెలిపారు.


లద్దె పురుగులు ఆశించడంతో ఎండుతున్న చెరకు పంట

చెరకు సాగులో తేమ వల్ల లద్దెపురుగు ఆశిస్తుంది. తేమ తక్కువైన సమయంలో మొక్క మొదలుకు వెళ్లి అక్కడ చెరకు వేర్లను తిని బతుకుతుంది. అక్కడే గుడ్లు పెట్టి సంతతిని పెంచటం వల్ల మొత్తం చెరకు పొలం ఎండిపోతుంది. ఈ పురుగు నివారణకు.. ముందుగా దుక్కిలో ఫోరేట్ గుళికలు 8 కిలోలు వేసి నీరు పెట్టాలి లేదా నాటిన నెలరోజుల్లోపు సాళ్ల మధ్య గుళికలు వేసి నీరు పెట్టడం వల్ల లద్దె పురుగు ఆశించదు. పైరు పెరిగాక లద్దె పురుగు బెడద ఉంటే చేలో బాగా నీరు నిల్వ ఉండేలా చేసి అందులో ఎకరాకు మూడు లీటర్ల ఇంజిన్‌లో వాడిన ఆయిల్(మడ్డి ఆయిల్)ను ఎకరాకు మూడు లీటర్లు చల్లటం వల్ల పురుగు చనిపోతుంది.

– న్యూస్‌టుడే, టి.నరసాపురం (ప.గో.జిల్లా)

జనరల్ స్టడీస్
భారతదేశ చరిత్ర



★ స్వామి వివేకానందుడు 'అన్ని జాతుల్లో ఉన్న పేదలే నేను విశ్వసించే ఏకైక దైవం' అని పేర్కొన్నారు.

★ 1893 లో అమెరికాలోని చికాగో నగరంలో జరిగిన కార్యక్రమంలో స్వామి వివేకానంద హిందూ మత గొప్పతనం గురించి ప్రసంగించారు.

ప్రతిభ

'సతి' విధానాన్ని రద్దు చేసింది ఎవరు..?

సాంఘిక, మత సంస్కరణలు ఉద్యమాలు

1. 1828 లో బ్రహ్మసమాజాన్ని స్థాపించింది ఎవరు?
1) దయానంద సరస్వతి
2) కేశవ చంద్రసేన్
3) దేవేంద్రనాథ్ ఠాగూర్
4) రాజా రామమోహన్‌రాయ్

2. బ్రహ్మ సమాజానికి కార్యదర్శిగా పని చేసిన వ్యక్తి ఎవరు?
1) కేశవ చంద్రసేన్ 2) రామచంద్ర విద్యావాగీష్
3) దేవేంద్రనాథ్ ఠాగూర్ 4) తారాచంద్

3. రాజా రామమోహన్‌రాయ్ కృషి ఫలితంగా 1829 లో సతి విధానాన్ని రద్దు చేసింది ఎవరు?
1) విలియం జోన్స్ 2) విలియం స్లీమెన్
3) విలియం బెంటింక్ 4) లార్డ్ డల్హౌసీ

4. రాయ్ జీవిత కథను రాసింది ఎవరు?
1) సోఫియా డాబ్సన్ కోలెట్ 2) విలియం డిగ్బీ
3) హెన్రీ డెరీజియో 4) తారాచంద్

5. బ్రహ్మధర్మం అనే గ్రంథాన్ని రచించింది ఎవరు?
1) దేవేంద్రనాథ్ ఠాగూర్ 2) ద్వారకానాథ్ ఠాగూర్
3) రవీంద్రనాథ్ ఠాగూర్ 4) ఎవరూ కాదు

6. 1872 లో స్వదేశస్తుల వివాహ చట్టం రావడానికి కృషి చేసిన భారతీయుడు ఎవరు?
1) రాజా రామమోహన్‌రాయ్
2) కేశవ చంద్రసేన్
3) ఈశ్వరచంద్ర విద్యాసాగర్
4) రామచంద్ర విద్యావాగీష్

7. భారతదేశంలో తొలి కార్మిక పత్రిక 'శ్రమజీవి'ని ఎవరు స్థాపించారు?
1) బాబూ శశిపాద బెనర్జీ 2) కేశవ చంద్రసేన్
3) ఆత్మారాం పాండురంగ
4) ఈశ్వరచంద్ర విద్యాసాగర్

8. ఈశ్వరచంద్ర విద్యాసాగర్ కృషి ఫలితంగా చేసిన చట్టం?
1) సతి రద్దు చట్టం
2) బాల్య వివాహాల నిషేధ చట్టం
3) నరబలి రద్దు చట్టం
4) వితంతు పునర్వివాహ చట్టం

9. భారతదేశంలో తొలి వితంతు పునర్వివాహం 1856 లో ఏ నగరంలో జరిగింది?
1) రాజమండ్రి 2) కాకినాడ 3) కలకత్తా 4) బొంబాయి

10. దక్కన్ ఎడ్యుకేషనల్ సొసైటీని స్థాపించింది ఎవరు?
1) ఆత్మారాం పాండురంగ 2) ఎం.జి. రనడే
3) ఆర్.జి. భండార్కర్ 4) పండిత రమాబాయి

11. 1873 లో సాధారణ ధర్మసభను స్థాపించింది ఎవరు?
1) ఆనందమోహన్ బోస్ 2) కేశవ చంద్రసేన్
3) బాబూ శశిపాద బెనర్జీ 4) శివనాథశాస్త్రి

12. సులభ్ సమాచార్ పత్రికను నడిపింది ఎవరు?
1) బాబూ శశిపాద బెనర్జీ 2) కేశవ చంద్రసేన్
3) దేవేంద్రనాథ్ ఠాగూర్ 4) ఎవరూ కాదు

13. వితంతు వివేకం, బెంగాల్ చరిత్ర లాంటి గ్రంథాలను రచించింది ఎవరు?
1) ఈశ్వరచంద్ర విద్యాసాగర్
2) రాజా రామమోహన్‌రాయ్
3) కేశవ చంద్రసేన్ 4) శశిపాద బెనర్జీ

14. దేవదాసీ వ్యవస్థ నిర్మూలనకు కృషి చేసింది ఎవరు?
1) కేశవ చంద్రసేన్
2) రఘుపతి వెంకటరత్నం నాయుడు
3) కందుకూరి వీరేశలింగం 4) సత్యమూర్తి

15. బొంబాయిలో 'శారదాసదన్'ను స్థాపించింది ఎవరు?
1) సావిత్రిబాయి పూలే
2) పండిత రమాబాయి సరస్వతి
3) తారాబాయి షిండే 4) ఉన్నవ లక్ష్మీబాయమ్మ

16. 'లోకహితవాది'గా పేరొందిన వ్యక్తి ఎవరు?
1) రఘుపతి వెంకటరత్నం 2) రఘుపతి వెంకయ్య
3) కందుకూరి వీరేశలింగం
4) గోపాల్ హరిదేశ్‌ముఖ్

మీ అభిప్రాయాలు పంపాల్సిన ఈమెయిల్ ఐడీ
pratibhadesk@eenadu.net



- రచయిత
బి. నాగరాజు
అసిస్టెంట్ ప్రొఫెసర్

17. కిందివారిలో విభిన్నమైన వారిని గుర్తించండి.
1) డి.కె. కార్వే 2) ఆత్మారాం పాండురంగ
3) ఎం.జి. రనడే 4) ఆర్.జి. భండార్కర్

18. 'వేదాలకు మరలండి' అనే నినాదాన్ని ఇచ్చినవారు?
1) స్వామి వివేకానంద 2) స్వామి విరజానంద
3) స్వామి దయానంద 4) రాజా రామమోహన్‌రాయ్

19. దయానంద సరస్వతికి సంబంధించి సరికానిది ఏది?
1) సత్యార్థ ప్రకాశిక గ్రంథాన్ని రచించారు
2) సాంఘిక శుద్ధి ఉద్యమాన్ని నడిపారు
3) బోధనలు హిందీలో, రచనలు సంస్కృతంలో సాగాయి
4) అన్నీ సరైనవే

20. ఆర్య సమాజ గురుకులశాఖ ప్రధాన కేంద్రం ఏది?
1) కేధారినాథ్ 2) హరిద్వార్
3) లాహోర్ 4) గంగోత్రి

21. దయానందుడి అనంతరం ఆర్య సమాజాన్ని నడిపింది, నాయకత్వం వహించింది ఎవరు?
1) లాలా లజపతిరాయ్ 2) లాలా హంసరాజ్
3) స్వామి విరజానంద 4) స్వామి శ్రద్ధానంద

22. 'పురోహితులు మహా అపవిత్రులు, పండితులు పురోహితుల కన్నా భ్రష్టులు, అజ్ఞానులు' అన్నదెవరు?
1) స్వామి శ్రద్ధానంద 2) లాలా లజపతిరాయ్
3) గోపాల్ హరిదేశ్‌ముఖ్ 4) ఎం.జి. రనడే

23. దయానంద్ ఆంగ్లో వైదిక కళాశాలను ఎక్కడ స్థాపించారు?
1) హరిద్వార్ 2) లాహోర్
3) పెషావర్ 4) అడయార్

24. 'నదులన్నీ సముద్రంలో కలిసినట్లే, మతాలన్నీ భగవంతుడిలో విలీనమవుతాయి' అన్నదెవరు?
1) స్వామి దయానంద 2) స్వామి వివేకానంద
3) రామకృష్ణ పరమహంస 4) అనిబిసెంట్

25. 'ప్రబుద్ధ భారత్' అనే ఆంగ్ల పత్రికను నిర్వహించింది ఎవరు?
1) స్వామి వివేకానంద 2) రామకృష్ణ పరమహంస
3) శిశిర్‌కుమార్ ఘోష్ 4) కేశవ చంద్రసేన్

26. 1878 లో సాధారణ బ్రహ్మ సమాజాన్ని స్థాపించింది ఎవరు?
1) శివనాథశాస్త్రి 2) ఆనంద్‌మోహన్ బోస్
3) 1, 2 4) ఎవరూ కాదు

27. 1875 లో అమెరికాలోని ఏ నగరంలో దివ్యజ్ఞాన సమాజాన్ని స్థాపించారు?
1) శాన్‌ఫ్రాన్సిస్కో 2) వాషింగ్టన్
3) న్యూయార్క్ 4) మిసిసిపి

28. అలీఘర్ ఉద్యమాన్ని నిర్వహించింది ఎవరు?
1) సర్ సయ్యద్ అహ్మద్‌ఖాన్
2) నవాబ్ అబ్దుల్ లతీఫ్
3) ధర్మ్‌నిజామి 4) షరియతుల్లా

29. 'సుందర భారత వధువుకు హిందువులు, ముస్లింలు రెండు కన్నుల లాంటి వారు' అన్నదెవరు?
1) జిన్నా 2) సయ్యద్ అహ్మద్‌ఖాన్
3) మహ్మద్ ఇక్బాల్ 4) మౌలానా అబ్దుల్ కలాం

30. నామ్‌ధారీ ఉద్యమానికి నాయకుడు ఎవరు?
1) భాయి దయాల్‌సింగ్ 2) భాయి దర్బార్‌సింగ్
3) భాయి రాంసింగ్ 4) భాయి సుందర్‌సింగ్

31. ఆత్మగౌరవ ఉద్యమాన్ని ప్రారంభించిందెవరు?
1) పి. త్యాగరాయ చెట్టి 2) జ్యోతిరావు పూలే
3) రామస్వామి నాయకర్ 4) అంబేడ్కర్

32. 'ఒకే మతం, ఒకే కులం, ఒకే దైవం' అనే విధానాన్ని ప్రచారం చేసింది ఎవరు?
1) రాజా రామమోహన్‌రాయ్
2) స్వామి దయానంద సరస్వతి
3) స్వామి వివేకానంద 4) ఎవరూ కాదు

33. 1924 లో వైకోం సత్యాగ్రహాన్ని నిర్వహించింది?
1) అంబేడ్కర్ 2) జ్యోతిరావు పూలే
3) నారాయణగురు
4) పెరియార్ రామస్వామి నాయకర్

34. 'గులాంగిరి' గ్రంథాన్ని రచించింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) బి.ఆర్. అంబేడ్కర్
3) భాగ్యరెడ్డి వర్మ 4) ఓంప్రకాశ్ వాల్మీకి

35. 1848 లో తొలి బాలికా పాఠశాలను ఎక్కడ ప్రారంభించారు?
1) రాజమండ్రి 2) ధవళేశ్వరం
3) బొంబాయి 4) పుణె

36. 'తహరీబ్ ఉల్ అఖ్లాక్' అనే పత్రికను ఎవరు నిర్వహించారు?
1) నవాబ్ అబ్దుల్ లతీఫ్ 2) థియోడర్ బెక్
3) దాదాభాయ్ నౌరోజీ 4) సయ్యద్ అహ్మద్‌ఖాన్

37. 'నేను సోషలిస్ట్'ని అని ప్రకటించుకున్న తొలి భారతీయుడు ఎవరు?
1) ఎం.ఎన్. రాయ్ 2) జయప్రకాశ్ నారాయణ్
3) స్వామి వివేకానంద 4) సుభాష్ చంద్రబోస్

38. రహస్య సిద్ధాంతం అనే గ్రంథాన్ని రచించింది?
1) అనిబిసెంట్ 2) జిడ్డు కృష్ణమూర్తి
3) జి.ఎస్. అరుండేల్ 4) మేడం బ్లావెట్‌స్కీ

39. వేద సమాజాన్ని దక్షిణ భారత బ్రహ్మ సమాజంగా రూపొందించింది ఎవరు?
1) మన్నవ బుచ్చయ్య పంతులు
2) కందుకూరి వీరేశలింగం
3) శ్రీధరనాయుడు 4) దేశిరాజు పెదబాపయ్య

40. అకాళీదళ్‌ను ఎప్పుడు స్థాపించారు?
1) 1910 2) 1920 3) 1924 4) 1930

41. సమాధులు, స్మశానాలను ధ్వంసం చేస్తూ, కసాయి వారిని హత్య చేసిన సిక్కు ఉద్యమం ఏది?
1) నామ్‌ధారీ 2) నిరంకారీ 3) కూకా 4) అకాళీదళ్

42. 1888 లో బొంబాయిలో మహాత్మ బిరుదుతో సత్కారం అందుకున్న వ్యక్తి ఎవరు?
1) గాంధీజీ 2) జ్యోతిరావు పూలే
3) గోపాల్ హరిదేశ్‌ముఖ్ 4) ఎవరూ కాదు

43. 'కుడి అరశు' అనే వారపత్రికను నడిపింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) రామస్వామి నాయకర్
3) నారాయణ గురు 4) అంబేడ్కర్

44. 1901 లో కొరేగావ్ రైల్వేస్టేషన్‌లో కులవివక్ష ఎదుర్కొన్న వ్యక్తి ఎవరు?
1) అంబేడ్కర్ 2) ఓంప్రకాశ్ వాల్మీకి
3) జ్యోతిరావు పూలే 4) భాగ్యరెడ్డి వర్మ

45. 'జుతాన్' అనే పేరుతో ఆత్మకథను రాసుకున్నది ఎవరు?
1) అంబేడ్కర్ 2) ఓంప్రకాశ్ వాల్మీకి
3) జ్యోతిరావు పూలే 4) రామస్వామి నాయకర్

46. 1944 లో ద్రవిడ కజగం (DK) పార్టీని స్థాపించింది?
1) రామస్వామి నాయకర్ 2) అన్నాదురై
3) కరుణానిధి 4) పి. త్యాగరాయ చెట్టి

47. కులప్రసక్తి లేని దేవాలయాలను నిర్మించింది ఎవరు?
1) రామస్వామి నాయకర్ 2) రామానుజాచార్యులు
3) రామానందుడు 4) నారాయణ గురు

48. 'శ్రామిక కులాలైన శూద్రులు, అంటరాని కులాలైన అతి శూద్రులు కలిసి పోరాడితేనే కుల వివక్ష పోతుంది' అన్నదెవరు?
1) జ్యోతిరావు పూలే 2) అంబేడ్కర్
3) ఓంప్రకాశ్ వాల్మీకి 4) బాతుల వెంకట్రావ్

49. 1873 లో సత్యశోధక సమాజాన్ని స్థాపించింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) అంబేడ్కర్
3) ఓంప్రకాశ్ వాల్మీకి 4) నారాయణ గురు

50. 1903 లో 'నారాయణ ధర్మ పరిపాలనా యోగం' సంస్థను స్థాపించింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) నారాయణ గురు
3) రామస్వామి నాయకర్
4) స్వామి దయానంద సరస్వతి

51. ఎగువ కులంలో సంస్కరణోద్యమాన్ని ప్రారంభించింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) నారాయణ గురు
3) రామస్వామి నాయకర్ 4) అంబేడ్కర్

52. ఇండిపెండెంట్ లేబర్ పార్టీని స్థాపించింది ఎవరు?
1) అంబేడ్కర్ 2) సుభాష్ చంద్రబోస్
3) జవహర్‌లాల్ నెహ్రూ 4) లార్డ్ అట్లీ

53. రాజా రామమోహన్‌రాయ్ మరణానంతరం ఎవరి ఆర్థిక సహకారంతో బ్రహ్మ సమాజాన్ని నిర్వహించారు?
1) దేవేంద్రనాథ్ ఠాగూర్ 2) సత్యేంద్రనాథ్ ఠాగూర్
3) రామచంద్ర విద్యావాగీష్ 4) ద్వారకనాథ్ ఠాగూర్

54. 1929 నాటి శారదా చట్టం ప్రకారం బాలికలు, బాలుర వివాహ వయసెంత?
1) 12, 14 2) 14, 16 3) 18, 21 4) 10, 12

55. పాట్నా, కలకత్తాల్లో ముస్లిం పాఠశాలలు (మదర్సాలు) స్థాపించింది ఎవరు?
1) సావిత్రిబాయి పూలే 2) రమాబాయి సరస్వతి
3) తారాబాయి షిండే 4) రోకియా సఖావత్

56. యంగ్ బెంగాల్ ఉద్యమాన్ని నిర్వహించింది ఎవరు?
1) హెన్రీ డెరీజియో 2) రాజా రామమోహన్‌రాయ్
3) డేవిడ్ హేర్ 4) అలెగ్జాండర్ డఫ్

57. కింది అంశాలను జతపరచండి.
i) సంవాద కౌముది a) కేశవ చంద్రసేన్
ii) సులభ్ సమాచార్ b) రాజా రామమోహన్‌రాయ్
iii) తత్వబోధిని c) రఘుపతి వెంకటరత్నం
iv) బ్రహ్మ ప్రకాశిక d) దేవేంద్రనాథ్ ఠాగూర్
1) i-a, ii-b, iii-c, iv-d 2) i-b, ii-a, iii-d, iv-c
3) i-d, ii-c, iii-b, iv-a 4) i-c, ii-d, iii-a, iv-b

58. సంగత్‌సభ (సంగీత సభ)ను ప్రారంభించింది ఎవరు?
1) రాజా రామమోహన్‌రాయ్
2) దేవేంద్రనాథ ఠాగూర్ 3) కేశవ చంద్రసేన్
4) ఈశ్వరచంద్ర విద్యాసాగర్

జవాబులు

1-4	13-1	25-1	37-3	49-1
2-4	14-2	26-3	38-4	50-2
3-3	15-2	27-3	39-3	51-2
4-1	16-4	28-1	40-2	52-1
5-1	17-1	29-2	41-3	53-4
6-2	18-3	30-3	42-2	54-2
7-1	19-2	31-3	43-2	55-4
8-4	20-2	32-4	44-1	56-1
9-3	21-4	33-4	45-2	57-2
10-2	22-3	34-1	46-2	58-3.
11-3	23-2	35-4	47-4	
12-2	24-3	36-4	48-1	

1. Recently State-owned oil firms IOC, BPCL and HPCL signed an agreement to jointly set up the world's largest refinery and petrochemical complex in:
a) Maharashtra b) Gujarat
c) Rajasthan d) Karnataka

2. Recently in an attempt to reduce the number of deaths of endangered wildlife in Thar Desert, new "rescue wards" have come up in the far-flung rural areas of Jodhpur. Thar Desert does not lie in:
a) Gujarat b) Haryana
c) Madhya Pradesh d) Punjab

3. Recently Reserve Bank of India has put which bank under prompt corrective action (PCA) due to a sharp increase in bad loans?
a) Union Bank of India
b) Central Bank of India
c) United Bank of India d) IDBI Bank

4. Recently India has decided for the first time to place a dedicated cell to promote investments of which country in India?
a) Canada b) USA
c) Australia d) Russia

5. The National Physical Laboratory (NPL), part of the Council of Scientific & Industrial Research and the only agency in India that is authorised to maintain Indian Standard Time (IST). It is located in:
a) Mumbai b) Allahabad
c) New Delhi d) Kolkata

6. Recently a team of experts at the Indian Institute of Technology - Kharagpur has fashioned a hybrid material based on silk protein called:
a) Silk Lyptonn b) Silk Fibroin
c) Silk Ranyon d) Silk Tinyton

7. Recently the Ministry of Health and Family Welfare has launched 'IDCF' in order to intensify efforts to reduce child deaths due to:
a) Diphtheria b) Tuberculosis
c) Diarrhoea d) Tetanus



8. Who has been appointed as India's ambassador to the European Union (EU) in June 2017?
a) Gaitri Issar Kumar
b) Ajit Vinayak Gupte
c) Reenat Sandhu
d) Ranjan Deepak

9. The government is set to roll out the 'Mission Parivar Vikas' programme to improve family planning services in how many districts of India?
a) 56 b) 78 c) 104 d) 146

10. Name the 1st Indian woman who has been elected as member of International Tribunal for the Law of the Sea (ITLOS)?
a) Sumedha Puri b) Anandita Razdan
c) Koel Agrahari d) Neeru Chadha

11. Recently Anglo American's diamond unit De Beers launched the world's largest diamond exploration vessel off the coast of:
a) South Africa b) Chile
c) Namibia d) Egypt

12. Recently the Asian Infrastructure Investment Bank (AIIB) approved it's first-ever equity investment, worth .... to catalyze private capital for infrastructure projects in India.
a) $ 70 million b) $110 million
c) $150 million d) $230 million



13. Who was the first Indian woman driver competed in one of the highest classes of Formula racing in the country at the upcoming JK Tyre-FMSCI National racing championship?
a) Radha Menon b) Aprajita Sehgal
c) Mira Erda d) Ritu Das

★ Which among the following space organizations revealed 10 new rocky, Earth-sized planets that could potentially have liquid water and support life in June 2017? *Ans: c*
a) Indian Space Research Organisation (ISRO)
b) Japan Aerospace Exploration Agency (JAXA)
c) National Aeronautics and Space Administration (NASA)
d) Russian Federal Space Agency (RFSA)

ప్రతిభ

Tiger State of India is...

14. According to the study by UK-based Money Super Market what is the present rank of India in survey of nations with the lowest global environmental impact?
a) 34th b) 46th c) 57th d) 75th

15. Who is not among the three countries that will participate in Malabar 2017, a joint mid-summer exercise aimed at addressing shared threats to maritime security in the Indo-Asia Pacific region?
a) Japan b) USA
c) Indonesia d) India



16. David Grossman has won the Man Booker International Prize for his novel "A Horse walks into a bar". David Grossman belongs to:
a) Uganda
b) Canada
c) Australia d) Israel

17. Recently the government, through a notification amending a prevention of money laundering law, has made it mandatory to provide Aadhaar to open a bank account and to conduct a transaction of .... or more.
a) Rs.20,000 b) Rs.50,000
c) Rs.1,00,000 d) Rs.2,50,000

18. According to Environment Minister Dr. Harsh Vardhan, India is committed to achieve Land Degradation Neutrality by the year:
a) 2020 b) 2025 c) 2030 d) 2050

19. Recently which of the following country ratified automatic exchange of financial account information with India and 40 other jurisdictions to facilitate immediate sharing of details on suspected black money?
a) Belarus b) Switzerland
c) Russia d) USA

20. In order to boost G&J sector in the region Gem & Jewellery Training Institute, a first of its kind in Southern India is to be set up in:
a) Kochi b) Palakkad
c) Udupi d) Mangalore

21. In an attempt to keep India's regional navigation satellite system fully operational, ISRO is preparing to launch a back-up for IRNSS-1A, one of the seven satellites in the constellation. What is the name of its regional navigation satellite system?
a) GAGAN b) NavIC
c) Galileo d) None of the above

22. Recently which of the following countries's scientists have found that using blue-green algae and light to trigger photosynthesis could help treat cardiac disease, the top cause of death globally?
a) Japan b) Germany
c) USA d) China

23. Recently P.N.Bhagwati passed away. He was the:
a) Former Chief Election Commissioner of India
b) Former Chief Justice of India
c) Former Indian cricket test team captain
d) First Chief Information Commissioner of India

Current Affairs

24. Gorkha Janmukti Morcha has been in the news, because it has been campaigns for the creation of a separate state Gorkhaland within India, out of districts in the north of which of the following states of India?
a) Tamil Nadu b) West Bengal
c) Uttar Pradesh d) Madhya Pradesh

25. Dr. Mahesh Sharma, Minister of State (Independent charge) for Culture & Tourism launched the implementation of the ''National Mission on Cultural Mapping of India' at:
a) Mathura, Uttar Pradesh
b) Chitradurga, Karnataka
c) Tiruchirapalli, Tamil Nadu
d) Kurnool, Andhra Pradesh

26. How many new Post Office Passport Seva Kendras (POPSKs) has been launched by Government of India in June 2017?
a) 50 b) 149 c) 100 d) 500

27. Which is the country's first public transport system to reserve jobs for members of the third gender people in June 2017?
a) Kolkata Metro b) Hyderabad Metro
c) Kochi Metro d) Delhi Metro

28. Sardar Sarovar Dam is being built on which of the following rivers?
a) Tapi b) Krishna
c) Narmada d) Godavari

29. Which of the following states of India is poised to fortify its position as the "Tiger State of India" with major reserves indicating an increase in the tiger population as per the annual census completed recently?
a) Karnataka b) Assam
c) Gujarat d) Rajasthan

30. The Indian Space Research Organisation (ISRO) has progressed to the testing of subsystems in the development of a semi-cryogenic engine for rockets with heavier payload capacity. The semi-cryogenic engine uses a combination of which of the following as propellants?
a) Liquid oxygen (LOX)
b) Refined kerosene (Isrosene)
c) Solid lithium (SLM)
d) Both (a) and (b)

31. Who among the following won the doubles title in the $60,000 ITF women's tennis tournament in June 2017?
a) Prarthana Thombare and Kotomi Takahata
b) Prarthana Thombare and Natcharee Teerachodjiranon
c) Prarthana Thombare and Yu-Yun Li
d) Prarthana Thombare and Natasha Sengphrachanh

32. Right to Information Act reveals that the Election Commission of India had ordered registration of FIR against the Chief Minister and others for alleged electoral malpractices during the Dr. Radhakrishnan Nagar by-election of which of the following states?
a) Tamil Nadu b) West Bengal
c) Goa d) Karnataka

33. A Street in Thuruthi ward of Kasaragod municipality that was recently named 'Gaza', a reference to the disputed strip of land between which of the following countries?
a) Israel and Egypt b) Israel and Syria
c) Israel and Libya d) Israel and Jordon

34. Which among the following Palaces has becomes first Indian building to get trademark in June 2017?
a) Mysore Palace b) Taj Mahal Palace
c) Nizam Palace
d) Raja Maharanjith Singh Palace

35. The 106th Session of International Labour Conference (ILC) was held from 5-16th June 2017 in:
a) USA b) South Africa
c) Switzerland d) Norway

36. How many member countries are there in the Asian Infrastructure Investment Bank?
a) 80 b) 10 c) 50 d) 40

37. Reserve Bank of India said its internal advisory committee (IAC) had identified 12 accounts, which account for .... % of non-performing assets of the Indian banking system for immediate resolution under the Insolvency and Bankruptcy Code (IBC).
a) 30 b) 25 c) 20 d) 15

38. The 'Make in India' initiative unveiled by Prime Minister Narendra Modi in 2014, provided the supply side intervention(s) of which of the following?
a) FDI reforms
b) Ease of doing business
c) Scaling up physical infrastructure and competitive federalism
d) All of the above

39. Which among the following country's cricket team has won its maiden ICC Champion Trophy in June 2017?
a) India b) England
c) Pakistan d) South Africa

40. Who among the following won the Indonesia Open men's singles trophy in June 2017?
a) Sai Praneeth b) Son Wan Ho
c) Kidambi Srikanth d) Kazumasa Sakai

Key

1-a	10-d	19-b	28-c	37-b
2-c	11-c	20-c	29-a	38-d
3-b	12-c	21-b	30-d	39-c
4-d	13-c	22-c	31-a	40-c
5-c	14-d	23-b	32-a	
6-b	15-c	24-b	33-a	
7-c	16-d	25-a	34-b	
8-a	17-b	26-b	35-c	
9-d	18-c	27-c	36-a	

హాయ్! బుజ్జీ!!

లంచ్‌బాక్స్‌లు చూడండి... తినడం కుదరదండి!

నీకో లక్ష్యం ఉండటమే కాదు, దాన్ని ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా సాధించుకునేలా వ్యూహ నైపుణ్యం కూడా ఉండాలి

- అబ్దుల్ కలాం

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Puff = ఊదుట, ఉబ్బ
- కలహం = పోట్లాట

నవ్వుల జల్లులు!



శీను: అమ్మా! పక్కింటాంటీ ఏంటీ, కుర్చీ పట్టుకుని నీ వెనకే తిరుగుతోంది?

తల్లి: నేను కట్టుకున్నది ఆవిడ పట్టుచీరలే!

- **తోట తిరుపతిరావు,** *విశాఖపట్నం*



తల్లి: గోడను అలా భూతద్దం పెట్టి చూస్తున్నావేంటి?

బిట్టు: నువ్వే కదమ్మా గోడలకు చెవులుంటాయన్నావు. అందుకే వెతుకుతున్నా!

- **మంగళపెల్లి కొమురయ్య,** *తొర్రూరు*

చిలిపి ప్రశ్న

పరుగులు ఎక్కడ తీస్తారు?

- **ఎం. నాగభూషణం,** *మహబూబ్‌నగర్*

స్కూలుకు పుస్తకాలతో పాటు తప్పకుండా తీసుకుపోయేదేంటి? ఒక్క నిమిషం ఆలోచించైనా టిఫిన్ బాక్స్ అని చెప్పేస్తాం. ఎందుకంటే అది కూడా మనం బడికి తీసుకుపోయే వాటిల్లో ముఖ్యమైంది. అందుకే ఇష్టమైన కార్టూన్‌పాత్రల బొమ్మలతో, రంగు రంగుల్లో మనకు నచ్చిన ఆకారాల్లో ఉన్న డబ్బాలను కొనుక్కుంటాం. సరేగానీ ఇదంతా ఇప్పుడెందుకు అనే సందేహం వచ్చిందా?

- రకరకాల భోజన డబ్బాలతో ఉందో ప్రదర్శనశాల. పేరు 'లంచ్‌బాక్స్ మ్యూజియం'. అతి పెద్దది కూడా. చూడాలంటే అమెరికా జార్జియాలోని కొలంబస్‌కు వెళ్లాల్సిందే.
- ఇందులో అడుగుపెట్టగానే ఒకటి కాదు రెండు కాదు వరుసల్లో పేర్చిన బోలెడు డబ్బాలు కనిపిస్తాయి. వీటి సంఖ్య దాదాపు 3,500. ప్లాస్టిక్, మెటల్ వంటి రకరకాల పదార్థాలతో చేసినవి ఇవన్నీ.



- అలెన్ ఉడాల్ అనే తాతయ్య సేకరించి పెట్టారీ డబ్బాలన్నింటినీ. 1990 నుంచి ఈ పని మొదలుపెట్టాడట. అలా ఆనాటి డబ్బాల నుంచి అంటే మన నాన్నలు బడికి తీసుకెళ్లిన వాటి నుంచి ఇప్పటి కొత్తరకం లంచ్‌బాక్స్‌ల వరకూ చూడొచ్చు.

మీకు తెలుసా?

- పనిచేసే దగ్గరకు డబ్బాలో భోజనం తీసుకెళ్లే పద్ధతి 200 సంవత్సరాల క్రితమే మొదలైంది.
- 1950 నుంచి 1970ల్లో టిఫిన్ - లంచ్ బాక్స్‌ల అలవాటు ఎక్కువగా పెరిగిందట. రకరకాల అలంకరణలతో మార్కెట్లోకి వచ్చాయట.

ఎటు చదివినా ఒకటే!

BUSH SAW
SUNUNU SWASH
SUB.

ఐదు తేడాలు కనుక్కోండి



పట్టికలో పదాలు

ఇక్కడి పదాలు పట్టికలో ఉన్నాయి. కనుక్కోండి

Z	B	W	K	X	B	R	V	P	L	A	E	V	O	Z
J	P	R	A	J	V	U	O	E	Y	D	R	T	Q	T
P	C	A	L	E	C	N	A	D	U	O	U	B	G	Q
R	I	W	R	A	U	I	F	F	V	X	T	O	K	T
O	S	S	F	T	W	V	G	C	E	D	U	I	R	H
G	U	Q	D	Y	Y	E	A	D	K	A	F	K	E	P
R	M	A	C	N	G	R	O	C	O	L	L	E	G	E
A	L	Z	A	O	E	S	D	A	N	G	S	C	W	A
M	O	Y	R	W	S	I	O	Z	W	T	U	T	S	K
M	O	Q	D	K	N	T	R	B	O	N	C	X	Y	D
X	H	P	S	N	E	Y	H	F	G	R	C	E	S	F
W	C	H	E	N	O	I	T	A	R	B	E	L	E	C
N	S	R	K	V	A	S	G	I	F	T	S	C	U	A
A	B	I	B	G	D	X	C	W	W	R	S	P	K	P
W	A	W	A	R	D	S	S	P	E	C	I	A	L	E

SUCCESS, FUTURE, PROUD, PARTY, GIFT, DINNER, DANCE, GOWN, MUSIC, FRIENDS, CARDS, CELEBRATION, SPECIAL, COLLEGE

సరదా వాక్యాలు

కింది ఖాళీల్లో సరైన శరీర భాగాల పేర్లు రాస్తే వాక్యాలు అర్థవంతం అవుతాయి.

1. ☐☐ ప్రాణం తోకకు వచ్చింది.
2. ☐☐☐ వాసిలో ప్రమాదం తప్పింది.
3. ☐☐ మంచిదైతే ఊరు మంచిదవుతుంది.
4. ☐☐☐ చించుకుంటే కాళ్లమీద పడినట్లు
5. ☐☐ బంధం ఎంతో గొప్పది
6. ☐☐☐☐లో వైకుంఠం చూపించినట్లు
7. ☐☐☐ కాలాక ఆకులుపట్టుకున్నా లాభం లేదు

- **ఆర్. టీనా శ్రీభవిష్య,** *విజయనగరం*

మంచు గడ్డలు మునగవెందుకు?



ప్రశ్న: మంచు గడ్డలు నీటిలో ఎందుకు మునగవు?

- **బి. రాజేశ్వర్,** *పొన్కల్*

జవాబు: ఏయే ద్రవాల్లో ఏయే పదార్థాలు మునుగుతాయో లేదా తేలుతాయో తెలిపే ప్లవన సూత్రాలు పాఠ్యపుస్తకాల్లో ఉన్నాయి. ఒక ద్రవపు సాంద్రత కన్నా అందులో పడిన వస్తువు సాంద్రత తక్కువైతే ఆ పదార్థం తేలుతుందని ఎక్కువైతే మునుగుతుందని, సమానమైతే మునగకుండా తేలకుండా మధ్యలో వేలాడుతుందని ఆ సూత్రాలు తెలుపుతాయి. నీటి సాంద్రతకన్నా మంచు గడ్డ సాంద్రత తక్కువ. అందువల్లే మంచు గడ్డలు నీటిపై తేలుతున్నాయి. ప్రకృతిరీత్యా ఈ ధర్మం ఉండటం వల్లే చాలా తక్కువ ఉష్ణోగ్రత ఉన్న ధ్రువ ప్రాంతాలు, చలి ప్రాంతాల్లో ఉన్న సముద్రపు నీటిపై మంచుగడ్డలు ఉన్నా, కింద ఉన్న నీరు ద్రవరూపంలో ఉండటం వల్ల జలచరాలు బతుకుతున్నాయి. మరో తమాషా ఏంటంటే పైన మంచు గడ్డల బరువు వల్ల కిందున్న నీరు గడ్డకట్టే లక్షణం ఇంకా తగ్గిపోయి ద్రవ రూపంలోనే ఉంటుంది.



- **ప్రొ॥ ఎ.రామచంద్రయ్య,** *నిట్, వరంగల్; ఎడిటర్, చెకుముకి, జనవిజ్ఞాన వేదిక(తెలంగాణ)*

ఒక్కటి చాలు

ఆధారాలతో తెలుగు పదాలు రాయండి

1. Mother ☐ త
2. Lid ☐ త
3. Donor ☐ త
4. Swim ☐ త
5. Grandfather ☐ త
6. Crab ☐ త
7. Pair ☐ త

జవాబులు: **చిలిపిప్రశ్న:** నేలపైన! **సరదా వాక్యాలు :** 1. తల 2. వెంట్రుక 3. నోరు 4. కడుపు 5. పేగు 6. అరచేతి 7. చేతులు **ఒక్కటి చాలు:** 1. మాత 2. మూత 3. దాత 4. ఈత 5. తాత 6. పీత 7. జత **ఐదు తేడాలు కనుక్కోండి:** ఎలుగు తోక, నోరు, పెంగ్విన్ కాలు, రెక్క, గొడుగు

మా చిరునామా: హాయ్‌బుజ్జీ విభాగం, ఈనాడు ప్రధాన కార్యాలయం, రామోజీ ఫిలింసిటీ, అనాజ్‌పూర్, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, రంగారెడ్డి జిల్లా 501 512 email : hai@eenadu.net

యువజనోత్సాహం


యువతి నృత్యవిన్యాసం


రైతు బతుకుపై చెవిటి, మూగ, అంధ విద్యార్థుల ప్రదర్శన


గాత్రంతో అలరిస్తున్న చైతన్య విద్యా సంస్థల యువతులు


శాస్త్రీయ నృత్య ప్రదర్శన చేస్తున్న విజయనగరం యువకుడు


వేపాడ రెసిడెన్షియల్ విద్యార్థినుల థింసా నృత్యం

విజయనగరం రింగురోడ్డు, న్యూస్‌టుడే: యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో విజయనగరం ఎంఆర్ (అటానమస్) కళాశాలలో గురువారం నిర్వహించిన విజయనగరం డివిజన్ యువజనోత్సవాలు ఆద్యంతం ఉత్సాహంగా సాగాయి. పండగ వాతావరణంలో కడు రమ్యంగా యువత తన ప్రతిభతో ఆకట్టుకున్నారు. విజయనగరం శాసనసభ్యురాలు మీసాల గీత ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలనతో యువజనోత్సవాలను ప్రారంభించి యువతీ, యువకులకు శుభాకాంక్షలు అందజేశారు. జానపద నృత్య, గీతాలు, నాటిక,, సాంప్రదాయ నృత్యం, గీతాలాపనతో యువతీ, యువకులు సభికులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా యువజన సర్వీసుల శాఖ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఎం.సత్యనారాయణ మాట్లాడుతూ గత నెల పార్వతీపురం డివిజన్‌లో యువజనోత్సవాలు నిర్వహించడం జరిగిందని, ఇప్పుడు విజయనగరం డివిజన్‌లో చేయడం జరిగిందన్నారు. ఈ రెండింట్లో గెలుపొందిన వారంతా త్వరలో జరగనున్న జిల్లా స్థాయిలో పాల్గొంటారని తెలిపారు. మన దేశ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేందుకు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. వివిధ అంశాలపై ప్రావీణ్యం గల వ్యక్తులను న్యాయ నిర్ణేతలుగా నియమించి ఉత్సవాలు నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు.





గిటారు, హార్మోనియం వాయిస్తున్న వాయిద్యకారులు




తరలి వచ్చిన యువత


వివిధ నృత్య ప్రదర్శనలతో అలరిస్తున్న యువతులు

ఆంగ్ల బడి.. అడుగేస్తే అలజడి..



ఎంతోమందిని ఉన్నత శిఖరాలకు చేర్చిన 30 ఏళ్ల చరిత్ర ఉన్న పాఠశాల ఇది. విజయనగరం జిల్లా కొమరాడ మండలం కొటిపాం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఆంగ్లమాధ్యమంలో ఇప్పటికీ మంచి బోధన అందిస్తున్నదని పేరుంది. విద్యార్థుల సంఖ్య కూడా అందుకు తగ్గట్టుగా ఉంది. 230 మంది విద్యార్థులున్న ఈ పాఠశాల దుస్థితితో కునారిల్లుతోంది. వర్షం వచ్చినపుడు గదుల్లో తరగతుల నిర్వహణ కష్టసాధ్యంగా మారతోంది. ఒక్కోసారి బయట ఉన్న చెట్టు కింద పాఠాలు చెబుతూ నెట్టుకొస్తున్నారు. ఒరుగుతున్న గోడలు, రాలిపోతున్న పెంకులు. ఎండకూ, వానకూ విద్యార్థులు బిక్కుబిక్కుమనే పరిస్థితి.

– ఈనాడు విజయనగరం

తరగతుల బహిష్కరణ

- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్
- 24 మంది విద్యార్థి నాయకుల అరెస్టు, విడుదల



మహారాజా కళాశాల వద్ద ధర్నా చేస్తున్న విద్యార్థులు

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ విద్యార్థులంతా కదం తొక్కారు. తరగతులను బహిష్కరించారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో గురువారం విద్యాసంస్థల బంద్ కార్యక్రమంలో పాల్గొన్నారు. మెస్ ఛార్జీలు పెంచాలని, జీవో నెం. 14 రద్దు చేయాలని, పురపాలక పాఠశాలల్లో తెలుగు మాధ్యమాన్ని నిర్వహించాలని డిమాండు చేశారు. విద్యార్థుల ఆందోళన తీవ్రరూపం దాల్చడంతో పోలీసులు ఎస్ఎఫ్ఐ నాయకులను అరెస్ట్ చేశారు. అరెస్ట్‌లకు నిరసనగా విద్యార్థులు కోట కూడలిలో రాస్తారోకో నిర్వహించారు.

బృందాలుగా వెళ్లి....: బంద్‌లో భాగంగా విద్యార్థులంతా నాలుగు బృందాలుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల, కస్పా, మహారాజా కళాశాల, మాన్సాస్ విద్యాసంస్థల వద్ద ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు పాఠశాలలకు వెళ్లి తరగతులను బహిష్కరించారు. విద్యాసంస్థల ప్రవేశద్వారాల వద్ద బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ పిలుపు మేరకు కొన్ని విద్యా సంస్థలు స్వచ్ఛందంగా సెలవును ప్రకటించాయి. మిగిలిన విద్యాసంస్థల వద్ద తరగతులను బహిష్కరిస్తున్న విద్యార్థి సంఘ నాయకులు డిమాండు చేశారు. దీనికి విద్యాసంస్థలు నిరాకరించడంతో విద్యార్థులు ఆందోళన సాగించారు. మహారాజా కళాశాల, కోట వద్ద విద్యార్థుల చర్యకు ప్రతిగా 24 మంది ఎస్ఎఫ్ఐ నాయకులను ఒకటో పట్టణ పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల అరెస్ట్‌లకు నిరసనగా విద్యార్థులు కోట కూడలిలో రాస్తారోకో నిర్వహించారు. తర్వాత పోలీసులు పూచీకత్తుపై విడుదల చేశారు.

చట్టంతో సామాన్యుల చదువులు కష్టం: జిల్లా కార్యదర్శి: ప్రభుత్వం తీసుకొస్తున్న ఎస్ఎఫ్ఐటీ చట్టం(సెల్ఫ్ ఫైనాన్స్ ఇండిపెండెంట్ టూల్స్ చట్టం)తో సామాన్యులకు విద్య అవకాశాలు దూరం కానున్నాయని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కాకి సురేష్ తెలిపారు. దీన్ని ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని లేదంటే ఉద్యమిస్తామని హెచ్చరించారు. గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని, ఆదర్శ పాఠశాలల్లో వసతిగృహాలను నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు కె.రామ్మోహన్, జగన్మోహన్, సి. హెచ్.వెంకటేష్, ఎస్.వెంకటరమణ, డి.దివాకర్, రాజేంద్రనాయుడు పాల్గొన్నారు.


కోట కూడలిలో రాస్తారోకో